
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 16 | సంచిక: 51

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL






## బిగుసుకుపోయే భుజం

ఫ్రోజెన్ షోల్డర్ (అడ్హెసివ్ క్యాప్సులైటిస్).. ఈ సమస్య తొలుత మెల్లగా మొదలవుతుంది. క్రమంగా భుజం బిగుసుకుపోయి కీలు దగ్గర విపరీతమైన నొప్పి కలుగుతుంటుంది. దీని లక్షణాలు, రావడానికి గల కారణాలు, చికిత్సను వివరిస్తూ ప్రత్యేక కథనం.

- వివరాలు 11లో



## ఆసీస్ ముందడుగు

ఐదుసార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియా ఈ ప్రపంచకప్ ఆరంభ దశలో తడబడినా, తర్వాత జూలు విదిల్చింది. క్రమంగా గెలుపుబాట పట్టి ప్రత్యర్థుల ఆటకట్టిస్తూ సెమీస్ దారిలో పడింది. ఇంగ్లండ్‌పై 33 పరుగుల తేడాతో విజయం సాధించింది.

- వివరాలు 12లో



## మహదేవున్నీ వదల్లేదు!

దోపిడీకి ఏ ఒక్క అవకాశాన్నీ కాంగ్రెస్ పార్టీ వదల్లేదని.. చివరికి మహదేవుని పేరును కూడా వదిలిపెట్టలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

వివరాలు 6లో ►



## ఓబీసీనని ఎలా చెప్పకుంటారు?

దేశంలో పేదరికం ఒక్కటే కులమన్న ప్రధాని మోదీ తాను ఓబీసీకి చెందినవాడినని ఎలా చెప్పుకుంటారని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

వివరాలు 6లో ►

## జేఈఈ మెయిన్ సిలబస్ తగ్గింపు

- పేపర్ల వారీగా సిలబస్‌ను ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ
- మేథమెటిక్స్‌లో 14 టాపిక్‌లు..
- ఫిజిక్స్ సెక్షన్–ఏలో 19 టాపిక్స్, సెక్షన్–బిలో ప్రయోగ నైపుణ్యాలు

## ఇంజినీరింగ్‌లో ప్రత్యేక దశ ప్రవేశాలు

- 6 నుంచి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
- ఈఏపీ సెట్‌లో అర్హత సాధించి ఎక్కడా సీటు పొందని వారికే అవకాశం

- వివరాలు 14లో

## బాబుకు మేలు చేయడమే మీ అజెండా

**పురందేశ్వరిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ధ్వజం**

- స్వప్రయోజనాల కోసం బీజేపీని భ్రష్టు పట్టిస్తున్నారు
- పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం అయినా చేశారా?

3లో



శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం



# సామాజిక ప్రభంజనం

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి సంకేతంగా విజయవంతంగా సామాజిక సాధికార బస్సు యాత్రలు

- దేశంలో ఎక్కడా జరగని సామాజిక సాధికారతను సాధించిన సీఎం జగన్
- రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని నిజం చేసిన ముఖ్యమంత్రి
- కళ్లముందు కదలాడుతున్న అభివృద్ధి
- బడుగుల సాధికారత, అభివృద్ధిని యాత్రల ద్వారా వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ
- 19 నియోజకవర్గాల్లో యాత్ర పూర్తి
- యాత్రలకు పోటెత్తుతున్న ప్రజలు
- సామాజిక న్యాయం జరిగింది ఇప్పుడేనంటూ నినదిస్తున్న జనం

సీఎం వైఎస్ జగన్ చర్యలతో రాష్ట్రంలో సాకారమైన సామాజిక సాధికారతను వివరించేందుకు వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలకు జనం పోటెత్తుతున్నారు. సాధికారత ఫలితాలను ప్రతిబింబిస్తున్నారు. గత నెల 26న ప్రారంభమైన సామాజిక సాధికార యాత్రలు ఇప్పటివరకు 3 ప్రాంతాల్లో 19 నియోజకవర్గాల్లో విజయవంతంగా సాగాయి. వీటికి వస్తున్న అశేష జనం సామాజిక విప్లవ సారథి సీఎం జగన్‌కు జేజేలు పలుకుతున్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు, జగనే కావాలి - జగనే రావాలి' అంటూ నినదిస్తున్నారు. యాత్రలో భాగంగా పలు చోట్ల బైక్, కారు ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహిస్తోన్న సభలకు పెద్ద ఎత్తున ప్రజలు కదలివస్తుండటంతో సభా ప్రాంగణాలు జనసంద్రాలుగా మారుతున్నాయి.

**పేదవాడి రాత మార్చింది సీఎం జగన్ మాత్రమే**

2లో

# పేదవాడి రాత మార్చింది సీఎం జగన్ మాత్రమే

- గుంటూరు తూర్పులో జరిగిన సామాజిక సాధికార యాత్రలో మంత్రులు
- ఏ వివక్షా లేకుండా ప్రతి ఒక్కరికీ సీఎం జగన్ మేలు చేశారు : మంత్రి సురేష్
- సీఎం జగన్ బలహీన వర్గాల పక్షం : మంత్రి చెల్లుబోయిన
- రాష్ట్రంలో పేదలకు రూ.2.35 లక్షల కోట్లు నేరుగా లబ్ధి : మంత్రి మేరుగు


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా, చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జరిగిన సభకు హాజరైన అశేష జన సందోహంలో ఓ భాగం

**సాక్షి ప్రతినిధి, గుంటూరు:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సామాజిక విప్లవానికి తెరతీశారని రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మేరుగు నాగార్జున చెప్పారు. దేశంలో గరీబీ హటావో వంటి నినాదాలు ఎన్ని వచ్చినా పేదవాడి తలరాతని మార్చింది ఒక్క వైఎస్ జగన్ మాత్రమేనని అన్నారు. దళితులు, బీసీలను చిన్నచూపు చూసిన చంద్రబాబు పాలనకు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ పాలనకు తేడా గమనించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మాయాబజారు సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. సీఎం వైఎస్ జగన్ నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో కుల, మత, ప్రాంత, పార్టీల వివక్ష చూపకుండా సామాజిక న్యాయం పాటించి ప్రతి ఒక్కరికీ మేలు చేశారని మంత్రి సురేష్ చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే కలగలిపితే అభినవ అంబేద్కర్ వైఎస్ జగన్ అని కొనియాడారు. డాక్టర్ వైఎస్సార్ మైనార్టీలకు కల్పించిన రిజర్వేషన్‌ల సాక్షిగా సీఎం వైఎస్ జగన్ ప్రతి అంశంలోనూ వారికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో కనీసం మైనార్టీలను పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లేవన్న విపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. 2019లో 22వ స్థానంలో ఉన్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి వైఎస్ జగన్ పాలనలో మొదటి స్థానానికి రావడం అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ భావజాలమే ప్రజలను మోసం చేయడమన్నారు. చంద్రబాబు ఆఖరికి న్యాయమూర్తికి కూడా అబద్ధాలు చెప్పి ఒక్క రోజు ఆసుపత్రిలో ఉండి, రెండో రోజే ఇంటికి వచ్చి కార్యకలాపాలు చేస్తున్నారని విమర్శించారు.

### చంద్రబాబు అంటే అబద్ధం.. వైఎస్ జగన్ అంటే నిజం

రాష్ట్రంలో అధిక భాగం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకులానే చూశాయని, సీఎం వైఎస్ జగన్ వారికి అన్ని రంగాల్లో పెద్ద పీట వేసి, బలహీన వర్గాల పక్షమని చాటి చెప్పారని సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చెప్పారు. చంద్రబాబు అంటేనే అబద్ధమని, సీఎం జగన్ అంటే నిజమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారం దిశగా సీఎం వైఎస్ జగన్ పునాది వేశారన్నారు.

సమ సమాజ స్థాపన కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు. చంద్రబాబు హయాంలో అణగారిన వర్గాలను అవమానించి, అణచివేశారని, సీఎం వైఎస్ జగన్ ఈ వర్గాలకు పూర్తి స్థాయి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు రూ. 2.35 లక్షల కోట్లు నేరుగా అందజేసిన ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని అన్నారు.

సీఎం వైఎస్ జగన్ నాలుగున్నరేళ్లలో పేదరిక నిర్మూలనకు, పేదలకు ఆస్తుల కల్పనకు కృషి చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు చెప్పారు. సీఎం జగన్ పాలన దేశంలోనే ఓ చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. ఏసీల్లో కూర్చొని మాట్లాడుకునే చంద్రబాబు, పవన్, లోకేశ్‌లకు పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. వైఎస్ జగన్ చేసిన మేలును చూశారు కాబట్టే ఆయన కటౌట్ చూసి ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన వైద్యం, విద్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, పోతుల సునీత, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.


శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, చిత్రంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

# బడుగు వర్గాల జీవన ప్రమాణాలు పెంచారు..

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ ఎంతో చేస్తున్నారు
- ధర్మవరం సామాజిక సాధికార సభలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా
- బీసీలకు స్వర్ణ యుగం: మంత్రి గుమ్మనూరు జయరాం
- మరోసారి జగన్‌ను గెలిపించుకోవాలి : మాజీ మంత్రి అనిల్

**సాక్షి, పుట్టపర్తి:** రాష్ట్రంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే ఈ వర్గాలకు అన్ని పథకాలు, పదవుల్లో పెద్ద పీట వేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం జగన్ ఒక వరమని అన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార సభలో ఆయన మాట్లాడారు. నాలుగున్నరేళ్ల సీఎం జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవన ప్రమాణాలు పెంచారని తెలిపారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించడంతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని, మైనార్టీలకు నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వడంతోపాటు ఓ మహిళకు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పదవి ఇచ్చారని కొనియాడారు. టీడీపీ హయాంలో మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని తెలిపారు.

### బీసీల సత్తా చాటుదాం

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సామాజిక సాధికారతకు కృషి చేసి, ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ చెప్పారు. సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని చెప్పారు. సీఎం జగన్‌కు మద్దతిచ్చి బీసీల సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి కులానికీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్ పదవులు కట్టబెట్టి గుర్తింపు తెచ్చారన్నారు. రాజ్యసభలో నలుగురు బీసీలకు సభ్యత్వం కల్పించారన్నారు. జగనన్న చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక.. చంద్రబాబు అండ్ కో అనేక కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బీసీలందరూ ఏకతాటిపై నిలిచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### 'కులగణన' సాహసోపేత నిర్ణయం

ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం సాహసోపేత నిర్ణయమన్నారు. కులగణన పూర్తయితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రస్తుతం కల్పించిన ప్రాధాన్యం రెట్టింపు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మాలగుండ్ల శంకర్‌నారాయణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక తదితరులు పాల్గొన్నారు.

### తండ్రికి మించిన తనయుడు జగన్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి సీఎం వైఎస్ జగన్ అవిరళ కృషి చేస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరామ్ చెప్పారు. మంత్రి వర్గం, నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో ఈ వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రతి ఇంటికీ పెద్ద కుమారుడిలా పింఛన్, అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యా, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ తదితర పథకాలతో పాటు ఇంటి స్థలం ఉచితంగా ఇచ్చారని, ఇంటి నిర్మాణానికి కూడా తోడ్పడుతున్నారని వివరించారు. జగన్ పాలన బీసీలకు స్వర్ణ యుగమని అన్నారు. మరోసారి జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరికీ ఉందన్నారు.


ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన సభకు హాజరైన అశేష జన సందోహంలో ఓ భాగం

# వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అవిరళ కృషి


విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గంలో జరిగిన సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

- ఎస్ కోట సామాజిక సాధికార సభలో మంత్రి బొత్స సత్యనారాయణ


శృంగవరపుకోట నియోజవర్గంలో జరిగిన సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి బొత్స, చిత్రంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నేతలు

**సాక్షి ప్రతినిధి, విజయనగరం:** స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి నినాదంగానే మిగిలిపోయిన సామాజిక సాధికారతను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేసి చూపించారని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శనివారం విజయనగరం జిల్లా శృంగవరపు కోట నియోజకవర్గంలో జరిగిన సభలో మంత్రి బొత్స మాట్లాడారు. జగన్ సీఎం అయింది మొదలు గత 53 నెలలుగా నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు, నా పేదలంటూ వారి సంక్షేమానికి, సాధికారతకు అవిరళ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇన్నాళ్లకు సాకారమైన సామాజిక సాధికారత కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాయని, ఆ పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి బలి కావొద్దని అన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి 600 హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ నెరవేర్చలేదని గుర్తు చేశారు. పైగా రుణ మాఫీ పేరుతో రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్ని ఇబ్బందులు వచ్చినా, కరోనా వంటి క్లిష్టపరిస్థితుల్లోనూ నవరత్నాలను అమలుచేశారని వివరించారు.

### త్వరలోనే రూ.3 వేల పింఛను: ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

రాష్ట్రంలోని వృద్ధులు రూ.3 వేలు పింఛను అందుకునే రోజు త్వరలోనే వస్తోందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంచనుగా పింఛన్లు అందజేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు.

### సీఎం జగన్ మానవత్వం.. ఇదే నిదర్శనం



- ఆలమండ రైలు ప్రమాదంపై వెంటనే స్పందించారు
- ఫలితంగా ఎంతో మంది ప్రాణాలు నిలిచాయి
- ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనసున్న నేత. మానవత్వంలో మేటి. ఇటీవల ఆలమండలో జరిగిన రైలు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఆయన స్పందించిన తీరే ఇందుకు నిదర్శనం' అని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. 'ఆలమండలో రైలు ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవల సిబ్బందిని ప్రమాద స్థలానికి పంపించారు. 40 అంబులెన్సులతో గంట వ్యవధిలోనే క్షతగాత్రులను తరలించేలా ఏర్పాట్లు చేశారు. సకాలంలో వైద్య సేవలు అందడంతో ఎంతోమంది ప్రాణాలు నిలిచాయి. సీఎం స్పందించబట్టే ఈ తరహా సేవలు సాధ్యమయ్యాయి. లేదంటే సకాలంలో వైద్యం అందక నష్టం ఎక్కువ జరిగి ఉండేది.' అని ఆయన వివరించారు. మరునాడు ముఖ్యమంత్రే స్వయంగా బాధితులను పరామర్శించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారని చెప్పారు. సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఎస్ కోట ప్రజలు ఆనందంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతి సీఎం జగన్‌తోనే సాధ్యమైందని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు. గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి సహా అనేక పదవులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనర్సయ్య, శంబంగి వెంకటచిన అప్పలనాయుడు, కంబాల జోగులు, అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ రఘురాజు, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో 300 మంది టీడీపీ కార్యకర్తల చేరిక

**లక్కవరపుకోట/జామి/వేపాడ:** విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 300 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం సామాజిక సాధికార బస్సు యాత్ర జమ్మాదేవిపేటకు చేరుకున్న వేళ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరిన నాయకులకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వేపాడ మండలం మాజీ ఎంపీపీ దొగ్గ శ్రీదేవి, కుమ్మపల్లి కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు దొగ్గ సూరిదేముడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దొగ్గ శ్రీనివాసరావు, కుమ్మపల్లి మాజీ సర్పంచ్ దొగ్గ లక్ష్మి తదితరులు ఉన్నారు.


టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి బొత్స

## క్లుప్తంగా...

### చంద్రబాబును కలిసిన పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి: కంటి ఆపరేషన్ కోసం తాత్కాలిక బెయిల్‌పై విడుదలైన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును శనివారం జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ రెండు గంటలు ఆయనతో సమావేశమయ్యారు. చంద్రబాబును పరామర్శించేందుకే పవన్ ఆయన్ను కలిసినట్లు చెబుతున్నా, రాజకీయ అంశాలపైనే చర్చలు జరిపినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకుని ఇప్పటికే రెండు పార్టీల నుంచి సమన్వయ కమిటీ సభ్యులను నియమించుకుని, ఒకసారి సమావేశం కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధానంగా సీట్ల పంపకంపైనే ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ఎన్నికలు, ఇతర రాజకీయ అంశాలపైనా చర్చించినట్లు తెలిసింది. పవన్ వెంట జనసేన నేత నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. కాగా, పవన్‌కళ్యాన్ శనివారం రాత్రి తన నివాసంలో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణ ఎన్నికల్లో తమకు కేటాయించే సీట్లపై కిషన్‌రెడ్డితో పవన్ చర్చించినట్లు సమాచారం

### విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయండి

**సుప్రీంకోర్టు సీజేకు పురందేశ్వరి లేఖ**

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి లేఖ రాశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయ మీడియా విభాగం శనివారం ఆ లేఖ ప్రతులను మీడియాకు విడుదల చేశారు. అప్పట్లో విజయసాయిరెడ్డిపై నమోదైన కేసుల వివరాలను ఆమె లేఖలో ప్రస్తావించారు. ఆ నేరాలన్నీ ఆయన తక్కువ ప్రభావవంతమైన పదవులలో ఉన్నప్పుడు నమోదు చేసినవని, ఇప్పుడు అత్యున్నత అధికార స్థానంలో ఉన్నారని చెప్పారు. విలేకరుల సమావేశాల్లో విజయసాయిరెడ్డి తనను బెదిరిస్తూ మాట్లాడిన మాటలను బెయిల్ షరతుల ఉల్లంఘనగా పరిగణించాలని కోరారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు పదేళ్లుగా బెయిల్‌పై ఉంటూ ప్రస్తుతం ఉన్నత పదవుల్లో కొనసాగుతుండడంపై పలువురు భయపడుతూ తనకు మౌఖికంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. తక్షణమే వీరి బెయిల్‌ను రద్దు చేయాలని, ఆరు నెలల్లో ఈ కేసులన్నింటినీ కొలిక్కి తెచ్చి.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సీజేను కోరారు.

### టీడీపీ కోవర్టు పురందేశ్వరి

**మాలమహానాడు నేత మంగరాజు**



సాక్షి, భీమవరం: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయాలని పురందేశ్వరికి పార్టీ అధ్యక్ష పదవి కట్టబెడితే.. ఆమె చంద్రబాబుకు అండగా నిలుస్తున్నారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు ధ్వజమెత్తారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్టీఆర్‌ను మోసం చేసి వెన్నుపోటు పొడిచి.. ఆయన మరణానికి కారణమైన చంద్రబాబును సమర్థించడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్రల్లో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎన్ని అసత్య ప్రకటనలు చేసినా ప్రజలు వైఎస్సార్‌సీపీ వెన్నంటే ఉంటారని స్పష్టంచేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీఎం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని మంగరాజు అన్నారు.

### సీఎం జగన్‌కు ఏపీజేయూ కృతజ్ఞతలు

సాక్షి, అమరావతి: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ (ఏపీజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలభాస్కర్, ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం వారు ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. తండ్రి బాటలోనే సీఎం వైఎస్ జగన్ కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం అభినందనీయమన్నారు.

### కులగణనకు చట్టబద్ధత కల్పించాలి: సీపీఎం

సాక్షి, అమరావతి: కుల గణన చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, దానికి చట్టబద్ధత కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కుల గణన చేపట్టే విషయంలో చర్చించేందుకు తక్షణం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. జాతీయ స్థాయిలోనూ జన గణనతోపాటుగా కులగణన చేస్తే అది సమగ్రంగానూ, వివాదాలకు అతీతంగా ఉంటుందని, అందుకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న భూ పంపిణీ చేపట్టబోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, పేదల ఆధీనంలో ఉన్న భూములకు, ఇళ్ల స్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని శ్రీనివాసరావు కోరారు.



విజయనగరం జిల్లా రాజాం మండలం అమరాం గ్రామానికి చెందిన వృద్ధుడు బోను శంకర్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఎం.గణేష్



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన సత్యవతికి ఆసుపత్రిలో పెన్షను అందజేస్తున్న వలంటీర్ నాగరాజు



తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లపూడికి చెందిన మల్లిపూడి సరస్వతికి పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ పద్మ



విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న అనకాపల్లి జిల్లా వడ్డాదికి చెందిన కోవెల రామకృష్ణకు దివ్యాంగ పింఛన్ అందిస్తున్న వలంటీర్ రూపస్సీ

## 64.40 లక్షల మందికి రూ.1,775.33 కోట్లు

**98.26% మందికి పింఛన్ల పంపిణీ పూర్తి**

సాక్షి, అమరావతి: నవంబర్ నెలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 64,40,536 మంది అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వివిధ రకాల చేతి వృత్తిదారులకు రూ.1,775.33 కోట్ల మొత్తాన్ని పింఛన్లుగా ప్రభుత్వం పంపిణీ చేసింది. నాలుగు రోజులుగా వలంటీర్లే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ డబ్బులు పంపిణీ చేశారు. ఇప్పటికే 98.26 శాతం లబ్ధిదారులకు పంపిణీ పూర్తయిందని అధికారులు వెల్లడించారు. మిగిలిన వారి కోసం ఆదివారం సెలవు రోజు అయినా వలంటీర్ల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కొనసాగుతుందని పేర్కొన్నారు.



గుంటూరు సుద్దపల్లిడొంకకు చెందిన నన్నేబికి వితంతు పింఛన్ అందజేస్తున్న వార్డు వలంటీర్ స్రవంతి



విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మచిలీపట్నంకు చెందిన నెక్కంటి రామకృష్ణకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పరసా వెంకటనాగలక్ష్మి

## బాబుకు మేలు చేయడమే మీ అజెండా

**పురందేశ్వరిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ధ్వజం**

**స్వప్రయోజనాల కోసం పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం**

సాక్షి, అమరావతి/గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం ఒక్క కార్యక్రమమైనా చేపట్టకపోగా, సొంత ప్రయోజనాల కోసం పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏపీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. టీడీపీని, మరిది చంద్రబాబును కాపాడటమే పనిగా పెట్టుకొని కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. శనివారం ఆయన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వృత్తి రీత్యా తాను వైద్యుడిని అయినప్పటికీ 1986లో ఏబీవీపీతో మొదలుపెట్టి.. పార్టీ అనుబంధ విభాగాల్లో 37 ఏళ్లుగా పని చేస్తున్నానని తెలిపారు. ఇప్పటిదాకా పని చేసిన వారంతా రాష్ట్రంలో పార్టీని అంతో ఇంతో బలోపేతం చేసేందుకు ప్రయత్నించారన్నారు. కానీ, పురందేశ్వరి మాత్రం పార్టీని నామరూపాల్లేకుండా చేయడానికి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. 'బీజేపీని అభివృద్ధి చేయడం కంటే టీడీపీతో పొత్తు పెట్టుకోవడానికి పాకులాడుతున్నారు. పొత్తులో భాగంగా ఒక్క ఎంపీ సీటు అయినా తీసుకుని అందులో పోటీ చేసి గెలిచి, ఏపీ కోటాలో కేంద్ర మంత్రి అయిపోదామన్నదే మీ తాపత్రయం. జనసేన పార్టీని ఉద్దేశ పూర్వకంగా టీడీపీ వైపు మళ్లించింది మీరు కాదా? టీడీపీతో పొత్తు లేకపోతే బీజేపీని వీడి, టీడీపీలో చేరేందుకు ప్లాన్ సిద్ధం చేసుకున్నది నిజం కాదా? కాదని ప్రమాణం చేయగలరా?' అని ఆయన నిలదీశారు.

**మీరు తప్పుకుంటేనే బీజేపీకి మేలు**

రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూ కులతత్వంతో ఏపీ బీజేపీని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిస్తున్నారని సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీలో కార్యకర్తల మధ్య కులాల ప్రాధాన్యత ఎప్పుడూ ఉండేది కాదని, ఇప్పుడు పురందేశ్వరి 40% పదవులు ఆమె సొంత సామాజికవర్గం వారికి కట్టబెట్టారన్నారు. తద్వారా రాష్ట్ర బీజేపీలో కులాల చిచ్చు రేపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వలాభం కోసం పార్టీలు మార్చే వారికి పెద్దపీట వేసి, పార్టీని నాశనం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. 'చంద్రబాబు అరెస్టు అయితే తెలుగుదేశం కార్యకర్తల కంటే ముందే పురందేశ్వరి ఖండించిన మాట వాస్తవం కాదా? టీడీపీ బలహీన పడుతున్న సమయంలో బీజేపీని బలోపేతం చేసుకోవాల్సింది పోయి.. టీడీపీని ఎలా కాపాడుకోవాలో కుటుంబ సభ్యులతో మీటింగ్ పెట్టడం నిజం కాదా? లోకేశ్‌ను బీజేపీ జాతీయ నాయకుల దగ్గరికి దగ్గరుండి తీసుకువెళ్లడం ఎంతవరకు సమంజసం? పార్టీ కోసం శ్రమించే నాలాంటి వందలాది మంది నాయకులు మీ తీరును జీర్ణించుకోలేకపోతున్నారు. ఏపీలో ఇసుక స్కామ్ అంటూ హడావుడి చేసి.. జేపీ సంస్థ నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొంది సైలెంట్ అయ్యారన్నది నిజం కాదా? మీరు, మీ కుటుంబ సభ్యులు మద్యం కంపెనీలతో బేరాలాడుతున్న మాట నిజమా.. కాదా? మీ రహస్య అజెండా మేరకే పని చేస్తుండటం అందరికీ కనిపిస్తోంది' అని సుబ్బారెడ్డి మండిపడ్డారు. 'పార్టీ నేతలను నోరెత్తనీయడం లేదు. ఎవరైనా మాట్లాడితే బెదిరింపులు పాల్పడుతున్నారు. చివరికి సోము వీర్రాజు వంటి వారిపైనా వేధింపులకు దిగుతున్నారు. నిజాయితీగా పని చేస్తున్న వారిని పార్టీ నుంచి తరిమివేయాలని కుట్రలు చేస్తున్నారు. మీరు పని చేస్తున్నది మీ ఆస్తులను పెంచుకోవడానికి, మీ మరిది చంద్రబాబు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికేనని స్పష్టమవుతోంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష స్థానం నుంచి మీరు తప్పుకుంటేనే బీజేపీకి మేలు జరుగుతుంది. పార్టీని కాపాడుకోవడానికి కార్యకర్తలు నడుం బిగించాలి' అని పిలుపునిచ్చారు.

## పురందేశ్వరి బీజేపీలో ఉన్నట్టులేదు

- పురందేశ్వరి టీడీపీలో ఉండి చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు
- మాజీ మంత్రి కొడాలి నాని

సాక్షి, అమరావతి: పురందేశ్వరి తీరు చూస్తే ఆమె బీజేపీలో ఉన్నట్లు అనిపించడంలేదని, కాంగ్రెస్ పార్టీలోనో టీడీపీలోనో ఉన్నట్లు ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) వ్యాఖ్యానించారు. ఆమె లేఖలకు ఇక్కడ అదిరేవారు, బెదిరేవారు ఎవరూ లేరని శనివారం ఒక ప్రకటనలో తేల్చి చెప్పారు. 'వైఎస్ చనిపోయాక ఆ బాధ తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాల పరామర్శకు కాంగ్రెస్ అధిష్టానం వద్దన్నా కొడుకుగా తన ధర్మం నెరవేరుస్తానని వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర చేపట్టారు. దీంతో రాజకీయ కక్ష సాధింపుగా కాంగ్రెస్, టీడీపీ కలిసి వైఎస్ జగన్, వి. విజయసాయిరెడ్డి మీద కేసులు పెట్టాయి. ఈ కేసుల్ని ఈరోజు కాకపోతే రేపు ఏ న్యాయస్థానం అయినా రాజకీయ కేసులే తప్ప, ఎలాంటి అధికార దుర్వినియోగం, అవినీతి జరగలేదని నిర్ధారిస్తాయి. కాబట్టి ఇలా చార్జిషీట్ల నంబర్లు వేసి లేఖలతో హడావుడి చేసినంత మాత్రాన భయపడే వాళ్లెవరూ లేరు. ముందుగా ఆమె ఏ పార్టీలో ఉందో తేల్చాలి. ఈ మాట ఎందుకు అంటున్నామంటే.. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ కాంగ్రెస్‌కు మద్దతిస్తోందని చంద్రబాబు స్పష్టంగా చెప్పినందువల్లే బయటకు వస్తున్నట్టు టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చెప్పారు. దీని అర్థం కాంగ్రెస్ వెనుక ఉన్నది చంద్రబాబేనన్నది సుస్పష్టం. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పోరాడుతున్న బీజేపీకి కాకుండా, పురందేశ్వరి టీడీపీకి మద్దతిస్తున్నారు. టీడీపీ అంటే కాంగ్రెసే కదా? ఇప్పుడు పురందేశ్వరి కాంగ్రెస్‌లో ఉన్నట్టా లేక టీడీపీలో ఉన్నట్టా? లేక బీజేపీలో ఉన్నట్టా అన్నది బీజేపీ వారే అర్థం చేసుకోవాలి' అని నాని చెప్పారు. 'పురందేశ్వరి గతంలో టీడీపీలో ఉండి చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు. కాంగ్రెస్‌లో చేరి కేంద్ర మంత్రి పదవి అనుభవించి, ఆ పార్టీ ఓడిపోయాక బయటకు వచ్చేశారు. తర్వాత బీజేపీలో చేరారు. అదీ.. బాబు ఆదేశాల మేరకు, ఆయన ప్రయోజనాల కోసమే. అంటే.. ఆమెకు అసలు రాజకీయ విలువలు ఉన్నాయా? లేవా? అప్పట్లో టీడీపీ, కాంగ్రెస్ కలిసి పెట్టిన కేసుల చార్జిషీట్లను బీజేపీలో చేరిన పురందేశ్వరి ప్రస్తావిస్తున్నారంటే ఆమె ఎవరి కోసం పనిచేస్తున్నట్లు? కాంగ్రెస్‌లో ఉన్న రేణుకా చౌదరి, బీజేపీలో ఉన్న పురందేశ్వరి ఇద్దరూ చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు. వీరి రాజకీయం ఎవరి కోసమో ప్రజలు గమనిస్తున్నారన్న విషయం తెలుసుకొని నడుచుకోవాలి' అని హితవు పలికారు.

## టీడీపీ పత్రికలో పురందేశ్వరి ప్రత్యేకం!

- పార్టీ అధికార పత్రికలో ఆమెకు అత్యంత ప్రాధాన్యం
- సాధారణంగా పార్టీ పత్రికల్లో ఆయా పార్టీ వార్తలకే చోటు
- కానీ, పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలైనా ఆమె వార్తలకు ప్రాధాన్యత ఇస్తున్న టీడీపీ పత్రిక

సాక్షి, అమరావతి: సాధారణంగా రాజకీయ పార్టీల అధికారిక పత్రికల్లో ఆ పార్టీ కార్యక్రమాలే ప్రచురితమవుతుంటాయి. టీడీపీ ఇందుకు మినహాయింపు కాదు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ పార్టీ ఓ అధికారిక పత్రికను నడుపుతోంది. కేవలం వాళ్ల అధినేతకు సంబంధించినవి, లేదా ఆ పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు మాత్రమే ప్రచురిస్తూ వచ్చేది. మరో రాజకీయ పార్టీ వార్తలకు చోటే ఉండకపోగా.. వాటి నాయకుల గురించి వ్యతిరేక కథనాలను మాత్రం ప్రచురిస్తూ ఉంటుంది. కానీ, ఈ మధ్య ఆ పార్టీ అధికారిక పత్రికలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరికి పెద్దపీట వేస్తోంది. బీజేపీ రాష్ట్ర పగ్గాలు చేపట్టాక, ఆమె వివిధ ప్రాంతాల్లో విలేకరుల సమావేశాలలో మాట్లాడిన వివరాలను టీడీపీ తన అధికారిక పత్రికలో అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రచురిస్తోంది. చిత్తూరు జిల్లాలో శుక్రవారం ఆమె నిర్వహించిన ప్రెస్‌మీట్ వార్త శనివారం టీడీపీ అధికారిక పత్రికలో ప్రత్యేకంగా ప్రచురితమైంది. ఇది చూసి బీజేపీ నాయకులే అవాక్కవుతున్నారు. బీజేపీ అధ్యక్షుడి విలేకరుల సమావేశం వివరాలను టీడీపీ అధికార పత్రికలో ప్రత్యేకంగా ప్రచురించడం తాము ఎప్పుడూ చూడలేదని కమలం నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**బీజేపీ నేతగా కన్నా టీడీపీ నాయకురాలిగా..**

నిజానికి.. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ వ్యతిరేకురాలిగా ముద్రపడిన పురందేశ్వరి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆమె వ్యవహార శైలిలో స్పష్టమైన మార్పు వచ్చిందన్న చర్చ ఆ పార్టీలో నడుస్తోంది. ఆమె ఇప్పుడు బీజేపీ నాయకురాలిగా కన్నా టీడీపీ నాయకురాలిగానే ఎక్కువగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఆమె సొంత పార్టీతో పాటు, ఇతర పార్టీల నుంచీ వస్తున్నాయి. బీజేపీ రాష్ట్ర నాయకులుగానీ, జాతీయ పార్టీ తరఫున రాష్ట్ర వ్యవహారాలను పర్యవేక్షించే నేతలుగానీ తమ పార్టీ విధానం అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష టీడీపీలకు సమదూరమంటూ చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే.. ఐదేళ్ల క్రితం ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవల బీజేపీకి దగ్గరయ్యేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఆ పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదు. కానీ, పురందేశ్వరి మాత్రం బీజేపీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి.. చంద్రబాబు, తెలుగుదేశం భారం తన మీద వేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. మరోవైపు ఏళ్ల తరబడి బీజేపీలో కొనసాగుతున్న వారికంటే.. టీడీపీ నుంచి బీజేపీలో చేరిన నాయకులకే ఆమె ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ పార్టీ నేతలే బహిరంగ ప్రకటన చేసే పరిస్థితి ఏర్పడింది.

**టీడీపీ విధానాలే, బీజేపీ విధానాలుగా..**

ఇక బీజేపీ సొంత కార్యక్రమాలు, విధానాల కంటే టీడీపీ విధానాలే బీజేపీ విధానాలుగా పురందేశ్వరి మార్చేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఎందుకంటే.. గత నాలుగున్నర ఏళ్లుగా టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపైనా, సీఎం జగన్‌పైనా వ్యక్తిగతంగా చేసిన విమర్శలనే ఇప్పుడు పురందేశ్వరి మక్కీకిమక్కీగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం వేదిక నుంచి వల్లెవేస్తున్నారని ఆమె పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు. ఎందుకంటే.. ఇటీవల కాలంలో టీడీపీకి పూర్తిగా అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎంపీ రఘురామకృష్ణరాజు సీఎం జగన్ బెయిల్ విషయంలో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయగానే, పురందేశ్వరి సైతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలి హోదాలో పార్టీ లెటర్ హెడ్ మీద రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బెయిల్ రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ లేఖ రాశారు. అదే లేఖలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పదేళ్లుగా బెయిల్‌పై కొనసాగడాన్ని తప్పుపడుతూ ప్రస్తావించడం గమనార్హం.

## రామోజీరావుపై విచారణ సాగేలా చూడండి

**హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వండి**

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన గాదిరెడ్డి యూరిరెడ్డి**



సాక్షి, న్యూఢిల్లీ: మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీలో అవకతవకలు జరిగాయంటూ ఇటీవల వెల్లడించిన గాదిరెడ్డి యూరిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చెరుకూరి రామోజీరావు, చెరుకూరి శైలజలపై సీఐడీ విచారణ కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని యూరిరెడ్డి తరఫు అడ్వొకేట్ ఆన్ రికార్డ్స్ డి.శివరామిరెడ్డి ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. దర్యాప్తు అధికారులను అడ్డుకొనే యత్నాలు నిరోధించాలని, న్యాయం చేయాలని యూరిరెడ్డి పిటిషన్‌లో కోరారు. రామోజీరావు, శైలజలపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నం.17/2023ను కొట్టివేయాలని ఏపీ హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్లు విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారణను ఎనిమిది వారాలపాటు నిలిపివేస్తూ అక్టోబర్ 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలు సవాల్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలంటూ యూరిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## కులగణన నిర్ణయం చరిత్రాత్మకం

- సీఎం జగన్ గొప్ప సంఘ సంస్కర్త
- ఆయన అణగారిన వర్గాల పక్షపాతిగా నిలిచారు
- ఎంపీ ఆర్.కృష్ణయ్య



సాక్షి, అమరావతి: కులాల వారీగా జనాభా లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. కుల గణనను ఆమోదిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేసిన ఆయన శనివారం మాట్లాడారు. ఈ విషయంలో ముందడుగు వేసిన సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల పక్షపాతి అని రుజువైందన్నారు. వాస్తవానికి దేశంలో బీసీ ముఖ్యమంత్రులు ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కర్ణాటక ప్రభుత్వాలు సైతం కుల గణనకు సానుకూలంగా స్పందించలేదన్నారు. కులగణన నిర్ణయంతో సీఎం జగన్ ఒక రాజకీయ నేత మాత్రమే కాక.. గొప్ప సంఘ సంస్కర్త అని తేటతెల్లమైందని ఆయన ప్రశంసించారు. ఆర్.కృష్ణయ్య ఇంకా ఏమన్నారంటే..

**దేశానికే ఆదర్శంగా..**

కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి పంపించారు. తాను ఆచరించి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఆంధ్రప్రదేశ్‌లో కులాల వారీ జనాభా లెక్కలు సేకరించేందుకు నిర్ణయం తీసుకుని మంత్రివర్గంలో ఆమోదించడం ద్వారా చరిత్ర సృష్టించారు. రాష్ట్రంలో కులగణన పూర్తయితే విద్య, ఉద్యోగం, ఉపాధి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, నిధుల కేటాయింపు ఇలా అన్నింటిలోను జనాభా ప్రాతిపదికన అణగారిన వర్గాల్లోని ప్రతి ఒక్కరికీ అవకాశాలు దక్కుతాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అనేక విధాలుగా మేలుచేస్తున్నారు. పార్టీ, ప్రాంతం, కులం, మతం, వర్గం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాల ద్వారా అవినీతికి తావులేకుండా డీబీటీ పద్ధతిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 30 లక్షలకు పైగా ఇళ్ల స్థలాల పట్టాలిచ్చి రికార్డు సృష్టించారు. నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లోను అత్యధిక అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తున్నారు. వెనుకబడిన వర్గాలను వెన్నుముక వర్గాలుగా తీర్చిదిద్దేలా ముఖ్యమంత్రి ఎంతో మేలు చేశారు. 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు.. 18 ఎమ్మెల్సీల్లో 11 బీసీలకు, 9 రాజ్యసభ సీట్లలో 5 బీసీలకు ఇచ్చిన సీఎం జగన్ మంత్రివర్గంలోను బీసీలకు పెద్దపీట వేసి పెద్ద మనస్సు చాటుకున్నారు. అందుకే సామాజిక సాధికార బస్సు యాత్రకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

## కడుతున్న భవనాలు కనబడలేదా?

**విజయపురి సౌత్ ప్రభుత్వ ఆసుపత్రిపై రామోజీ వక్రరాతలు**

- 30 పడకల ఆస్పత్రి శరవేగంగా నిర్మాణం
- తాత్కాలికంగా ప్రభుత్వ భవనంలో వైద్య సేవలు
- దుష్ప్రచారమే లక్ష్యంగా ఈనాడు కథనం



నిర్మాణంలో ఉన్న ప్రభుత్వాసుపత్రి

విజయపురిసౌత్ (మాచర్ల): రాష్ట్రంలో అద్భుతంగా వైద్యరంగాన్ని తీర్చిదిద్దుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురద జల్లాలనే లక్ష్యంతో రామోజీరావు విషపురాతలకు దిగుతున్నారు. అలాంటి ఓ కథనాన్ని 'చెట్టుకింద వైద్యం' శీర్షికతో తన ఈనాడు పత్రికలో ప్రచురించారు. వాస్తవం ఏంటంటే.. పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో చివరి సరిహద్దు గ్రామమైన విజయపురిసౌత్‌లోని పాత బస్టాండ్ ఎదురుగా రూ. 5 కోట్లతో 30 పడకల ఆసుపత్రి శరవేగంగా నిర్మాణం జరుగుతోంది. 2021లో ఈ భవనానికి శంకుస్థాపన జరిగింది. తర్వాత సంవత్సర కాలం పైగా కరోనా కారణంగా పనులు నిలిచిపోయాయి. దీంతో తాత్కాలికంగా పక్కనే ఓ ప్రభుత్వ భవనంలో వైద్యులు సేవలు కొనసాగిస్తున్నారు. ఓ పక్క పక్కా భవనం సిద్ధమవుతున్నా పట్టించుకోకుండా ఈనాడు పత్రిక కట్టుకథలు రాసింది. ఉత్తమ స్థాయి వైద్యులు ఆసుపత్రిలో పనిచేస్తూ నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తున్నారు. గిరిజన తండాలు, సుమారు 15 సమీప గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చే పేషెంట్లు కూడా ప్రభుత్వ సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రామోజీకి మాత్రమే సేవలు కానరాక అక్కసు వెళ్లగక్కారు. త్వరలో ప్రారంభం కానున్న ఈ ఆసుపత్రి విషయంలో ఏమాత్రం పరిజ్ఞానం లేని లోకేశ్ విమర్శలు చేయడాన్ని స్థానిక నేతలు తప్పుబడుతున్నారు. కమ్యూనిటీ ఆసుపత్రిగా చాలా కాలంగా సేవలు అందిస్తున్న విజయపురిసౌత్ ఆసుపత్రి భవనాలు శిథిలమైతే నాడు–నేడు కింద నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సీఎం వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై స్పందించిన సీఎం జగన్ రూ. 5 కోట్లు కేటాయించారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టటంతోపాటు 8 మంది వైద్యులు, ఓ రేడియోగ్రాఫర్, ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది, 10 మంది శానిటరీ సిబ్బంది, ఓ జూనియర్ అసిస్టెంట్, ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీసు సబార్డినేట్‌ను నియమించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా చుట్టుపక్కల తండాలు, గ్రామాలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే ఈనాడుకు కనిపించలేదు.

**డిసెంబర్ ఆఖరుకల్లా కొత్త భవనం**



ఇప్పటికే ఆసుపత్రి నిర్మాణంలో 90 శాతం పనులు పూర్తయ్యాయి. డిసెంబర్ నెలాఖరు కల్లా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు చెందిన రెండు ప్రభుత్వ గృహాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు.

– కేపీ చారి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్.



నాలుకతో ఇచ్చకములాడు వానికంటె,
నరులను గద్దించువాడు తుదకు ఎక్కువ దయ పొందును.
– క్రైస్తవ ధర్మం



# భావజాలం గీసిన భూమధ్య రేఖ!

నిఖార్సయిన వర్గ విభజన చోటు చేసుకుంటున్నది. కులమూ, వర్గమూ కలగాపులగమైన సమాజం మనది. పెత్తందారీ తోడేళ్లు కులాల మేకతోళ్లు కప్పుకొని మందల్లో దూరిన ప్రమాదకర వ్యవస్థ మనది. ఇప్పుడు ఒక రేడియం స్టిక్కర్ అడ్డుగీత రెండు వర్గాల మధ్య విభజన రేఖలా చీకట్లో కూడా మెరుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక శక్తుల పునరేకీకరణ రాజకీయ శిబిరాల్లో వేగంగా జరుగుతున్నది.

'సామాజిక సాధికార బస్సు యాత్ర' పేరుతో వైసీపీ పతాకాల నీడలో పీడిత వర్గాల ప్రజలు రాష్ట్రమంతటా కదం తొక్కుతున్నారు. అగ్రకుల పేదల సౌహార్దం ఈ యాత్రలకు వన్నె తెస్తున్నది. గడిచిన ఏడు రోజుల్లో 19 నియోజకవర్గాల్లో సాధికార యాత్రలు జరిగాయి. 19 బహిరంగ సభలు జరిగాయి. ఈ సభల్లో ఐదు లక్షలమందికి పైగా జనం పాల్గొన్నట్టు అంచనా. ఇంకా బస్సు యాత్ర పొడుగునా మద్దతు ప్రకటించినవారూ, బస్సులో ఉన్న నాయకుల సందేశాన్ని గ్రామగ్రామాన విన్న వారినీ కలుపుకుంటే ఈ సంఖ్య బహుశా రెట్టింపు ఉంటుంది.

ఇంకో యాభై రోజులపాటు ఈ యాత్రలు కొనసాగనున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను గమనంలోకి తీసుకుంటే దాదాపు కోటిమంది సాధికార యాత్రల్లో ప్రభావితమయ్యే అవకాశం ఉన్నది. పేద వర్గాల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వైసీపీ నేతలు బలహీన వర్గాల ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ఆలంబనతో సాధికారత పథంలోకి దూసుకొనిపోవలసిన ఆవశ్యకతను వారికి బోధిస్తున్నారు. పాల్గొంటున్న జనం కూడా నాటి ప్రభుత్వ విధానాలు, నేటి ప్రభుత్వ విధానాల మధ్య గల తేడాలను బేరీజు వేసుకుంటున్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే బహిరంగ సభల్లో ప్రస్తావించిన ఒక పోలిక ఇప్పుడు జనం చర్చల్లో నిత్యం నానుతున్నది. పేదల సంక్షేమం కోసం తాము 'డీబీటీ' (ప్రత్యక్ష నగదు బదిలీ) విధానాన్ని అనుసరిస్తుంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 'డీపీటీ' (దోచుకో... పంచుకో... తినుకో) అమలు చేశారని ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు జనం సాక్షిగా రుజువులు కనిపిస్తున్నాయి. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, పెన్షన్ కానుక వగైరా 29 స్కీముల పేరుతో అక్టోబరు చివరి నాటికి 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలను జనం ఖాతాల్లో జగన్ ప్రభుత్వం వేసింది. జగనన్న తోడు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, విద్యాకానుక తదితర తొమ్మిది నాన్ డీబీటీ స్కీముల కింద మరో లక్షా 67 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది.

చంద్రబాబు కాలం నాటి రాష్ట్ర బడ్జెట్‌తో జగన్ ప్రభుత్వం బడ్జెట్ దాదాపుగా సమానం. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా చేసిన ప్రకటన ప్రకారం బాబు సర్కార్ చేసిన అప్పుల కంటే జగన్ సర్కార్ చేసిన అప్పులు తక్కువ. మరి ఈ ప్రభుత్వం జనం ఖాతాల్లోకి పంపించిన డబ్బును బాబు హయాంలో దేనికి ఉపయోగించారు? జగన్ ప్రభుత్వ డీబీటీ, నాన్ డీబీటీ స్కీముల ద్వారా 1 కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయి. ప్రతి కుటుంబానికీ ఒకటి కంటే ఎక్కువ పథకాలు లభించాయి. ఈ కుటుంబాల వారికి సగటున 3 లక్షల రూపాయల లబ్ధి జరిగింది. మరి బాబు హయాంలో ఈ డబ్బులు పొందిన లబ్ధిదారులెవరు?

చంద్రబాబు హయాంలో అమలైన సంక్షేమ పథకాలు అరకొర మాత్రమే! సంక్షేమ పెన్షన్ల మీద 53 మాసాల్లో జగన్ ప్రభుత్వం 81 వేల కోట్లు ఖర్చుపెడితే 60 మాసాల్లో బాబు ప్రభుత్వం పెట్టిన ఖర్చు 20 వేల కోట్లు మాత్రమే! ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను పూర్తిగా నీరుకార్చారు. ఇంతకు మినహా ఆయన అమలుచేసిన డీబీటీ స్కీములు ఏమీ లేవు. అప్పుడు పేద లబ్ధిదారులు ప్రయోజనం పొందిన స్కీములు తక్కువే అయినా పెత్తందారీ లబ్ధిదారులు మాత్రం కళ్లు చెదిరే మొత్తాలను స్కాముల ద్వారా కొల్లగొట్టారు. ఇందులో ఆరు స్కాములపై ఇప్పటికే సీఐడీ కేసులు నమోదు చేసింది.

371 కోట్ల స్కిల్ స్కామ్‌లో లబ్ధిదారుగా చంద్రబాబు వైపే వేళ్లన్నీ చూపెడుతున్నాయి. 144 కోట్ల ఫైబర్‌నెట్ స్కామ్‌లో కూడా ఆయనే తుది లబ్ధిదారుగా సీఐడీ నిర్ధారణకొచ్చింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కామ్‌లో అధమ పక్షం రెండు వేల కోట్ల భూ దోపిడీ జరిగింది. ఇందులో చంద్రబాబు కుటుంబంతో పాటు మాజీ మంత్రి నారాయణ, లింగమనేని, పవన్ కల్యాణ్, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమలను లబ్ధిదారులుగా గుర్తించారు. 4,500 కోట్ల విలువైన అసైన్డ్ భూముల కుంభకోణంలో చంద్రబాబుతో పాటు నారాయణ, లింగమనేని కుటుంబాలు ముఖ్య లబ్ధిదార్లు. మద్యం కుంభకోణం విలువ 5,200 కోట్లు. చంద్రబాబుతోపాటు అయ్యన్నపాత్రుడు, సుధాకర్ యాదవ్ (యనమల వియ్యంకుడు), ఎస్వీవై రెడ్డి లబ్ధిదారులు. ఇసుక కుంభకోణం విలువ 10 వేల కోట్లు. చంద్రబాబుతోపాటు పీతల సుజాత, దేవినేని ఉమ, చింతమనేని ప్రభాకర్‌లపై సీఐడీ కేసు నమోదు చేసింది.

> చంద్రబాబు హయాంలో అమలైన సంక్షేమ పథకాలు అరకొర మాత్రమే! సంక్షేమ పెన్షన్ల మీద 53 మాసాల్లో జగన్ ప్రభుత్వం 81 వేల కోట్లు ఖర్చుపెడితే 60 మాసాల్లో బాబు ప్రభుత్వం పెట్టిన ఖర్చు 20 వేల కోట్లు మాత్రమే! ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను పూర్తిగా నీరుకార్చారు. ఇంతకు మినహా ఆయన అమలుచేసిన డీబీటీ స్కీములు ఏమీ లేవు. అప్పుడు పేద లబ్ధిదారులు ప్రయోజనం పొందిన స్కీములు తక్కువే అయినా పెత్తందారీ లబ్ధిదారులు మాత్రం కళ్లు చెదిరే మొత్తాలను స్కాముల ద్వారా కొల్లగొట్టారు. ఇందులో ఆరు స్కాములపై ఇప్పటికే సీఐడీ కేసులు నమోదు చేసింది.
>
> 371 కోట్ల స్కిల్ స్కామ్‌లో లబ్ధిదారుగా చంద్రబాబు వైపే వేళ్లన్నీ చూపెడుతున్నాయి. 144 కోట్ల ఫైబర్‌నెట్ స్కామ్‌లో కూడా ఆయనే తుది లబ్ధిదారుగా సీఐడీ నిర్ధారణకొచ్చింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కామ్‌లో అధమ పక్షం రెండు వేల కోట్ల భూ దోపిడీ జరిగింది.

ఈ ఆరు స్కామ్‌ల మీద సీఐడీ తగిన ఆధారాలతో కేసులను నమోదు చేసింది. ఇవే కాకుండా బలమైన ఆరోపణలతో డజన్ల కొద్దీ స్కాములున్నాయి. ఒక్క విశాఖపట్నం నగరంలోనే రూ. లక్ష కోట్ల విలువైన 20 వేల ఎకరాల భూమిని కొల్లగొట్టారు. 'హుద్ హుద్' తుపాను సమయంలో వాటికి సంబంధించిన భూరికార్డులు గల్లంతయినట్టు అధికారికంగా ప్రకటించారు. ఆ సమయంలోనే చంద్రబాబు విశాఖలో మకాం వేసి తుపానుపై తాను యుద్ధం చేసినట్టు ప్రకటించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల కోట్ల విలువైన గ్రానైట్, ఇనాం, ప్రైవేట్ భూములను చెరపట్టినట్టు ఆధారాలు లభిస్తున్నాయి. పవన విద్యుత్ ఒప్పందాల్లో 11,625 కోట్లు కొల్లగొట్టారు. అమరావతి బాండ్ల జారీ ముసుగులో చినబాబు, పెద బాబులు రెండు వేల కోట్ల పెట్టుబడులు బినామీ కంపెనీల ద్వారా పెట్టినట్టు ఆరోపణలొచ్చాయి.

నీరూ–చెట్టూ పథకంలో 24 వేల కోట్లను కైంకర్యం చేశారు. ప్రైవేట్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్ల కాంట్రాక్టుల్లో 4 వేల కోట్లు స్వాహా చేశారు. తాత్కాలిక సచివాలయ భవనం కాంట్రాక్టులో 800 కోట్ల కమిషన్ బాబుకు చేరినట్టు గుర్తించిన ఐటీ శాఖ ఆయనకు నోటీసుల మీద నోటీసులు జారీ చేసింది. అమరావతి హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడిలో 380 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌కో కాంట్రాక్టుల్లో 675 కోట్ల మూలవిరాట్టుకు ముడుపు కట్టినట్టు సమాచారం. జెన్‌కో థర్మల్ ప్రాజెక్టు టెండర్లలో 670 కోట్లు, మెడికల్ కిట్ల కొనుగోళ్లలో 1800 కోట్లు అవినీతి ఖాతాలో పడినట్టు రుజువులున్నాయి. ఇవి కొన్ని మాత్రమే! ఇక రాజధాని పేరు మీద తెరలేపిన అవినీతి ఒక అంతులేని అగాధం. దిగితే తప్ప దాని లోతు తెలియదు. బాబు జమానాలో దాదాపు ఆరు లక్షల కోట్ల మేరకు స్వాహాకార్యం జరిగినట్టు బలమైన ఆరోపణలున్నాయి. ఈ మొత్తంలో వాటాలు పొందిన వారిలో పెత్తందార్లు, ఉప పెత్తందార్లు చాలామందే ఉన్నారు.

## జనతంత్రం



వర్ధెల్లి మురళి

జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదార్లు సాధికారత పేరుతో జైత్రయాత్రలు చేస్తుంటే మన పెత్తందారీ, పిల్ల పెత్తందారీ లబ్ధిదారులు చూస్తూ ఊరుకుంటారా? ఎంతమాత్రం ఊరుకోరు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్ట్ సందర్భాన్ని ఉపయోగించుకొని సాధికారత యాత్రలను మరుగుపరచడానికి శతవిధాలా ప్రయత్నించారు. నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. పార్టీ పేరుతోనూ, ఇతర సంఘాల పేరుతోనూ ఈ పిలుపులు ఇచ్చినప్పటికీ ఇందులో పాల్గొన్న వారిలో అత్యధికులు ఒకే ఒక్క సామాజిక వర్గం వారు. ఈ కార్యక్రమాల కోసం సోషల్ మీడియా వేదికగా జరిగిన సన్నాహాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన వారి వివరాలను పరిశీలించినప్పుడు వెల్లడైన వాస్తవం ఇది. బాబు మెడికల్ బెయిల్‌పై విడుదలై విజయవాడ చేరుకున్న సందర్భంగా పబ్లిక్ షోను ఆర్గనైజ్ చేసిన వారిని పరిశీలించినప్పుడు కూడా ఇదే సంగతి తేటతెల్లమైంది. నలభయ్యేళ్ల చరిత్ర, అందులో ఇరవయ్యేళ్లు అధికారంలో ఉన్న పార్టీ చివరికి ఒక సామాజికవర్గంపైనా, పిడికెడు మంది ఇతరులపైనా ఆధారపడాల్సి రావడం ఒక విషాదం.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ బలాబలాల పొందిక ఒక స్పష్టమైన రూపాన్ని తీసుకున్నది. ఇప్పుడు మేకతోళ్లు కప్పుకున్న తోడేళ్లను మంద గుర్తించగలుగుతున్నది. ఐదేళ్ల పాలనలో ఆరు లక్షల కోట్ల ప్రజాధనాన్ని భోంచేసిన పెత్తందారీ శక్తులు ఒక పక్కన, నాలుగున్నర లక్షల కోట్లను పైసా వృథా కాకుండా ప్రజా సంక్షేమానికి తరలించిన ప్రజాశక్తులు పక్కన మోహరించాయి. అధికారానికి దూరమైనప్పటికీ ధనబలం కలిగిన పెత్తందారీ శక్తిని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. ఇతర చిన్నాచితక రాజకీయ పార్టీలను అదుపులోకి తీసుకొని తనకు అనుకూలంగా తోలుబొమ్మలాటలాడించగల సామర్థ్యం పెత్తందారీ పార్టీకి ఉన్నది. మీడియా మీద ఉన్న గుత్తాధిపత్యంతో ప్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా 'ఉత్పత్తి' చేసుకోగల ప్రావీణ్యం దానికున్నది. వ్యవస్థలను నియంత్రించి చట్టానికీ, ధర్మానికీ తాను కోరుకున్న భాష్యం చెప్పగల నేర్పరితనం దాని సొంతం. రాబోయే యుద్ధంలో పేదవర్గాలు గెలుపొందాలంటే నిరంతర జాగరూకత ఒక్కటే మార్గం. రచ్చబండలపై రాజకీయ పార్టీల జమాఖర్చులను దండోరా వేయడమే శరణ్యం. ✧

# కాంగ్రెస్ వెనుక అదృశ్య హస్తం!

కొన్ని సారూప్యతలు కాకతాళీయం కావచ్చు. కొన్ని కాకతాళీయంగా భ్రమింపజేసే ప్రణాళికలు కావచ్చు. 83 సంవత్సరాల వృద్ధుడైన విప్లవ కవి వరవరరావుకు కూడా హైదరాబాద్‌లో క్యాటరాక్ట్ ఆపరేషన్ చేసుకోవడానికి ముంబై ఎన్ఐఏ కోర్టు అనుమతి లభించింది. అయితే ఈ అనుమతి కోసం ఆయన గత ఏడాదిన్నర కాలంగా ప్రయత్నిస్తున్నారట! చంద్రబాబు కూడా క్యాటరాక్ట్ ఆపరేషన్ కోసం హైకోర్టు నుంచి మెడికల్ బెయిల్ సంపాదించిన సంగతి తెలిసిందే.

వరవరరావుకు చంద్రబాబు కంటే ఓ వారం రోజుల ముందే కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఆయనకు ఆపరేషన్ కోసం ఒక వారం రోజులు మాత్రమే సమయమిచ్చారు. చంద్రబాబుకు ఆ హడావిడి లేదు. న్యాయస్థానం ఉదారంగానే సమయాన్నిచ్చింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ కావడానికి ఒక రోజు ముందే ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. సరిగ్గా ఎన్నికల ప్రచారం ముగిసేరోజు దాకా ఆయనకు బెయిల్ గడువు వర్తిస్తుంది. భలే టైమింగ్! రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ వ్యవహారాల్లో బాబు ఆసక్తి చావలేదు. ఆయనకూ, ఆయనకు కావలసిన వారికీ అక్కడ విస్తారంగా ఆస్తులుండటం అందుకు కారణం కావచ్చు.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించి ఆయన దొరికిపోయిన సంగతి మనకు తెలిసిందే. అలా దొరక్కపోయి ఉన్నట్లయితే డబ్బులు వెదజల్లి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చేయాలని కుట్ర పన్నారట! ప్రభుత్వానికి ఉప్పందడంతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోగలిగింది. హైదరాబాద్ మీద ఏపీకి పదేళ్లపాటు ఉన్న రాజధాని హక్కుల్ని వదులుకునేందుకు సిద్ధపడటంతో కేసీఆర్ ఈ కేసులో చంద్రబాబును వదిలేశారు. రెండోసారి అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌తో జట్టుకట్టి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించి భంగపడ్డారు. ఆయన ఆసక్తికి తగినట్టుగానే ఆయన ప్రస్తుత మెడికల్ బెయిల్ టైమింగ్ కూడా బాగా కుదిరింది.



బెయిల్ రావడానికి రెండు రోజుల ముందు తెలంగాణా టీడీపీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌ను చంద్రబాబు ములాఖత్‌కు పిలిపించుకున్నారు. ఆ భేటీ తర్వాత జ్ఞానేశ్వర్ హైదరాబాద్‌కు వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టి పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ పోటీ చేయకుండా టీడీపీ అభిమానుల ఓట్లు కాంగ్రెస్‌కు వేయించాలని చంద్రబాబు ఆయనకు చెప్పారట! ఈ వైఖరి నచ్చని జ్ఞానేశ్వర్ తీవ్ర విమర్శలు చేస్తూ పార్టీ నుంచి తప్పుకున్నారు. ఇదే సమయానికి తెలంగాణ కాంగ్రెస్ వైఖరిలో కూడా మార్పులు రావడం మొదలైంది.

రాయ్‌పూర్ తీర్మానం మేరకు బీసీలకు, మహిళలకు, యువతరానికి టిక్కెట్ల పంపిణీలో పెద్ద పీట వేయబోతున్నట్లు ఊదరగొట్టారు. బీసీలకు 34 సీట్లను కేటాయించబోతున్నట్టు రాష్ట్ర నాయకత్వం పలుమార్లు ప్రకటించింది. కానీ కేటాయింపు దగ్గరికొచ్చే సరికి మొండి చేయి చూపెట్టారు. ఏపీ రాజకీయాల్లో బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు హెచ్చరిస్తుంటారు. తెలంగాణా కాంగ్రెస్ వాళ్లు మాత్రం నిజంగానే బీసీల తోకలు కత్తిరించేశారు. ఇప్పటివరకు ప్రకటించిన 100 సీట్లలో 20 సీట్లు మాత్రమే బీసీలకు ప్రకటించారు. అందులో నాలుగు సీట్లు హైదరాబాద్ పాతబస్తీ లోనివి! డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేని స్థానాలు. అంటే నికరంగా బీసీలకు 16 సీట్లను మాత్రమే కాంగ్రెస్ ఇచ్చినట్టు! ప్రకటించవలసిన సీట్లు 19. అవన్నీ బీసీలకు ఇస్తేనే కాంగ్రెస్ మాట నిలబెట్టుకున్నట్టు! కానీ విశ్వసనీయ సమాచారం ప్రకారం మరో నాలుగు కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చే అవకాశం కనిపించడం లేదు.

బీఆర్ఎస్ పార్టీ దూరం పెట్టడంతో అలిగి ఆఫీసుల్లో కూర్చున్న కమ్యూనిస్టు ముత్తయిదువలను కాంగ్రెస్ వాళ్లు బొట్టు పెట్టి మరీ పిలుచుకొచ్చారు. కనీసం చెరో రెండు సీట్లను వాయనంగా ఇస్తామని చివరిదాకా నమ్మబలికారు. ఆఖరు నిమిషంలో చెరొకటే ఇస్తామని చెట్టెక్కడంతో అవమానంగా భావించిన సీపీఎం కాంగ్రెస్‌తో తెగదెంపులు ప్రకటించింది. సీపీఐ మాత్రం ఆ ఒక్కటి చాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పార్టీలో దీర్ఘకాలంగా పని చేస్తున్న వారికీ, యువనేతలకూ టిక్కెట్ల పంపిణీలో చేయిచ్చినట్టు వార్తలు వచ్చాయి. వారికి బదులుగా దాదాపు 35 మంది పారాచూటర్లకు (అప్పుడే పార్టీలోకి వచ్చినవారు) టిక్కెట్లు కేటాయించారు.

> ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపు గుర్రాలనే రంగంలోకి దించాలనే నిర్ణయంతో రాయ్‌పూర్ డిక్లరేషన్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని కొందరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే నిజమైతే పదేళ్లుగా అధికారంలో వుండి బాగా నునుపుదేలి ఉన్న బీఆర్ఎస్ గుర్రాలను ఈ కొత్త గుర్రాలు ఢీ కొట్టగలుగుతాయా? కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నట్టు వారికి అనుకూలమైన గాలి వీస్తున్నట్టయితే బలిసిన అభ్యర్థులు దేనికి? రాయ్‌పూర్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండవచ్చు కదా! అభ్యర్థుల ఎంపికకు సంబంధించినంత వరకు కాంగ్రెస్ పార్టీ వివరణలు సంతృప్తికరంగా లేవు. వారి నిర్ణయాలను వారే తిరగదోడటం వెనుక ఇంకేదో బలమైన కారణం ఉన్నట్టు తోస్తున్నది. పోస్ట్ ఎలక్షన్ 'అవసరాలను' కూడా దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు. 1994 ఎన్నికలకు ముందు టీడీపీ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు – రామోజీ ద్వయం ఈ రకమైన వ్యూహాన్ని అమలు చేసింది. వెన్నుపోటు ఘట్టంలో ఈ వ్యూహం వారికి ఉపకరించింది.
>
> 'గెలుపు గుర్రాల' ఎంపికలో పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలను ప్రామాణికంగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పుకొంటున్నారు. రాయ్‌పూర్ డిక్లరేషన్ తయారు చేయడంలో కూడా సునీల్ పాత్ర ఉందనే ప్రచారం ఉన్నది. తన డిక్లరేషన్‌కు విరుద్ధంగా తానే అభ్యర్థులను ప్రతిపాదిస్తాడా? ఇంకేదైనా కారణం ఉన్నదా?

ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపు గుర్రాలనే రంగంలోకి దించాలనే నిర్ణయంతో రాయ్‌పూర్ డిక్లరేషన్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని కొందరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే నిజమైతే పదేళ్లుగా అధికారంలో వుండి బాగా నునుపుదేలి ఉన్న బీఆర్ఎస్ గుర్రాలను ఈ కొత్త గుర్రాలు ఢీ కొట్టగలుగుతాయా? కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నట్టు వారికి అనుకూలమైన గాలి వీస్తున్నట్టయితే బలిసిన అభ్యర్థులు దేనికి? రాయ్‌పూర్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండవచ్చు కదా! అభ్యర్థుల ఎంపికకు సంబంధించినంత వరకు కాంగ్రెస్ పార్టీ వివరణలు సంతృప్తికరంగా లేవు. వారి నిర్ణయాలను వారే తిరగదోడటం వెనుక ఇంకేదో బలమైన కారణం ఉన్నట్టు తోస్తున్నది. పోస్ట్ ఎలక్షన్ 'అవసరాలను' కూడా దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు. 1994 ఎన్నికలకు ముందు తెలుగుదేశం అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు–రామోజీ ద్వయం ఈ రకమైన వ్యూహాన్ని అమలుచేసింది. వెన్నుపోటు ఘట్టంలో ఈ వ్యూహం వారికి ఉపకరించింది.

'గెలుపు గుర్రాల' ఎంపికలో పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలను ప్రామాణికంగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పుకొంటున్నారు. రాయ్‌పూర్ డిక్లరేషన్ తయారు చేయడంలో కూడా సునీల్ పాత్ర ఉందనే ప్రచారం ఉన్నది. తన డిక్లరేషన్‌కు విరుద్ధంగా తానే అభ్యర్థులను ప్రతిపాదిస్తాడా? ఇంకేదైనా కారణం ఉన్నదా? సునీల్ కనుగోలు మనవాడే! బళ్లారిలో పుట్టి పెరిగిన తెలుగువాడు. ఆంధ్రరాష్ట్రంతో సామాజిక బంధాలు – బాంధవ్యాలు ఉన్నవాడేనని చెబుతారు. రాహుల్ 'భారత్ జోడో' యాత్ర రూపకల్పనలో కూడా ఆయన పాత్ర ఉన్నదట! తెలంగాణ ఎన్నికల తర్వాత ఏపీలో తెలుగుదేశం కూటమి తరఫున పనిచేయాలనే ఆలోచన కూడా ఉన్నదంటారు. ఇందులో నిజానిజాలు ఎట్లా ఉన్నా కాంగ్రెస్ పార్టీ తన మార్గదర్శకాలను తానే ఉల్లంఘించడం కోసం సునీల్ కనుగోలు పేరును వాడేసుకుంటున్నది.

చంద్రబాబు మెడికల్ బెయిల్‌పై విడుదలై హైదరాబాద్‌కు చేరుకున్న రోజున జూబ్లీహిల్స్‌లోని ఓ క్లబ్‌లో ఒక భారీ పార్టీ జరిగిందట! సినిమా రంగానికి, రాజకీయ రంగానికి చెందిన సుమారు 150 మంది బాబు అనుయాయులు ఈ పార్టీలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తామంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అందులో చర్చ జరిగిందట! చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన కొందరు ఛోటా, బడా నేతలు 'సెటిలర్లందరూ ఈసారి కాంగ్రెస్‌కే ఓటేస్తార'ని బడాయి కబుర్లు చెప్పడం వింటున్నాము. వాస్తవం ఏమిటంటే ఆంధ్ర సెటిలర్లలో చంద్రబాబు సామాజిక వర్గం వారి జనాభా కేవలం ఇరవై శాతం మాత్రమే. మిగిలిన ఎనభై శాతం జనాభాలో అత్యధికులు ఈ వర్గం రాజకీయ అభిప్రాయాలకు పూర్తి విరుద్ధ అభిప్రాయాలతో ఉంటారు. కానీ సెటిలర్లందరి తరఫున వీరు చేస్తున్న ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ కొంప ముంచే అవకాశాలే ఎక్కువ.

25 అసెంబ్లీ సీట్లున్న గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో బీఆర్ఎస్ బాగా బలపడిందని జాతీయ సర్వే సంస్థలు చెబుతున్నాయి. సీఎస్‌డీఎస్‌కు చెందిన సంజయ్ కుమార్ 'ఇండియా టుడే' ఛానల్‌లో మాట్లాడుతూ మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ గెలవబోతున్నట్టు చెప్పారు. 'టైమ్స్ నౌ'లో నావికా కుమార్ కూడా తమ సర్వేలో అటువంటి ఫలితమే వచ్చిందని చెప్పారు. ఒక్క సీ–ఓటర్ మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను అంచనా వేస్తున్నది. కానీ ఆ సంస్థ ట్రాక్ రికార్డు అంత గొప్పగా ఏమీ లేదు.

ప్రభుత్వ వ్యతిరేకత కొంత మేరకు కాంగ్రెస్ పార్టీకి ఉపకరిస్తున్న మాట యథార్థమే. కానీ విజయ తీరాలను చేరడానికి కాంగ్రెస్ అనేక అడ్డంకులను అధిగమించవలసి ఉన్నది. కాంగ్రెస్ పార్టీని అభిమానించే బీసీల్లో ఏర్పడిన అసంతృప్తిని తొలగించవలసి ఉన్నది. అంతర్గత కుమ్ములాటలను అధిగమించవలసి ఉన్నది. అన్నిటినీ మించి కాంగ్రెస్ గెలిస్తే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరన్న నమ్మకం ఓటర్లకు కలగాలి. అప్పుడు కూడా బీజేపీ ఓటు శాతం సింగిల్ డిజిట్‌కు పరిమితమైతేనే కాంగ్రెస్ బలమైన పోటీదారుగా రంగంలో ఉంటుంది. ఈలోగా బిడ్డను కనాల్సిన తెలంగాణ కాంగ్రెస్‌కు బదులుగా చంద్రబాబు వర్గం తానే పురిటి నొప్పులు పడతానంటే ఎటువంటి ప్రయోజనమూ ఉండదు.

vardhelli1959@gmail.com

వసుంధరా రాజె (మాజీ సీఎం)

## రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఓడిపోవడానికి ఎన్ని కారణాలైనా ఉండొచ్చు. గెలవడానికి మాత్రం రాజస్థాన్‌లో గత ముప్పై ఏళ్లుగా ఒకే ఒక కారణం ఉంటోంది. ఐదేళ్లకు మించి ఎవర్నీ సీఎంగా చూడాలని రాజస్థాన్ ఓటర్లు కోరుకోవడం లేదు!

1998లో గెహ్లోత్, 2003లో నేను; తిరిగి 2008లో గెహ్లోత్, 2013లో నేను. మళ్లీ 2018లో గెహ్లోత్, ఇప్పుడీ 2023లో... ఆర్డర్‌ని బట్టి చూస్తే నేను.

"రాజస్థాన్‌లో ఇదేం సంప్రదాయం అన్నారు అమిత్‌షా 2018లో బీజేపీ ఓడిపోయినప్పుడు. ఇప్పుడు ఆయన ఆ మాట అనకపోవచ్చు. సంప్రదాయం ప్రకారం ఈసారి గెలుపు టర్న్ బీజేపీది కాబట్టి.

శనివారం బాగా పొద్దు పోయాక మోదీజీ, అమిత్ షా, నేను, నడ్డాజీ, రాజ్‌నాథ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్‌లో కూర్చున్నాం.

"రాజస్థాన్‌లో ఈసారైనా సంప్రదాయం మారాలి" అన్నారు అమిత్‌షా! ఆ మాటకు ఉలిక్కిపడ్డాన్నేను. సంప్రదాయం మారిందంటే... కాంగ్రెస్ తర్వాత బీజేపీ రావల్సింది పోయి, సంప్రదాయానికి విరుద్ధంగా మళ్లీ కాంగ్రెస్సే వస్తుంది.

నేను మోదీజీ వైపు చూశాను. ఆయన ఎవరి వైపూ చూడటం లేదు!

"ఓటర్లు వాళ్ల ఇష్టానికి తీర్పులు ఇచ్చేస్తుంటే వాళ్లను మనం ఫాలో అవుతూ ఉండటం ఏంటి?!" అన్నారు అమిత్ షా!

అప్పుడు కూడా మోదీజీ మాట్లాడలేదు. మోదీజీ మాట్లాడకుండా అమిత్‌షా ఒక్కరే మాట్లాడుతున్నారంటే, అమిత్‌షా మాట్లాడుతున్నట్లు కాదు. మోదీజీనే మాట్లాడుతున్నట్లు! అందుకేనా రాజ్‌నాథ్, నడ్డాజీ కూడా మౌనంగా ఉండిపోయారు!!

"2018లో మనం ఎందుకు ఓడిపోయామో తెలుసా వసుంధరాజీ?! సంప్రదాయం ప్రకారం కాంగ్రెస్ గెలవబట్టి మనం ఓడిపోలేదు. మనం ఓడిపోబట్టి కాంగ్రెస్ గెలిచి సంప్రదాయం నిలిచింది. అందుకే ఈసారి మనం గెలవగానే సంప్రదాయాన్ని కూలగొట్టేయాలి.." అన్నారు అమిత్‌షా.

"అర్థం కాలేదు అమిత్‌జీ.." అన్నాను.

"ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీరు ప్రజల్లోకే వెళ్లలేదని ప్రచారం చేసి 2018లో కాంగ్రెస్ గెలిచింది వసుంధరాజీ.



ఇప్పుడు బీజేపీని గెలిపించడానికి మీ దగ్గరా అలాంటి అస్త్రం ఉండాలి..." అన్నారు అమిత్‌షా.

"అస్త్రం ఉంది అమిత్ జీ! రాజ్‌పుత్‌ల దగ్గరికి వెళ్లి 'నేను మీ కూతుర్ని' అంటాను. జాట్‌ల దగ్గరికి వెళ్లి 'నేను మీ కోడల్ని' అని చెబుతాను. గుజ్జర్‌ల దగ్గరకు వెళ్లి 'మీ అమ్మాయినే కదా మా అబ్బాయి చేసుకున్నాడు. నేను మీ వియ్యపురాలిని' అని గుర్తు చేస్తాను..." అన్నాను.

ఆ మాట మోదీజీకి నచ్చినట్లు లేదు!

"మీరేం చేయబోతున్నారన్నది అస్త్రం అవదు వసుంధరాజీ, వ్యూహం అవుతుంది. కాంగ్రెస్‌ను మీరేం చేయబోతున్నారన్నది అస్త్రం అవుతుంది.." అన్నారు మోదీజీ!

నడ్డాజీ, మోదీ వైపు చూస్తూ... "మూడో లిస్ట్ కూడా ఫైనల్ అయింది మోదీజీ. అశోక్ గెహ్లోత్ మీదకు మహేంద్ర సింగ్ రాథోడ్‌ని, సచిన్ పైలట్ మీదకు అజిత్ సింగ్ మెహతాను ఎక్కుపెడుతున్నాం.." అని చెప్పారు.

"మూడో లిస్టులో అందరూ మీరు చెప్పినవాళ్లే ఉన్నారు చూశారా వసుంధరాజీ. పైగా ఎనిమిది మంది మహిళలు కూడా ఉన్నారు. అందుకే అంటున్నా... ఈసారి సంప్రదాయాన్ని మార్చేద్దామని..." అన్నారు అమిత్‌షా నవ్వుతూ!

నాకు నవ్వు రాలేదు.

సంప్రదాయం ప్రకారం బీజేపీ గెలిచినా, సంప్రదాయం ప్రకారం నన్ను సీఎంని చేయకుండా ఉండేందుకు సంప్రదాయాన్ని తప్పించబోతున్నారా! కాంగ్రెస్ సీఎం గెహ్లోత్ మీదకు మహేంద్ర సింగ్ రాథోడ్‌ని పోటీకి దించడం అందుకేనా!

సీఎంని ఓడించిన వారే సీఎం అవడం బాగుంటుంది కదా వసుంధరాజీ అని అంటారా... ఎన్నికల ఫలితాలు వెల్లడవగానే!!

గ్రహం అనుగ్రహం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం, **తిథి:** అష్టమి రా.3.17 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** పుష్యమి ఉ.11.45 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** రా.1.51 నుండి 3.34 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.54 నుండి 4.37వరకు, **అమృతఘడియలు:** లేవు. ; **రాహుకాలం:** సా.4.30 నుంచి 6.00 వరకు, **యమగండం:** ప.12.00 నుంచి 1.30 వరకు, **సూర్యోదయం:** 6.04, **సూర్యాస్తమయం:** 5.25.

## క్లుప్తంగా...

### 'డాలర్స్'లో రెండో రోజూ కొనసాగిన ఐటీ తనిఖీలు

- సంస్థ చైర్మన్ దివాకర్‌రెడ్డితో పాటు ఆడిటర్‌పైనా ప్రశ్నల వర్షం
- అనుమానాస్పద రికార్డుల సీజ్

**తిరుపతి రూరల్:** తిరుపతిలోని రియల్ ఎస్టేట్ సంస్థ డాలర్స్ గ్రూప్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారుల తనిఖీలు రెండో రోజైన శనివారం కూడా కొనసాగాయి. తిరుపతి ఐటీ శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్ సామ్రాట్ ఆధ్వర్యంలోని ఐటీ అధికారులు డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్‌రెడ్డి ఇల్లు, కార్యాలయం , బంధువుల ఇళ్లపై శుక్రవారం సాయంత్రం నుంచి సోదాలు చేస్తున్నారు. రికార్డులను పరిశీలించి అనుమానాస్పదంగా ఉన్న వాటిని సీజ్ చేశారు. తెల్లకాగితాలపై అనామతుగా ఉన్న నగదు లెక్కలపై సంస్థ చైర్మన్ దివాకర్‌రెడ్డి, ఆడిటర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఆదాయానికి అనుగుణంగా పన్నులు చెల్లించలేదని ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. దీనిపై భారీగానే జరిమానా విధించే అవకాశం ఉందని ఆదాయ పన్ను అధికారులు చెబుతున్నారు.

### నేడు విశాఖ సాగర తీరంలో నేవీ మారథాన్

**విశాఖ స్పోర్ట్స్:** వైజాగ్ నేవీ మారథాన్ విశాఖ సాగర తీరంలో ఆదివారం జరగనుంది. సూరీడు కిరణాలు శరీరాన్ని తాకుతుండగా సముద్రతీరం వెంటే ఆహ్లాదంగా 42.2 కిలోమీటర్ల మేర సాగే పరుగు ఆదివారం తెల్లవారు జామున ప్రారంభం కానుంది. 4 కేటగిరిల్లో ఈ పరుగును తూర్పు నావికా దళం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సాగర తీరంలోని కాళీమాత ఆలయం చెంత నుంచి పరుగు ప్రారంభమై తిరిగి అక్కడికే చేరుకోనుండటంతో ముగియనుంది. ఫుల్ మారథాన్ 42.2 కిలోమీటర్ల మేర నిర్వహించనుండగా హాఫ్ మారథాన్ 21.1 కిలోమీటర్ల మేర జరగనుంది. 10 కి.మీ, 5 కి.మీ మేర ఔత్సాహికుల్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుండగా ఎంట్రీలూ భారీగానే నమోదయ్యాయి. కార్యక్రమం అనంతరం వీఎంఆర్‌డీఏ ఎంజీఎం గ్రౌండ్‌లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

తెలంగాణ

### శబరిమలైకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సాక్షి, హైదరాబాద్:** అయ్యప్ప భక్తులకు శుభవార్త. శబరిమలైకి వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమంది భక్తులు అయ్యప్ప సన్నిధికి చేరుకొనేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ఆర్టీసీ సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 30 సీట్ల సామర్థ్యం ఉన్న సూపర్ లగ్జరీబస్సులకు గంటకు రూ.65 చొప్పున, 40 సీట్లు ఉన్న డీలక్స్ బస్సులకు గంటకు రూ.65 చొప్పున చార్జీ ఉంటుంది. 50 సీట్ల సామర్థ్యం ఉన్న ఎక్స్‌ప్రెస్ బస్సులకు గంటకు రూ.69 చొప్పున చార్జీ విధించనున్నారు. వెయిటింగ్ చార్జీలకు అన్నిరకాల బస్సులపై గంటకు రూ.300 చొప్పున తీసుకుంటారు. అన్ని బస్సుల్లోనూ ఇద్దరు వంటవాళ్లను ఉచితంగా అనుమతిస్తారు. 10 ఏళ్ల కంటే ఎక్కువ అనుభవం ఉన్న ఇద్దరు మణికంఠలకు కూడా ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుంది. కానీ, వంటవాళ్లకు, మణికంఠలకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించడం లేదు. ప్రయాణికుల లగేజీని పర్యవేక్షించేందుకు ఒక అటెండర్‌ను కూడా ఉచితంగా అనుమతిస్తారు.

### గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న కారు బీభత్సం

**బూర్గంపాడు:** ఎక్సైజ్ అధికారుల తనిఖీల సందర్భంగా కారులో గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లు బీభత్సం సృష్టించారు. వివరాలిలా ఉన్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు భద్రాద్రి జిల్లా బూర్గంపాడులో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో తెల్లని బస్తాలు కనిపించాయి. అందులో ఉన్న వారు కారును వేగంగా ముందుకు తీసుకెళ్లడంతో ఎక్సైజ్ అధికారులు వెంబడించారు. ఈ క్రమంలో కారు అతివేగంగా వెళుతూ మోరంపల్లి బంజర ప్రధాన కూడలి వద్ద ఓ మోటార్‌సైకిల్‌ను, ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో మోటార్‌సైకిల్‌పై ఉన్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, ఎక్సైజ్ అధికారులు కారుకు అడ్డంగా నిలబడటంతో నిందితులు ఆపారు. అందులో ఓ వ్యక్తి పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. కారులో తనిఖీ చేయగా 63.50 కిలోల గంజాయి లభించింది. తులసిరామన్, గణేశ్‌కుమార్, అసరుతిన్ అనే వ్యక్తులు కారులో గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారని, తాము వెంబడించడంతో తులసిరామన్, గణేశ్‌కుమార్ పట్టుపడగా, అసరుతిన్ పారిపోయాడని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ కరంచంద్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.16 లక్షలు ఉంటుందని చెప్పారు.

### ఎంఈడీ, ఎంపీఈడీ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్):** ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. టీఎస్ సీపీజీఈటీ–2023 చివరి విడత కౌన్సెలింగ్‌కు తేదీలను కూడా ప్రకటించారు. ఎంఈడీ, ఎంపీఈడీ, పలు పీజీ కోర్సుల్లో చివరి విడత ప్రవేశాలకు ఆదివారం నుంచి ఈనెల 8 వరకు అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని సీపీజీఈటీ–2023 కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు.

# యుద్ధనౌక సూరత్.. సిద్ధమైంది.!

## రేపు ఐఎన్‌ఎస్ సూరత్ యుద్ధ నౌక శిఖరావిష్కరణ

- ప్రాజెక్టు 15–బీలో భాగంగా తయారైన నాలుగో వార్ షిప్
- ముంబైలోని మజ్‌గావ్ డాక్ యార్డులో నిర్మాణం
- గంటకు 56 కి.మీ. వేగంతో దూసుకుపోగల సామర్థ్యం




**సాక్షి, విశాఖపట్నం:** తీర ప్రాంత రక్షణకు అగ్ర దేశాలతో పోటీగా ఆయుధ సంపత్తిని పెంచుకోవడమే లక్ష్యంగా భారత నౌకాదళం వడివడిగా అడుగులు వేస్తోంది. అరేబియా సముద్ర జలాల్లో కీలకంగా ఉంటూ క్షిపణుల్ని తీసుకెళ్లడమే కాకుండా.. మిసైల్ డెస్ట్రాయర్ సామర్థ్యంతో సరికొత్త యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ సూరత్ సిద్ధమైంది. ఈ నౌక నిర్మాణంలో కీలకమైన క్రెస్ట్ (శిఖరావిష్కరణ) కార్యక్రమాన్ని సోమవారం సూరత్‌లో నిర్వహించనున్నారు. అనంతరం తుది దశ పరిశీలనల తర్వాత భారత నౌకాదళానికి అప్పగించనున్నారు. ముంబైలో తయారైన ఈ యుద్ధ నౌక గంటకు 56 కి.మీ. వేగంతో దూసుకుపోతూ శత్రు సైన్యంలో వణుకు పుట్టించగలదు.

**ప్రాజెక్టు–15బీలో చివరి యుద్ధ నౌక..**

ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రాజెక్ట్–15బీ పేరుతో రూ. 35,800 కోట్లతో నాలుగు స్టెల్త్ గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ యుద్ధ నౌకలు తయారు చేయాలని భారత నౌకాదళం సంకల్పించింది. ఈ నౌకలకు దేశంలోని నాలుగు ప్రధాన దిక్కుల్లో ఉన్న కీలక నగరాలైన విశాఖపట్నం, మర్ముగావ్, ఇంఫాల్, సూరత్ పేర్లని పెట్టాలని నిర్ణయించారు. తొలి షిప్‌ని విశాఖపట్నం పేరుతో తయారు చేశారు. 2011 జనవరి 28న ఈ ప్రాజెక్టు ఒప్పందం జరిగింది. ఇప్పటికే ఐఎన్‌ఎస్ విశాఖపట్నం , ఐఎన్‌ఎస్ మర్ముగావ్, ఐఎన్‌ఎస్ ఇంఫాల్ యుద్ధ నౌకలు భారత నౌకాదళంలో చేరాయి. తాజాగా చివరి నౌకగా ఐఎన్‌ఎస్ సూరత్ వార్ షిప్ కూడా విధుల్లో చేరేందుకు సిద్ధమైంది. ఈ షిప్‌కు సంబంధించి 2018 జూలైలో కీల్ నిర్మించగా.. 2022 మే 17న షిప్ తయారీ పనుల్ని బ్లాక్ కన్‌స్ట్రక్షన్ మెథడాలజీ సాంకేతికతతో ముంబైలోని మజ్‌గావ్ డాక్స్ లిమిటెడ్(ఎండీఎల్) ప్రారంభించింది. ఈ నౌకకు తొలుత గుజరాత్‌లో ప్రధాన ఓడరేవు అయిన పోర్‌బందర్ పేరు పెట్టాలని నౌకాదళం భావించింది. తర్వాత.. రక్షణ మంత్రిత్వ శాఖ సిఫార్సు మేరకు ఐఎన్‌ఎస్ సూరత్‌గా నామకరణం చేశారు. ఈ 4 షిప్స్‌ని 2024 కల్లా నౌకాదళానికి అప్పగించాలని ఒప్పందం. కాగా, తుదిదశకు ఐఎన్‌ఎస్ సూరత్ పనులు చేరుకున్న తరుణంలో ముఖ్యమైన క్రెస్ట్ (యుద్ధనౌకకు సంబంధించి ప్రత్యేకమైన సంప్రదాయ చిహ్నం. క్రెస్ట్ పూర్తయితే నౌక జాతికి అంకితం చేసేందుకు సిద్ధమైనట్లే.) ఆవిష్కరణ సూరత్‌లో జరగనుంది. అనంతరం తుది దశ ట్రయల్స్ నిర్వహించి నౌకాదళానికి అప్పగించనున్నారు.

**బ్రహ్మోస్‌ను మోసుకెళ్లగల సామర్థ్యం**

విశాఖపట్నం–క్లాస్ స్టెల్త్ గైడెడ్–మిసైల్ డెస్ట్రాయర్ నౌకల్లో ఆఖరిది ఐఎన్‌ఎస్ సూరత్. విశాఖపట్నం క్లాస్ యుద్ధ నౌకలన్నీ బ్రహ్మోస్ క్షిపణుల్ని మోసుకెళ్లగల సామర్థ్యంతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించారు. శత్రువుల పాలిట సింహస్వప్నంగా చెప్పుకోదగ్గ ఐఎన్‌ఎస్ సూరత్‌ను అత్యాధునిక ఆయుధ సెన్సార్లు, అధునాతన ఫీచర్లు, పూర్తిస్థాయి ఆటోమేషన్‌తో అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ఈ యుద్ధనౌక భారత నౌకాదళ బలాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### ఐఎన్‌ఎస్ సూరత్ యుద్ధ నౌక విశేషాలు..

బరువు: 7,400 టన్నులు
పొడవు: 163 మీటర్లు
బీమ్: 17.4 మీటర్లు
డ్రాఫ్ట్: 5.4 మీటర్లు
వేగం: గంటకు 30 నాటికల్ మైళ్లు (56 కిమీ)
స్వదేశీ పరిజ్ఞానం: 80 శాతం
పరిధి: 45 రోజుల పాటు ఏకధాటిగా 8 వేల నాటికల్ మైళ్ల ప్రయాణం చేయగల సత్తా
సిబ్బంది– 50 మంది అధికారులు, 250 మంది సిబ్బంది
సెన్సార్స్, ప్రాసెసింగ్ వ్యవస్థలు– మల్టీ ఫంక్షన్ రాడార్, బ్యాండ్ ఎయిర్ సెర్చ్ రాడార్, సర్ఫేస్ సెర్చ్ రాడార్


యాంటీ సబ్‌మెరైన్ రాకెట్ లాంచర్

**ఆయుధాలు:** 32 బరాక్ ఎయిర్ క్షిపణులు, 16 బ్రహ్మోస్ యాంటీషిప్, ల్యాండ్ అటాక్ క్షిపణులు, 76 ఎంఎం సూపర్ రాపిడ్ గన్‌మౌంట్, నాలుగు ఏకే–630 తుపాకులు, 533 ఎంఎం టార్పెడో ట్యూబ్ లాంచర్స్ నాలుగు, రెండు జలాంతర్గామి వ్యతిరేక రాకెట్ లాంచర్లు

**విమానాలు:** రెండు వెస్ట్‌ల్యాండ్ సీకింగ్ విమానాలు లేదా రెండు హెచ్‌ఏఎల్ ధృవ్ విమానాలు తీసుకెళ్లగలదు

**ఏవియేషన్ ఫెసిలిటీ:** రెండు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యే సౌకర్యం ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్: డీఆర్‌డీవో శక్తి సూట్, రాడార్ ఫింగర్ ప్రింటింగ్ సిస్టమ్ ఏర్పాటు, 4 కవచ్ డెకాయ్ లాంచర్లు, 2 కౌంటర్ టార్పెడో సిస్టమ్స్.


రిమోట్ కంట్రోల్డ్ గన్

## రూ.22 లక్షల విలువైన బంగారం చోరీ

- నలుగురు యువకుల పనిగా అనుమానిస్తున్న పోలీసులు
- డీఎస్పీ ఆధ్వర్యంలో రెండు బృందాలు విస్తృత గాలింపు


చిత్తూరులోని కీర్తన గోల్డ్ లోన్ కార్యాలయం

**చిత్తూరు అర్బన్:** బంగారు ఆభరణాలను కారులోనే ఉంచి హోటల్‌లోకి వెళ్లి, తిరిగొచ్చిన వ్యక్తికి భారీ షాక్ తగిలింది. కారులో ఉన్న సుమారు రూ.22 లక్షలు విలువ చేసే 880 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. చిత్తూరు నగరంలో శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వన్‌టౌన్ సీఐ విశ్వనాథరెడ్డి కథనం మేరకు... ప్రకాశం జిల్లాకు చెందిన జాన్‌బాబు కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అసోసియేట్ వైస్ చైర్మన్‌గా, రీజనల్ మేనేజరుగా పనిచేస్తున్నాడు. ఆభరణాలను కుదువపెట్టి నగదు తీసుకున్న వాళ్ల ఆభరణాలను విజయవాడలోని తమ కార్యాలయంలో భద్రపరుస్తుంటారు. ఈక్రమంలో ఈనెల 2వ తేదీన జాన్‌బాబు విజయవాడ నుంచి సుమారు రూ.2 కోట్లు విలువ చేసే 119 ప్యాకెట్లలో ఆభరణాలు తీసుకుని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని 37 శాఖల్లో ఉన్న కీర్తన కార్యాలయాల్లో ఇచ్చేందుకు తన సొంతకారులో బయలుదేరాడు. నెల్లూరు, కావలి, చిత్తూరుల్లో డెలివరీ చేసి, అదేరోజు రాత్రి చిత్తూరు చేరుకున్నాడు. పీలేరు కార్యాలయంలో ఇవ్వాల్సిన 38 ప్యాకెట్లు, ల్యాప్‌టాప్‌ను శుక్రవారం తన కారులో ఉంచి గది ఖాళీ చేసేందుకు లాడ్జికి వెళ్లాడు. ఇంతలో ఫోన్‌రావడంతో గంటకు పైగా లాడ్జిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తరువాత వచ్చి చూడగా, కారు వెనుకవైపు అద్దాలు పగిలి ఉండటం, కారులో ఉండాల్సిన 38 ప్యాకెట్లు, ల్యాప్‌టాప్ చోరీకి గురయ్యాయని గ్రహించాడు. విషయాన్ని తన కంపెనీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే చోరీకి పాల్పడింది నలుగురు యువకులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. రైల్వేస్టేషన్ నుంచి వారు ఆటోలో వచ్చి, కారులో ఉన్న ఆభరణాల ప్యాకెట్లు, ల్యాప్‌టాప్ చోరీ చేసి, బస్సులో వేలూరు పారిపోయినట్లు సమాచారం. నిందితుల కోసం చిత్తూరు డీఎస్పీ శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో రెండు బృందాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

## ఏయూలో నాక్ బృందం పర్యటన

### ఏయూ అభివృద్ధిని వివరించిన వీసీ ప్రసాదరెడ్డి


ఏయూలో పర్యటిస్తున్న నాక్ బృందం సభ్యులు

**ఏయూక్యాంపస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) బృందం పర్యటన శనివారం ప్రారంభమైంది. ముందుగా కమిటీ సభ్యులు ఏయూ పరిపాలన భవనానికి చేరుకుని వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో సమావేశమయ్యారు. ఐదేళ్లలో యూనివర్సిటీలో జరిగిన అభివృద్ధిని వీసీ వివరించారు. అనంతరం కమిటీ సభ్యులు ఐక్యూఏసీ సెంటర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్, ఆర్ట్స్, సైన్స్, లా, ఫార్మసీ కళాశాలలకు సంబంధించిన పలు విభాగాల ప్రగతిని వారు అడిగి తెలుసుకున్నారు. నాక్ కమిటీ సందర్శన నేపథ్యంలో సాయంత్రం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏయూ సంగీత, నృత్య విభాగం ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్, రెక్టార్ ఆచార్య కె.సమత, ఐక్యూఏసీ సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

● తెలంగాణ

## హైవే పెట్రోలింగ్‌పై అవగాహన లేక ప్రాణాలు పోతున్నాయ్!

### జాతీయ రహదారులపై చెడిపోయి ఆగిపోతున్న భారీ వాహనాలు.. వాటిని తొలగించేందుకు అందుబాటులో ప్రత్యేక వ్యవస్థ

- కానీ, హెల్ప్‌లైన్‌పై ప్రజల్లో సమాచారం కరువు
- ఈలోపు వెనక నుంచి వచ్చి వాటిని ఢీకొంటున్న ఇతర వాహనాలు
- గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- ప్రతి 50–60 కి.మీ. పరిధిలో ప్రత్యేక బృందాలు అందుబాటులో
- టోయింగ్, పెట్రోలింగ్ వాహనాలు, అంబులెన్సులు సిద్ధం..
- వినియోగించుకోవాలన్న అవగాహన లేక పెరుగుతున్న ప్రమాదాలు

➤ గత శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి విజయవాడకు రాజధాని ఏసీ బస్సు బయలు దేరింది. రాత్రి 2.20కి నార్కెట్‌పల్లి సమీపంలోని ఏపీ లింగోటం వద్ద ఫ్లైఓవర్ పైకి చేరింది. అంతకు 40 నిమిషాల ముందు ఆ వంతెన దిగే సమయంలో ఓ లారీ ఇంజిన్ ఫెయిల్ అయి సెంట్రల్ మీడియన్ పక్కన నిలిచిపోయింది. ఎలక్ట్రికల్ సిస్టం పనిచేయకపోవటంతో లారీ వెనక రెడ్, బ్లింకర్ లైట్లు వెలగలేదు.. డ్రైవర్ దిగిపోయి విషయాన్ని యాజమానికి చెప్పి పక్కన కూర్చుండిపోయాడు.. ఆ సమయంలో వంతెనపై లైట్లు కూడా వెలగటం లేదు. 80 కి.మీ.వేగంతో వచ్చిన రాజధాని బస్సు ఆ లారీని బలంగా ఢీకొంది. బస్సు డ్రైవర్ అక్కడికక్కడే చనిపోగా, 8 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.



**సాక్షి, హైదరాబాద్:** జాతీయ రహదారులపై వాహనదారులకు అవగాహన లేకపోవటంతో భారీ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దానికి ఈ బస్సు ప్రమాదమే తాజా ఉదాహరణ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులను విస్తరిస్తుండటంతో రోడ్లు విశాలంగా మారుతున్నాయి. ఊళ్లుండే చోట ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వంతెనలు నిర్మిస్తున్నారు.. పట్టణాలుంటే బైపాస్ రూట్లు ఏర్పాటు చేస్తున్నారు.. దీంతో వాహనాలు వేగంగా దూసుకుపోతున్నాయి. ఏదైనా పెద్ద వాహనం హైవే మీద చెడిపోయి నిలిచిపోయిన సందర్భాల్లో మాత్రం పెను ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళ, మలుపుల వద్ద వాహనాలు నిలిచిపోయి ఉంటే, వెనక వచ్చే వాహనాలు వాటిని ఢీకొంటున్నాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు హైవే పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసినా, దానిపై అవగాహన లేకపోవటమే ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోంది.

➤ జాతీయ రహదారి హెల్ప్‌లైన్ నెంబరుకు ఫోన్ చేసి ఉంటే, సిబ్బంది వచ్చి లారీని తొలగించి ఉండేవారు. కనీసం, అక్కడ లారీ నిలిచిపోయి ఉందని తెలిసే ఏర్పాటయినా చేసి ఉండేవారు. అదే జరిగితే ఈ ప్రమాదం తప్పి ఉండేది.

**ఏంటా హెల్ప్‌లైన్ వ్యవస్థ?**

1033.. ఇది జాతీయ రహదారులపై కేంద్రం కేటాయించిన హెల్ప్‌లైన్ నెంబర్. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదం జరిగినా, ఏదైనా భారీ వాహనం నిలిచిపోయినా.. ఈ నెంబరుకు ఫోన్ చేసి సహాయాన్ని పొందొచ్చు. కానీ, దీనిపై ప్రజల్లో అవగాహనే లేకుండా పోయింది.

**ఏం సాయం అందుతుందంటే..**

➤ ప్రతి 50–60 కి.మీ.కు ఓ సహాయక బృందం అందుబాటులో ఉంటుంది. స్థానిక టోల్ బూత్ కు అనుబంధంగా ఇది వ్యవహరిస్తుంది. ఈ బృందంలో మూడు వాహనాలుంటాయి. అంబులెన్సు, పెట్రోలింగ్ వాహనం, క్రేన్ ఉండే టోయింగ్ వెహికిల్.

➤ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయగానే ఘటనా స్థలికి హైవే అంబులెన్సు, పెట్రోలింగ్ వాహనాలు చేరుకుంటాయి. గాయపడ్డవారికి ప్రాథమిక చికిత్స అందించి, అంబులెన్సులో స్థానిక ఆసుపత్రికి వెంటనే తరలిస్తారు.

➤ ఆసుపత్రికి వెళ్లేలోపు కావాల్సిన సాధారణ వైద్యాన్ని అందించే ఏర్పాటు అంబులెన్సులో ఉంటుంది.

➤ ప్రమాద స్థలిలో వాహనాల చుట్టూ బారికేడింగ్ చేస్తారు.

➤ ఏదైనా భారీ వాహనం ఫెయిలై రోడ్డుమీద ఆగిపోతే టోయింగ్ వాహనాన్ని తెచ్చి వెంటనే ఆ వాహనాన్ని రోడ్డు పక్కకు తరలిస్తారు. దీనివల్ల వేరే వాహనాలు ఆ చెడిపోయిన వాహనాన్ని ఢీకొనే ప్రమాదం తప్పుతుంది.

**హెల్ప్‌లైన్ ఎలా పనిచేస్తుంది..:** అవసరమైన వారు 1033 హెల్ప్‌లైన్‌కు (ఉచితం) ఫోన్ చేయాలి. సెంటర్ సిబ్బంది వెంటనే స్పందిస్తారు. ఆ వెంటనే ఫిర్యాదు దారు మొబైల్ ఫోన్‌కు ఓ లింక్ అందుతుంది. దానిపై క్లిక్ చేయగానే, అక్షాంశరేఖాంశాలతో సహా లొకేషన్ వివరాలు ఢిల్లీ కేంద్రానికి అందుతాయి. వాటి ఆధారంగా ఆ ప్రాంతానికి చెందిన సిబ్బందిని వారు వెంటనే అప్రమత్తం చేస్తారు. ఇవన్నీ నిమిషాల వ్యవధిలో జరుగుతాయి.

**అవగాహనే లేదు..**

➤ జాతీయ రహదారులపై నిర్ధారిత ప్రాంతాల్లో ఈ హెల్ప్‌లైన్ నెంబరును జనం గుర్తించేలా పెద్ద అంకెలను రాసిన బోర్డులను ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రతావారోత్సవాలప్పుడు రవాణాశాఖ కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. కానీ, ఇప్పటికీ ఎక్కువ మందిలో దానిపై అవగాహనే లేకుండా పోయింది. జాతీయ రహదారులపై ఏదైనా అవసరం ఏర్పడితే 1033కి ఫోన్ చేయాలన్న సమాచారం ప్రజల్లో ఉండటం లేదు. ఎక్కు వ మంది పోలీసు ఎమర్జెన్సీ (100)కే ఫోన్ చేస్తు న్నారు. 1033కి ఫోన్ చేస్తే, సమాచారం స్థానిక హైవే పెట్రోలింగ్ సిబ్బందితోపాటు లోకల్ పోలీసు స్టేషన్‌కు కూడా చేరుతుంది. మొక్కుబడి అవగాహన కార్యక్రమాలు కాకుండా, జనానికి బోధపడేలా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది.

## 7న తిరుచానూరులో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుచానూరు(చంద్రగిరి):** తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు జరుగనున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు శనివారం తెలిపారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించనున్నారు. అనంతరం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించి, ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా కుంకుమార్చన సేవ, బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు.

## గుంటూరుకు పది టన్నుల కర్నూలు ఉల్లి


కర్నూలు మార్కెట్ నుంచి గుంటూరుకు ఉల్లిని తరలిస్తున్న అధికారులు

**కర్నూలు(అగ్రికల్చర్):** ఉల్లి ధర నుంచి వినియోగదారులకు ఉపశమనం కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గుంటూరుతో పాటు తెనాలి పట్టణానికి ఉల్లిని సరఫరా చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో దాదాపు 10 టన్నులు (9,675 కిలోలు) క్వింటా రూ.3,149 ప్రకారం కొనుగోలు చేశారు. మార్కెటింగ్ శాఖ జిల్లా సహాయ సంచాలకులు నారాయణమూర్తి, కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందు రైతుల నుంచి నాణ్యమైన ఉల్లిని కొనుగోలు చేసి, ఉల్లి బస్తాలు లోడ్ చేసిన వాహనాన్ని గుంటూరుకు పంపారు. గుంటూరు, తెనాలి రైతుబజార్లలో నోలాస్, నో ప్రాఫిట్ కింద ఉల్లి అమ్మకాలు చేపట్టనున్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

### అనధికారిక లెక్కల్లో ఉన్న రూ.1.65 లక్షల స్వాధీనం


తహశీల్దార్ ఉదయ్‌సంతోష్‌ను విచారిస్తున్న ఏసీబీ అధికారులు

**రేణిగుంట (తిరుపతి జిల్లా):** రేణిగుంట తహశీల్దార్ కార్యాలయంలో శనివారం తిరుపతి ఏసీబీ డీఎస్పీ దేవ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక సోదాలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అవినీతి, అక్రమాలపై స్పందనలో ఫిర్యాదు రావడంతో తనిఖీలు చేపట్టారు. అధికారులు మొదట తహశీల్దార్ ఉదయ్‌సంతోష్ వద్దకు వెళ్లారు. కార్యాలయంలోని సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వారందరి వద్ద అనధికారికంగా ఉన్న రూ.1.65 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. పలు కార్యాలయ రికార్డులనూ తనిఖీ చేసి కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం ఏసీబీ డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ..ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్‌ఫ్రీ నంబర్ 14400కు స్పందనలో వచ్చిన ఫిర్యాదుల మేరకు సోదాలు చేసినట్లు చెప్పారు. ఇక్కడ సిబ్బంది రెవెన్యూ సమస్యలతో కార్యాలయానికి వచ్చే అర్జీదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. స్వాధీనం చేసుకున్న రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాటిని తిరిగి కార్యాలయంలో అప్పగిస్తామన్నారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. సోదాల్లో ఏసీబీ అధికారులు తమీళ్ అహ్మద్, మహమ్మద్, ఈశ్వరనాయుడు పాల్గొన్నారు.

## కోనాయిపల్లిలో కేసీఆర్ ప్రత్యేక పూజలు

తెలంగాణ

- వేంకటేశ్వరస్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు
- తర్వాత వాటిపై సంతకం చేసిన బీఆర్‌ఎస్ అధినేత
- నామినేషన్ పత్రాలు పెట్టి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి హరీశ్‌రావు

**సాక్షి, సిద్దిపేట:** బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తనకు సెంటిమెంట్ అయిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామిని శనివారం దర్శించుకున్నారు. సుమారు 12.30 గంటల సమయంలో ఆలయానికి చేరుకున్న కేసీఆర్‌కు అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తర్వాత కేసీఆర్ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వేంకటేశ్వస్వామిని దర్శించుకుని, నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత అర్చకులు సీఎంకు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. స్వామి వారి సన్నిధిలోనే గజ్వేల్, కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు చేశారు. మంత్రి హరీశ్‌రావు సైతం నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలుచేసి, వాటిపై సంతకం చేశారు. తర్వాత కేసీఆర్, హరీశ్‌రావు ఆలయం నుంచి బయటికి రాగా.. గ్రామ మహిళలు వారికి తిలకం దిద్ది, హారతి ఇచ్చారు. సుమారు 1.15 గంటల సమయంలో వారు తిరిగి ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయలుదేరారు.

## నిమ్స్‌లో కొత్త కోర్సులు

- క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీసియాలో డీఎం కోర్సులు
- కార్డియాక్ అనస్థీషియాతో పాటు సబ్ స్పెషలైజేషన్లపై ఫెలోషిప్‌లు

**లక్డీకాపూల్ (హైదరాబాద్):** నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్టు సంచాలకులు ప్రొఫెసర్ నగరి బీరప్ప వెల్లడించారు. క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీషియాలో డీఎం కోర్సులు, కార్డియాక్ అనస్థీషియాతో వివిధ సబ్ స్పెషలైజేషన్లపై ఫెలోషిప్‌లు, డీఎం కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. శనివారం అనస్థీషియాలజీ, ఇంటెన్సివ్ కేర్ విభాగం ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమమైన నోవిస్ ఇండక్షన్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంకోఅనస్థీషియా, రీజనల్ అనస్థీషియా, పెయిన్ మెడిసిన్ వంటి సబ్ స్పెషలైజేషన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయన్నారు. అడ్వాన్స్‌లపై శిక్షణ ఇచ్చేందుకు ఇతర వైద్య కళాశాలల రెసిడెంట్లు కొన్ని నెలలపాటు డిప్యుటేషన్‌పై నిమ్స్‌కు రావడాన్ని డైరెక్టర్ స్వాగతించారు. అనస్థీషియా రంగంలో రాణించాలంటే మూడు 'డి'లు (క్రమ శిక్షణ, శ్రద్ధ, అంకితభావం) అవసరమని ప్రొఫెసర్ పద్మజ పేర్కొన్నారు. కార్యక్రమంలో నిమ్స్ డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, అనస్థీషియా మాజీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ గోపీనాథ్, ప్రొఫెసర్ నిర్మల, ప్రొఫెసర్ నర్మద, డాక్టర్ శివాని, డాక్టర్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'కుక్కలకూ' ఓ కంపార్ట్‌మెంట్

**సాక్షి, హైదరాబాద్:** రైల్వే వ్యవస్థ దశ మార్చే రైళ్లుగా పేర్కొంటున్న వందేభారత్ రైళ్లను మరింత అప్‌గ్రేడ్ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తదుపరి వెర్షన్‌గా రాబోతున్న వందేభారత్ స్లీపర్ రైళ్లలో పెంపుడు జంతువుల కంపార్ట్‌మెంట్‌ను చేరుస్తుండటం విశేషం. రైలులో ప్రయాణం చేసేవారు వెంట పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్లేందుకు వీలుగా ఈ ఏర్పాటు చేస్తున్నారు. 16 కోచ్‌లతో ఉండబోయే ఈ రైలులో ప్రత్యేకంగా పెంపుడు జంతువుల కోసం కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నారు. మరో ఆరు నెలల్లో ఈ రైళ్లు పట్టాలెక్కే అవకాశం ఉంది. వాటి ఇంటీరియర్, ఎక్స్టీరియర్‌లను అధికారికంగా రైల్వే శాఖ ఇప్పటికే విడుదల చేసి ప్రజల్లో ఆసక్తి పెంచిన విషయం తెలిసిందే.

**ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని..**

దూర ప్రయాణాలు చేసే వారు ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే పెంపుడు జంతువులను కూడా వెంట తీసుకెళ్తుంటారు. పిల్లులు, కుక్కలు సహా ఇతర పెంపుడు జంతువులను రైళ్లలో తీసుకెళ్లటం ప్రస్తుతం చాలా ఇబ్బందిగా మారింది. లగేజీ కంపార్ట్‌మెంట్‌లో వాటిని తీసుకెళ్లేందుకు కొన్ని సందర్భాల్లో అనుమతిస్తున్నా.. వాటిల్లో సరైన వ్యవస్థ ఉండటం లేదు. కొన్ని చోట్ల బుకింగ్ చేసుకునేందుకు సిబ్బంది నిరాకరిస్తున్నారు. ప్రయాణికుల కోచ్‌లలో వాటిని తరలించాలంటే, వాటిల్లోని ఇతర ప్రయాణికుల నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. అందరి అంగీకారం లభించటం అసాధ్యంగా ఉంటోంది.

**జంతు ప్రేమికుల విజ్ఞప్తితో..**

ఈ నేపథ్యంలో చాలా కాలంగా జంతు ప్రేమికుల నుంచి రైల్వేకు విన్నపాలు వస్తున్నాయి. ఇంతకాలం ఆ దిశగా దృష్టి సారించని అధికారులు ఇప్పుడు వందేభారత్ స్లీపర్ రైళ్లలో అందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. లగేజీ కంపార్ట్‌మెంట్ పక్కన ప్రత్యేకంగా పెంపుడు జంతువుల కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో జంతువులను ఉంచేందుకు ప్రత్యేకంగా ర్యాక్స్ ఉంటాయి. అక్కడ వాటి పర్యవేక్షణకు ప్రత్యేకంగా సిబ్బంది కూడా ఉంటారు.

## క్లుప్తంగా...

### పేదరికమొకటే కులమన్నపుడు.. ఓబీసీనని ఎలా చెప్పకుంటారు?

**ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విసుర్లు**

**జగదల్‌పూర్:** దేశంలో పేదరికం ఒక్కటే కులమన్న ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తాను ఇతర వెనుకబడిన వర్గానికి (ఓబీసీ) చెందిన వాడినని ఎలా చెప్పుకుంటారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిలదీశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో శనివారం రాహుల్ ఎన్నికల సభలో ప్రసంగించారు. గిరిజనులను 'ఆదివాసీ'లకు బదులుగా వనవాసీలని సంబోధిస్తూ బీజేపీ వారిని అవమానిస్తోందని అన్నారు. 'బీజేపీ నాయకులు ఆదివాసీలను వనవాసీలు అనే పేరుతో పిలుస్తున్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఈ వనవాసీ పదాన్ని పరిచయం చేశాయి. ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉంది. మధ్యప్రదేశ్‌లో ఓ బీజేపీ నాయకుడు గిరిజన యువకుడిపై మూత్రం పోశాడు. దీన్ని వీడియో తీసి వైరల్ చేశారు. ఇదీ బీజేపీ ఆలోచనాధోరణి. అడవుల్లో జంతువుల్లా మిమ్మల్ని వారు చూస్తారు' అని రాహుల్ పేర్కొన్నారు. ఆదివాసీలే దేశానికి అసలు సిసలైన యజమానులు. అందుకే బీజేపీ ఈ పదాన్ని వాడదు. ఆదివాసీలని సంబోధిస్తే... మీ భూమి, నీళ్లు, అడవులను మీకు ఇచ్చేయాల్సి వస్తుందని బీజేపీ భయమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ధ్వజమెత్తారు.

### ఛత్తీస్‌గఢ్ చిన్నారికి ప్రధాని మోదీ లేఖ

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ తన చిత్రం గీసిన చిన్నారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకంగా లేఖ రాశారు. గురువారం ప్రధాని మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆకాంక్ష అనే చిన్నారి తన చిత్రం గీసి తీసుకువచ్చింది. ప్రధాని మోదీ ఆ చిన్నారిని గమనించి, వేదికపైకి పిలిపించుకున్నారు. వివరాలడిగి ఆమె ప్రతిభను మెచ్చుకున్నారు. శనివారం చిన్నారి ఆకాంక్షకు ఆయన ఒక లేఖ రాశారు. నేటి బాలికలే దేశ ఉజ్వల భవిత అని పేర్కొన్నారు. నువ్వు తీసుకువచ్చిన స్కెచ్ నాకు చాలా బాగా నచ్చింది. నాపై నువ్వు చూపిన అభిమానం, ప్రేమకు ధన్యవాదాలు. నీకు ఎల్లప్పుడూ నా ఆశీస్సులు ఉంటాయి. భవిష్యత్తులో నువ్వు విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. రాబోయే 25 ఏళ్లు మీలాంటి చిన్నారులకు ముఖ్యమైన రోజులు కానున్నాయి. ఈ కాలంలో ముఖ్యంగా దేశయువతతోపాటు మీలాంటి పుత్రికలు భారత్ కలలను నెరవేరుస్తారు. దేశ భవిష్యత్తుకు కొత్త దిశను అందిస్తారు'అని ప్రధాని ఆ లేఖలో పేర్కొన్నారు.

### అంబానీకి బెదిరింపుల కేసులో ఇద్దరి అరెస్ట్

**ముంబై:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ సంస్థ చైర్మన్ ముకేశ్ అంబానీకి బెదిరింపు మెయిళ్లు పంపిన వ్యవహారంలో తెలంగాణ, గుజరాత్‌లకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ముంబై పోలీసులు తెలిపారు. ఎనిమిది రోజుల వ్యవధిలో అంబానీకి చెందిన సంస్థకు మూడు ఈమెయిళ్లు అందాయి. రూ.20 కోట్లు ఇవ్వాలని, లేకుంటే చంపేస్తామంటూ మొదటి మెయిల్ పంపారు. తమ వద్ద మంచి షూటర్లు ఉన్నట్లు అందులో బెదిరించారు. ఆతర్వాత మరో మెయిల్‌లో రూ.200 కోట్లు ఇవ్వాలని బెదిరించారు. సోమవారం పంపిన మెయిల్‌లో రూ.400 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తామని ఉంది. వీటిపై అంబానీ భద్రతా అధికారి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇద్దరిలో ఒకరు తెలంగాణలోని వరంగల్‌కు చెందిన గణేశ్ రమేశ్ వనపర్తి(19) కాగా, మరొకరు గుజరాత్‌కు చెందిన షాదాబ్ ఖాన్(21). శనివారం గణేశ్‌ను పోలీసులు కోర్టులో హాజరుపరచగా ఈ నెల 8వ తేదీ వరకు పోలీస్ కస్టడీకి అనుమతించింది. షాదాబ్ ఖాన్ ఉన్నతవిద్యా వంతుడని పోలీసులు చెప్పారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### కొచ్చి నేవీ కేంద్రంలో హెలికాప్టర్ ప్రమాదం

**కొచ్చి/న్యూఢిల్లీ:** కొచ్చి నావికా కేంద్రంలో శనివారం జరిగిన ప్రమాదంలో నేవీకి చెందిన ఒక నావికుడు ప్రాణాలు కోల్పోయారు. ఐఎన్ఎస్ గరుడపై ట్యాక్సీ చెకింగ్ సమయంలో చేతక్ హెలికాప్టర్ అనుకోకుండా ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో లీడింగ్ ఎయిర్ మ్యాన్ యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయారని నేవీ ఒక ప్రకటనలో తెలిపింది. ఘటనపై బోర్డ్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ యోగేంద్ర సింగ్ మృతికి సంతాపం ప్రకటించారని వివరించింది. యోగేంద్ర సింగ్ స్వరాష్ట్రం మధ్యప్రదేశ్ అని తెలిపింది.

### బీజేపీ నేతను హతమార్చిన మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్‌లో ఘాతుకం**

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరో బీజేపీ నేతను హతమార్చారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తూ వస్తున్న మావోయిస్టులు గత నెల 21న రాజ్‌నంద్‌గావ్ జిల్లాలో బిర్జు తారామ్‌ను హతమార్చగా, శనివారం నారాయణ్‌పూర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు, నారాయణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రతన్ దూబేను హతమార్చారు. జిల్లాలోని కౌశల్‌నగర్ గ్రామంలోని సంత మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రతన్ దూబేను మావోయిస్టులు కాల్చి చంపారు. ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలతో అక్కడి రాజకీయ నేతలు వణికిపోతున్నారు.



అల్ షిఫా ఆస్పత్రి వద్ద మృతిచెందిన, గాయాలతో నేలపై పడి ఉన్న వారి మీదుగా రక్తమోడుతున్న బాలుడిని తీసుకెళ్తున్న ఓ వ్యక్తి

## గాజా ఆస్పత్రుల్లో ఇంధన సంక్షోభం

**46%**
గాజాలోని 35 ఆస్పత్రుల్లో 16 ఆస్పత్రులు పనిచేయడంలేదు


**130**
గాజాలో ఇంక్యుబేటర్లపై చికిత్స పొందుతున్న చిన్నారులు

**50,000**
అత్యవసర సేవలు పొందుతున్న గర్భిణులు

**183**
సగటున రోజుకు జననాలు

**1,000**
కిడ్నీ డయాలసిస్ కోసం ఎదురుచూస్తున్న వారు

**3,50,000**
హృద్రోగం, చక్కెర వ్యాధి, క్యాన్సర్ వంటి సంక్రమణేతర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవారు




# స్కూళ్లు, ఆస్పత్రులపై దాడులు

## గాజాపై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం

**ఐరాస శరణార్థి శిబిరాలపైనా బాంబులు • అల్ షిఫా ఆస్పత్రిపైన...**

- ఇప్పటికే 9,500 దాటిన మరణాలు
- అంతర్జాతీయ సమాజం హాహాకారాలు
- మానవీయ సాయాన్ని అనుమతించాలని విజ్ఞప్తి
- ససేమిరా అంటున్న ఇజ్రాయెల్
- బందీలను వదిలేదాకా దాడులాగవు: నెతన్యాహూ
- ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయి యుద్ధం: హెజ్బొల్లా

**టెల్‌అవీవ్:** గాజాలోకి ఇజ్రాయెల్ సైన్యాలు మరింతగా చొచ్చుకుపోతున్నాయి. శనివారం మరిన్ని ప్రాంతాలను హమాస్ ఉగ్రవాదుల నుంచి విముక్తం చేసినట్టు సైన్యం ప్రకటించింది. గాజాను పూర్తిగా చుట్టుముట్టినట్టు పేర్కొంది. ఈ క్రమంలో గాజాలోని అల్ షిఫా ఆస్పత్రి సమీపంలో జరిగిన బాంబు, క్షిపణి దాడుల్లో కనీసం 15 మందికి పైగా మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు. ఇది తమ పనేనని ఇజ్రాయెల్ ప్రకటించింది. అంబులెన్సుల్లో పారిపోతున్న ఉగ్రవాదులను ఏరేయడానికి దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. దాంతోపాటు జబాలియా శరణార్థి శిబిరం సమీపంలో ఓ స్కూలుపై జరిగిన క్షిపణి దాడిలో మరో 15 మంది దాకా మరణించారు. దాడులు ఉత్తర గాజాలోని ఐరాస శరణార్థి శిబిరాలకు కూడా విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇజ్రాయెల్ హెచ్చరిక మేరకు భారీ సంఖ్యలో దక్షిణాదికి వలస వెళ్లిన వారు పోగా ఇంకా 3 లక్షల మంది దాకా ఉత్తర గాజాలోనే చిక్కుబడ్డారు. వీరంతా ఐరాస శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. పోరులో ఇప్పటిదాకా మరణించిన పాలస్తీనావాసుల సంఖ్య 9,500 దాటినట్టు గాజా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు, హమాస్ చీఫ్ నివాసంపై కూడా క్షిపణి దాడి జరిగినట్టు వార్తలొస్తున్నాయి.

### సాయం... తక్షణావసరం

గాజాలోని లక్షలాది మంది పాలస్తీనియన్లకు అత్యవసరాలు కూడా అందని దుస్థితి అలాగే కొనసాగుతోంది. అతి త్వరలో లక్షలాది మంది ఆకలి చావుల బారిన పడే ప్రమాదముందని అక్కడ సహాయక చర్యల్లో నిమగ్నమైన ఐరాస తదితర అంతర్జాతీయ సంస్థల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజావాసులకు మానవీయ సాయం అందేలా చూడాలని అమెరికా, యూరప్‌తో సహా అంతర్జాతీయ సమాజమంతా ముక్త కంఠంతో ఇజ్రాయెల్‌కు విజ్ఞప్తి చేస్తున్నాయి. పరిస్థితి పూర్తిగా చేయి దాటకముందే స్పందించాలని కోరుతున్నాయి. కానీ ఇజ్రాయెల్ మాత్రం అందుకు ససేమిరా అంటోంది. కాకపోతే యుద్ధక్షేత్రంలో చిక్కుబడ్డ పౌరులు దక్షిణాదికి పారిపోయేందుకు వీలుగా శనివారం మూడు గంటలపాటు దాడుల తీవ్రతను తగ్గించింది. ఈ నేపథ్యంలో పాలస్తీనావాసులకు అత్యవసర సాయం అందేలా చూసే మార్గాంతరాలపై చర్చించేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అరబ్ దేశాల్లో పర్యటిస్తున్నారు. రోజుకు ఆరు నుంచి 12 గంటల పాటు కాల్పుల విరామ ప్రకటించి మానవీయ సాయం అందేందుకు, క్షతగాత్రులను తరలించేందుకు వీలు కల్పించాలని ఈజిప్ట్, ఖతర్ కోరుతున్నాయి. అలాగే బందీల విడుదలకు బదులుగా ఇజ్రాయెల్ చెరలో ఉన్న పాలస్తీనియన్లలో వృద్ధులు, మహిళలను వదిలేయాలని ప్రతిపాదిస్తున్నాయి. వీటిపై ఇజ్రాయెల్ ఇప్పటిదాకా స్పందించలేదు.




రొమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో జరిగిన ర్యాలీలో 'ఫ్రీ పాలస్తీనా' అనే ప్లకార్డుతో యువతి

### రోజుకు రెండే బ్రెడ్డు ముక్కలు

గాజావాసులు సగటున రోజుకు కేవలం రెండు బ్రెడ్డు ముక్కలు తిని ప్రాణాలు నిలబెట్టుకుంటున్నట్టు అక్కడ సహాయక చర్యల్లో నిమగ్నమైన ఐరాస సంస్థల డైరెక్టర్ థామస్ వైట్ వాపోయారు. అవి కూడా ఐరాస సేకరించిన పిండి నిల్వల నుంచే వారికి అందుతున్నట్టు చెప్పారు. గాజాలో ఒక్క ప్రాంతం కూడా సురక్షితమని చెప్పడానికి వీల్లేకుండా ఉందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మానవీయ చట్టాలను గౌరవిస్తూ పాలస్తీనావాసులకు సాయమందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కానీ మానవీయ సాయం నిమిత్తం దాడులకు కాస్త విరామమివ్వాలన్న అంతర్జాతీయ విజ్ఞప్తులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తోసిపుచ్చారు. తమ బందీలందరినీ హమాస్ విడిచిపెట్టేదాకా దాడులను తగ్గించేది లేదన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కూడా సమ్మతం కాదన్నారు. మరోవైపు ద్వంద్వ పౌరసత్వాలున్న 380 మందికి పైగా పాలస్తీనియన్లు శుక్రవారం ఈజిప్ట్ చేరుకున్నారు. తామిక ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయిలో యుద్ధానికి దిగినట్టేనని హెజ్బొల్లా నేత సయ్యద్‌హసన్ నస్రల్లా ప్రకటించారు.

# మళ్లీ జనం మద్దతు మాకే

- అన్ని అడ్డంకులూ కూలదోశాం: మోదీ
- పాకిస్తాన్‌కు చురకలు

**న్యూఢిల్లీ:** స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 2014 దాకా మన దేశం నానా రకాల మానసిక అడ్డంకులతో సతమతమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి నిజమైన, ఊహాత్మక, అతిశయోక్తులతో కూడిన అన్ని అడ్డంకులనూ అధిగమించాం. అద్భుతమైన, అభివృద్ధి చెందిన, ప్రగతిశీల భారతానికి తిరుగులేని రీతిలో బలమైన పునాదులు వేశాం' అని ప్రకటించారు. అందుకే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలు కూడా అన్ని అడ్డంకులనూ కూలదోసి బీజేపీకే మద్దతిస్తారని ధీమా వెలిబుచ్చారు. ఫలితాలు కూడా అన్ని అడ్డంకులనూ దాటుకుని వస్తాయన్నారు. నిజానికి కుటుంబ పాలన, ఆశ్రిత పక్షపాతమే మన దేశం పాలిట



నిజమైన అడ్డంకులుగా నిలిచాయన్నారు. వాటిని కూలదోయడంతో సామాన్యుడు సాధికారత సాధించాడని ప్రధాని చెప్పారు. శనివారం ఆయన హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమిట్‌లో మాట్లాడారు. 2047లో సమిట్ థీమ్ 'భారత్ అభివృద్ధి చెందింది: ఇప్పుడేంటి?' అని ఉండబోతోందని చమత్కరించారు. 'జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే ఆకాశం విరిగి పడుతుందనేలా కొందరు లేనిపోని భయాందోళనలు కలిగించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ చర్యతో కశ్మీర్లో ఉగ్రవాదం అంతమవుతోంది. పర్యాటకం బ్రహ్మాండంగా పెరుగుతోంది' అని మోదీ చెప్పారు. 'అప్పట్లో కశ్మీర్లో ఉగ్రదాడులు జరిగినప్పుడల్లా భారత్ అంతర్జాతీయ సమాజం మద్దతు కోసం చూసేది. కానీ, అప్పట్లో సరిహద్దుల ఆవలి నుంచి నిత్యం ఆ దాడులను ప్రేరేపించిన వారు ఇప్పుడు సాయం కోసం అంతర్జాతీయ సమాజం కేసి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయి' అంటూ పాకిస్తాన్‌కు మోదీ చురకలు వేశారు. మంచి రాజకీయాలు మంచి ఆర్థిక విధానాలు కలిసి సాగగలవని తాము రుజువు చేశామన్నారు.

# మహదేవున్నీ వదల్లేదు!

**దుర్గ్:** దుబాయ్‌కి చెందిన మహదేవ్ బెట్టింగ్ యాప్ నుంచి ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌కు ముడుపుల అంశంలో కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. సదరు యాప్‌తో తనకున్న సంబంధాలేమిటో బఘేల్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. యాప్ నిర్వాహకుల నుంచి ఆయనకు ఇప్పటిదాకా రూ.508 కోట్ల మేరకు ముడుపులు అందినట్టు ఈడీ శుక్రవారం ప్రకటించడం, అది దేశవ్యాప్తంగా కలకలం రేపడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఛత్తీస్‌గఢ్‌లో శనివారం దుర్గ్ నగరంలో బీజేపీ ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. ''దోపిడీకి ఏ ఒక్క అవకాశాన్నీ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు వదల్లేదు. చివరికి మహదేవుని పేరును కూడా వాళ్లు వదిలిపెట్టలేదు. బెట్టింగ్ కంపెనీకి చెందిన భారీ మొత్తాలను రెండు రోజుల క్రితం రాయ్‌పూర్‌లో పట్టుకున్నారు. అదంతా రాష్ట్ర పేదలు, యువత నుంచి దోచిందే. అలాంటి డబ్బుతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అందలమెక్కుతున్నారు. పట్టుబడ్డ డబ్బును సీఎం బఘేల్‌కు ఇచ్చేందుకు తీసుకెళ్తున్నట్టు చెబుతున్నారు. దుబాయ్‌లోని యాప్ నిర్వాహకులతో తమకున్న బంధమేమిటో కాంగ్రెస్ ప్రభుత్వం, బఘేల్ బయట పెట్టాలి'' అని డిమాండ్ చేశారు.

### ఉచిత రేషన్ మరో ఐదేళ్లు

దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్న ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ యోజనను మరో ఐదేళ్ల పాటు పొడిగించనున్నట్టు మోదీ ప్రకటించారు. దేశంలో అతి పెద్ద కులం పేదరికం మాత్రమేనన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌కు సుతరామూ ఇష్టముండదని ఆరోపించారు.

# నేపాల్‌ను కుదిపేసిన భూకంపం

- 157 మంది మృతి, మరో 160 మందికి గాయాలు
- వందలాదిగా నివాసాలు ధ్వంసం
- సహాయక చర్యల్లో ఆర్మీ, పోలీసులు

**కఠ్మాండు:** హిమాలయ దేశం నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన తీవ్ర భూకంపంలో 157 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 160 మందికి పైగా గాయపడ్డారు. వందలాదిగా నివాసాలు ధ్వంసమయ్యాయి. దేశ రాజధాని కఠ్మాండుకు పశ్చిమాన 500 కిలోమీటర్ల దూరంలోని జజర్‌కోట్ జిల్లాలో సంభవించిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.4గా నమోదైందని అధికారులు తెలిపారు. అనంతర ప్రకంపనలు 159 వరకు నమోదైనట్లు చెప్పారు. జాజర్‌కోట్‌తోపాటు రుకుమ్ జిల్లాపైనా భూకంప ప్రభావం చూపిందని పేర్కొన్నారు. తీవ్రతకు కఠ్మాండుతోపాటు భారత్ రాజధాని ఢిల్లీలోనూ భూమి కంపించింది. ఘటనా ప్రాంతంలో నేపాల్ సైన్యం, పోలీసు బృందాలు సహాయ కార్యక్రమాలను వేగవంతం చేశాయి. నేలమట్టమైన ఇళ్ల శిథిలాల్లో చిక్కుబడిపోయిన వారి కోసం సహాయక సిబ్బంది గాలింపు చేపట్టారు. రోడ్లు, వంతెనలు దెబ్బతినడంతో సహాయ, పునరావాస కార్యక్రమాలకు అవరోధం కలుగుతోందని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య జాజర్‌కోట్, రుకుమ్ జిల్లాల్లో కలిపి 157కి చేరుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అదేవిధంగా, క్షతగాత్రుల సంఖ్య 160 దాటిందని పేర్కొంది. మృతుల్లో జజర్‌కోట్ జిల్లా నల్గఢ్ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ సరితా సింగ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్లు దెబ్బతినడంతోపాటు



జజర్‌కోట్‌లో భూకంప బాధితుడిని హెలికాప్టర్‌లో తరలిస్తున్న భద్రతా సిబ్బంది

భూ ప్రకంపనలు కొనసాగుతుండటంతో భయభ్రాంతులకు గురైన జనం రాత్రంతా వీధుల్లోనే జాగారం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న తమ వారి కోసం జనం చిమ్మచీకట్లోనే తమవంతు ప్రయత్నాలను కొనసాగిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రధానమంత్రి పుష్పకుమార్ దహల్ 'ప్రచండ'శనివారం ఉదయం వైద్య బృందంతో భూకంప ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. సుర్‌ఖెట్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. నేపాల్ భూకంపంలో ప్రాణ, ఆస్తినష్టం సంభవించడంపై భారత ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేర నేపాల్ ప్రజలకు సాయం అందిస్తామని ప్రకటించారు. టిబెటన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ప్రాంతంలో ఉన్న నేపాల్‌కు భూకంపాల బెడద ఎక్కువగా ఉంటోంది. 2015లో నేపాల్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపంలో 9వేల మంది చనిపోగా మరో 22 వేల మందికి పైగా క్షతగాత్రులయ్యారు. 8 లక్షలకు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో నేపాల్‌లో మూడుసార్లు భూకంపం సంభవించింది.

### ఎయిరిండియా విమానాల్లో ప్రయాణాలొద్దు

**ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూ హెచ్చరిక**

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరిగే నవంబర్ 19వ తేదీన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ(ఐజీఐ) విమానాశ్రయాన్ని మూసివేయాలంటూ ఖలిస్తానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. అదే రోజు ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించే వారి ప్రాణాలు ప్రమాదంలో పడతాయని కూడా పేర్కొన్నాడు. ఈ మేరకు పన్నూ హెచ్చరికలు చేస్తున్నట్లుగా ఉన్న వీడియో ఒకటి తాజాగా బయటకు వచ్చింది. 'నవంబర్ 19వ తేదీన ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించరాదని సిక్కులను కోరుతున్నాం. ఆరోజు ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించవద్దు. లేదంటే మీ ప్రాణాలు ప్రమాదంలో పడతాయి'అని పేర్కొన్నాడు. '19న ఐజీఐ విమానాశ్రయాన్ని మూసివేయాలి, విమానాశ్రయం పేరును మార్చాలి' అని కూడా డిమాండ్ చేశాడు. ఆ రోజున వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లో జరగనున్న విషయాన్ని కూడా అతడు ప్రస్తావించడం గమనార్హం. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం నుంచి పాఠం నేర్చుకోవాలని, లేకుంటే భారత్ కూడా అదే ప్రతిచర్యను చవిచూడాల్సి ఉంటుందని ప్రధాని మోదీని హెచ్చరిస్తూ అక్టోబర్ 10న పన్నూన్ వీడియో విడుదల చేశాడు. హింసకు హింసే సమాధానం. అక్రమంగా ఆక్రమించుకుంటే పంజాబ్ నుంచి పాలస్తీనా వరకు ప్రజల సమాధానం ఇలాగే ఉంటుందని అందులో పేర్కొన్నాడు. పంజాబ్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్ర చర్యలకు ఊతమిస్తున్న పన్నూను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) గత ఏడాది ప్రకటిత నేరస్తుడిగా ప్రకటించింది. అతడిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.

### పాక్ వైమానిక కేంద్రంపై ఉగ్రదాడి

**ఇస్లామాబాద్:** పంజాబ్ ప్రావిన్స్‌లోని మియాన్‌వలి వైమానిక శిక్షణ కేంద్రంపై ఉగ్రవాదుల దాడిని విజయవంతంగా తిప్పికొట్టినట్లు సైన్యం ప్రకటించింది. దాడికి యత్నించిన మొత్తం తొమ్మిదిమందినీ మట్టుబెట్టామని తెలిపింది. శుక్రవారం ఉగ్రవాదుల దాడుల్లో 17 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన మియాన్‌వలి వైమానిక శిక్షణ కేంద్రంపైకి శనివారం వేకువజామున భారీగా ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు దాడికి యత్నించారు. అప్రమత్తమైన బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను కాల్చి చంపాయి. అనంతరం మిగతా వారిని చుట్టుముట్టి, హతమార్చాయి. శిక్షణ కేంద్రం ఆవరణలోని నిరుపయోగంగా ఉన్న మూడు విమానాలు, ఒక ఆయిల్ ట్యాంకర్ దెబ్బతిన్నట్లు ఆర్మీ తెలిపింది. దాడిలో పాల్గొన్న మొత్తం 9 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు స్పష్టం చేసింది. శిక్షణ కేంద్రంలో కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం ఏర్పడలేదని వివరించింది. సైన్యానికి జరిగిన నష్టంపై ఎటువంటి సమాచారం వెల్లడించలేదు. కాగా, ఈ ఘటనకు తామే కారణమంటూ తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ)కి అనుబంధంగా కొత్తగా ఏర్పాటైన ఉగ్ర సంస్థ తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్తాన్(టీజేపీ) మీడియా ప్రతినిధులకు పంపిన లేఖలో ప్రకటించుకుంది. అయితే, ఏకంగా సైనిక కేంద్రంపైనే ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఇదే మొదటిసారని చెబుతున్నారు. కల్లోలిత బలోచిస్తాన్ ప్రావిన్స్, ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్‌ల్లో శుక్రవారం ఉగ్రవాదుల వేర్వేరు దాడుల్లో 17 మంది సైనికులు హతమయ్యారు. బలోచిస్తాన్‌లోని గ్వాదర్ జిల్లాలో పాస్ని నుంచి ఒర్మారా వైపు వెళ్తున్న ఆర్మీ సిబ్బందితో వెళ్తున్న రెండు వాహనాలపై జరిగిన ఉగ్రదాడిలో 14 మంది చనిపోయారు. ఈ ఏడాదిలో వేర్పాటు వాదులు, ఉగ్రవాదుల దాడుల్లో ఒకే ఘటనలో పెద్ద సంఖ్యలో భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇదే. టీటీపీ, పాకిస్తాన్ ప్రభుత్వానికి మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గడువు 2022 డిసెంబర్‌తో ముగిశాక దాడులు తీవ్రతరం కావడం గమనార్హం. గ్వాదర్ ఘటనకు ముందు ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్ డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో భద్రతా సిబ్బంది లక్ష్యంగా జరిగిన పేలుళ్లలో ఒక సైనికుడు చనిపోగా మరో అయిదుగురు గాయాలపాలయ్యారు.

### కోర్టు తీర్పులను చట్టసభలు పక్కన పెట్టజాలవు

**సీజేఐ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:** కోర్టు తీర్పుల విషయంలో చట్టసభలు ఏం చేయగలవు, ఏం చేయలేవనే విషయంలో స్పష్టమైన విభజన రేఖ ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ''తీర్పులు ఏమైనా చట్టపరమైన లోపాలను ఎత్తి చూపితే వాటిని సవరించేందుకు, సరిచేసేందుకు చట్టసభలు కొత్త చట్టాలను చేయవచ్చు. అంతే తప్ప తీర్పులు తప్పనే అభిప్రాయంతో వాటిని నేరుగా, పూర్తిగా పక్కన పెట్టేయజాలవు'' అని స్పష్టం చేశారు. శనివారం ఇక్కడ హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమిట్‌లో ఆయన మాట్లాడారు. పలు అంశాలపై తీర్పులిచ్చేటప్పుడు ప్రభుత్వ విభాగాల మాదిరిగా వాటిపై సమాజం ఎలా స్పందిస్తుందని న్యాయమూర్తులు ఆలోచించరన్నారు. వారు రాజ్యాంగ నైతికతకు కట్టుబడి పని చేస్తారే తప్ప ప్రజల నైతికతకు కాదని చెప్పారు. మన దేశంలో జడ్జీలకు ఎన్నిక జరగదన్నది లోపం కాదని, మన వ్యవస్థ తాలూకు బలమని సీజేఐ అన్నారు. ''మన సుప్రీంకోర్టు ప్రజల కోర్టు. అమెరికా సుప్రీంకోర్టు ఏటా పరిష్కరించే కేసుల సంఖ్య కేవలం 80. కానీ మన సుప్రీంకోర్టు ఈ ఏడాది ఇప్పటికే ఏకంగా 72 వేల కేసులను పరిష్కరించింది. ప్రజలకు చేరువయ్యే లక్ష్యంతో సుప్రీంకోర్టు తీర్పులను భారతీయ భాషల్లోకి అనువదింపజేస్తున్నాం. అలా ఇప్పటిదాకా 31 వేల తీర్పులను అనువదించారు'' అని చెప్పారు.

సాక్షి 24|7
కర్ణాటక
KARNATAKA
ఆదివారం, 5, నవంబర్, 2023



## తిండికి తిప్పలు

శనివారం కొప్పళ సమీపంలో శనగల పొలంలో ఆహారం కోసం కొండ ముచ్చుల గాలింపు. శనగలు ఇంకా కాయకపోవడంతో ఉసూరుమన్నాయి

## న్యూస్‌రీల్

### బెంగళూరు టూరిస్టు బస్సు బోల్తా : మహిళ మృతి



బోల్తా పడిన బస్సు

దొడ్డబళ్లాపురం: ప్రాచీన నిర్మాణాలు, పుణ్యక్షేత్రాలను చూసివద్దామని బయల్దేరిన నగరవాసులు ఆపదలో చిక్కుకున్నారు. బెంగళూరు నుంచి హొరనాడు పుణ్యక్షేత్రానికి బయలుదేరిన ప్రైవేటు బస్సు లోయలో పడ్డ సంఘటన మూడిగెరె తాలూకా కొట్టిగెహార వద్ద చోటుచేసుకుంది. ప్రమాదంలో బెంగళూరు యలహంకకు చెందిన సురేఖ (45) అనే మహిళ మృతిచెందింది. తెల్లవారుజామున 4 గంటల సమయంలో బేలూరు నుండి వేగంగా వచ్చిన బస్సు మలుపులో అదుపుతప్పి రోడ్డుపక్కన లోయలో ఉన్న కాఫీ తోటలోకి పడిపోయింది. డ్రైవర్ నిద్రమత్తులో నడపడం కారణమని భావిస్తున్నారు. బస్సులోని 48 మంది ప్రయాణికుల్లో 17మంది గాయపడ్డారు. క్షతగాత్రులను మూడిగెరె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మూడిగెరె పోలీసులు కేసు నమోదు చేశారు.

### బైక్ దొంగల అరెస్టు

మైసూరు: ముగ్గురు బైక్ దొంగలను జిల్లాలోని హుణసూరు తాలూకా బిళికెరె పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి సుమారు రూ. 6 లక్షల విలువ చేసే బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సందీప్, కిరణ్, వినోద్ అనే ముగ్గురు నిందితులు మైసూరు నగరంలో వివిధ ప్రాంతాల్లో బైక్‌లను దొంగతనాలు చేస్తూ జల్సాలు చేసేవారు. బిళికెరె వద్ద త్రిబుల్ రైడింగ్‌లో వెళుతున్న వీరిని పోలీసులు ఆపి విచారించగా బైక్ దొంగలని వెలుగులోకి వచ్చింది.

**హాస్టల్ విద్యార్థులు అదృశ్యం**

మైసూరు మొరార్జీ వసతి పాఠశాల హాస్టల్ నుంచి నలుగురు విద్యార్థులు అదృశ్యమయ్యారు. హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అక్షయ్, వేణుగోపాల్, మాన్విత్, అమోఘ్ కనిపించకుండా పోయారు. ఈ నలుగురు నవంబర్ 2 రాత్రి 8 గంటలకు మిస్ అయ్యారు.

### విద్యుత్ కోతలతో అవస్థలు



సెల్ టార్చ్‌లైట్ వెలుగులో ఫిర్యాదు నమోదు

దొడ్డబళ్లాపురం: రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలతోపాటు ప్రజలే కాదు, ప్రభుత్వ కార్యాలయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో అయితే ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చేయడానికి పని లేకుండాపోతోంది. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలీని పరిస్థితి నెలకొంది. పోలీస్‌స్టేషన్లు కూడా ఇందుకు మినహాయింపు కాదు. తాజాగా శుక్రవారం రాత్రి దేవనహళ్లి తాలూకా విజయపుర పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు మొబైల్ టార్చ్‌లైట్ వెలుగులో విధులు నిర్వహించారు. ఫిర్యాదులు చేయడానికి వెళ్లిన స్థానికులు ఈ దృశ్యాలను చూసి అవాక్కయ్యారు. ఈ దృశ్యం రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సంక్షోభానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.

### వర్సిటీలో కలకలం

బనశంకరి: బెంగళూరు జ్ఞానభారతి క్యాంపస్‌లోని యూనివర్శిటీ నిలయంలో రక్తపు మరకలు, కిటికీ అద్దాలు బద్దలు కొట్టి, అక్కడే వదిలి వెళ్లిన ఎలక్ట్రిక్ స్కూటర్ కలకలం సృష్టించాయి. శుక్రవారం రాత్రి ఎవరో దుండగులు యూనివర్శిటీ ప్రధాన ద్వారం, కిటికీల అద్దాలను పగలగొట్టారు. శనివారం ఉదయం హెచ్‌ఓడి డాక్టర్ ఎం.శ్రీనివాస్ గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడ రక్తపుమరకలు ఉన్నాయి. ఇది ప్రమాదమా, ఇంకేదైనా సంఘటనా అనేది సస్పెన్స్‌గా ఉంది. జ్ఞానభారతి పోలీసులు పరిశీలించి, ఈవీ స్కూటర్‌ని తీసుకెళ్లారు.

# పార్ట్ టైం.. ఫుల్ చీటింగ్

బాగా పనిచేసి డబ్బు సంపాదించాలనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎలాంటి ఉద్యోగం, ఎవరు ఇస్తారు అనేది ముఖ్యం. ముక్కు మొహం తెలియనివారు ఒక లింక్ పంపి ఉద్యోగం అనగానే ఆబగా వారు చెప్పిన పని చేయడం, పైగా డబ్బులు కూడా డిపాజిట్ చేయడం, ఆపై అన్నీ పోయాయంటూ విలపించడం మామూలయ్యింది. సైబర్ రాజధాని బెంగళూరులో ఇటువంటి నేరాలు విజృంభించడం గమనార్హం. జనం ఆశను సైబర్ నేరగాళ్లు ఇలా సొమ్ము చేసుకుంటున్నారు. లాభాలు వస్తాయి అనగానే లక్షల రూపాయలను మోసగాళ్ల ఖాతాలోకి డిపాజిట్ అంటే చేజేతులా నష్టపోవడమే. ఆ సంగతి గ్రహించకుండా వలలో పడిపోతున్నారు.

- బెంగళూరులో జోరుగా మోసాలు
- విద్యావంతులే బాధితులు
- కోట్లాదిగా దోచేస్తున్న సైబర్ వంచకులు
- 9 నెలల్లో 3,346 కేసుల నమోదు, రూ.204 కోట్లు లూటీ







పని పేరుతో అంతులేని మోసాలు

బనశంకరి: బెంగళూరు నగరంలో పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఉద్యోగాలని నమ్మించి, ఆపై పెట్టుబడి పెట్టించుకుని లక్షలాది రూపాయలను దోచుకుంటున్న సైబర్ నేరాలు పెచ్చుమీరుతున్నాయి. ఇటీవల నగర పోలీసులు విడుదలచేసిన సైబర్ నేరాల కేసుల వివరాలను పరిశీలిస్తే ఆన్‌లైన్‌లో ఉద్యోగం, ఇంట్లో ఉంటూనే పనిచేసి సంపాదించవచ్చని మోసం చేస్తున్న కేసుల్లో బెంగళూరు మొదటిస్థానంలో ఉంది. గత 9 నెలల్లో 3,346 ఆన్‌లైన్ ఉద్యోగాల వంచన కేసులు నమోదయ్యాయి. రూ.204 కోట్లను వంచకులు దోచేశారు. మోసపోయిన వారిలో అధిక మంది విద్యావంతులు, ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారు ఆశ్చర్యకర విషయం. ఎంత చదువుకున్నా విచక్షణ లేకుండా ప్రవర్తించి నష్టపోతున్నారు.

**లైక్, షేర్ చేస్తే చాలంటూరు**

- ముందుగా టెలిగ్రామ్ లేదా వాట్సాప్‌లో మొబైల్‌కు లింక్ పంపించి ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ ఉంది. చేతినిండా డబ్బు సంపాదించవచ్చునని చెబుతారు.
- యూట్యూబ్, ఫేస్‌బుక్‌తో పాటు సోషల్ మీడియాలో పోస్టులకు రేటింగ్ ఇవ్వడం, వీడియో, ఫోటో లైక్ చేసి షేర్‌చేస్తే చాలు.. మీ ఖాతాలో డబ్బులు పడిపోతాయి అని ఆశచూపుతారు.
- ఒక లైక్‌కు రూ.50 నుంచి రూ.200 వరకు లభిస్తుందనగానే ఆశావహులు సంతోషిస్తారు. వీరి మాయలో పడిన వారికి లింక్ పంపించి పని ప్రారంభిస్తారు.
- మొదట్లో నమ్మకం కలిగించడానికి వంచకులు అకౌంట్‌లోకి చిల్లర నగదు జమచేస్తారు. కానీ దీనిని విత్‌డ్రా చేయడం కుదరదు.
- మీరు పెట్టుబడి పెడితే ఎక్కువ లాభం ఇస్తామని నగదు వసూలు చేస్తారు. కొద్దిగంటల్లో 30 శాతం కమీషన్ అని కొంత నగదు వాపస్ ఇస్తారు. ఆ డబ్బును డ్రా చేయడానికి యత్నిస్తే రాదు, దీంతో కంపెనీ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే మళ్లీ పెట్టుబడి పెడితే రెట్టింపు కమీషన్ వస్తుందని చెబుతారు.
- అలా అనేక విడతల్లో లక్షలాది రూపాయలను వసూలు చేసి చివరికి యాప్ లేదా వెబ్‌సైట్‌ను మోసగాళ్లు మాయం చేసేస్తారు. వారి ఫోన్ నంబర్లు స్విచాఫ్ అవుతాయి. ఇలాంటి కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని పోలీస్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.
- సాధారణంగా నేరగాళ్లు సులభంగా ఆకర్షించే రంగాన్ని టార్గెట్‌గా పెట్టుకుంటారు. ఇటీవల యూట్యూబ్ చానల్, వెబ్‌సైట్ తెరిచి వివిధ రంగాల వీడియో, సమాచారం, ఫోటోలను అప్‌లోడ్ చేయడం, లైక్‌లు, వ్యూస్ రాయడం, సబ్‌స్క్రైబ్, షేరింగ్ ద్వారా నగదు సంపాదించడం పేరుతో మోసాలు ట్రెండ్ అయ్యాయి.

**ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో వంచన కేసులు వివరాలు**

| | |
|---|---|
| మొత్తం కేసులు | 3,346 |
| వంచనకు గురైన నగదు | రూ.204 కోట్లు |
| సీజ్ చేసినది | రూ.73.71 కోట్లు |
| స్వాధీనం చేసుకున్నది | రూ.7.34 కోట్లు |
| బాధితులకు అప్పగించినది | రూ.7.67 కోట్లు |

**నగర సైబర్ క్రైం పీఎస్‌లలో ఇటీవల నమోదైన కేసులు, మోసపోయిన డబ్బులు**

- కృష్ణరాజపురం టీసీ.పాళ్య ప్రైవేటు కంపెనీ ఉద్యోగికి - రూ.43.16 లక్షలు
- వర్తూరు బలగెరెరోడ్డు కంప్యూటర్ ప్రొఫెసర్‌కు- రూ.30.08 లక్షలు
- మైసూరు రోడ్డు హొసగుడ్డదహళ్లి ఇంజనీర్‌కు - రూ.23.06 లక్షలు
- మారతహళ్లి కార్తీక్ నగరలో గృహిణికి - రూ.16.14 లక్షలు
- బెళ్లందూరు మెయిన్‌రోడ్డు ప్రైవేటు కంపెనీ ఉద్యోగికి - రూ.15.04 లక్షలు
- సర్జాపుర రోడ్డు ప్రైవేటు కంపెనీ ఉద్యోగికి - రూ.12.56 లక్షలు
- మల్లత్తహళ్లి బాలాజీ లేఔట్ యువకుడు - రూ.14.75 లక్షలు

## చిల్లర చేష్టలే అతని నైజం

- మాల్ కామాంధునిపై విచారణ

దొడ్డబళ్లాపురం: బెంగళూరులో లూలూ షాపింగ్ మాల్‌లో అక్టోబర్ 29న 60 ఏళ్ల వ్యక్తి ఒక యువతిని వెనుక నుంచి తాకుతూ అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన సిలికాన్‌సిటీతో పాటు దేశంలో చర్చకు దారితీసింది. ఈ వీడియో వైరల్ కాగా నెటిజన్లు అతనిపై మండిపడ్డారు. పోలీసులు విచారణ జరిపి సదరు కామాంధున్ని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అశ్వత్థనారాయణగా గుర్తించారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడు నేరుగా బెంగళూరులో ఓ కోర్టుకు వెళ్లి సరెండర్ అయ్యి వెంటనే బెయిల్ తీసుకోవడం గమనార్హం. అయితే సదరు పెద్దమనిషి వెకిలి చేష్టలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో మాగడి పోలీసులు అతడ్ని అరెస్టు చేసారు. వారాంతాల్లో మాల్స్‌కు వెళ్లి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం అతని నైజమని గుర్తించారు. నిందితున్ని విచారణ చేపట్టారు.

## టీచరే కీచకుడై..

- విద్యార్థినిపై అత్యాచారం



సాక్షి, బళ్లారి: విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దావణగెరె జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బాలికను, అదే పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. భయపడిన బాలిక ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేదు. అయితే బాలికకు అనారోగ్యం తలెత్తడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా దారుణం బయట పడింది. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో పాఠశాల విద్యార్థినులతో పాటు తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది.

## రాజధానిలో జల్లువాన



చిక్కబళ్లాపుర బీబీ రోడ్డులో వర్షం

బనశంకరి: బెంగళూరులో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండతో అల్లాడిన ప్రజలు చల్లదనంతో సేద తీరారు. బసవనగుడి, విజయనగర, రాజాజీనగర, జయనగర, కోరమంగల, హెచ్‌ఎస్‌ఆర్‌లేఔట్, జేపీ.నగర, బనశంకరి, బన్నేరుఘట్ట ప్రాంతాల్లో జల్లులతో కూడిన వర్షం పడింది. పలుచోట్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**చిక్కలో జోరువాన**

చిక్కబళ్లాపురం: శనివారం సాయంత్రం చిక్కబళ్లాపురంలో భారీ వర్షం కురిసింది. పంటలు పూర్తిగా ఎండిపోయాక వర్షం వచ్చింది, నెల కిందట కురిసి ఉంటే కొంతైనా పంట వచ్చేది అని రైతులు చెబుతున్నారు. రోజూ ఉదయం పొగమంచు ఆవరించి వర్షాలపై ఆశలు దూరమైన సమయంలో వాన పడడం ఆశ్చర్యం కలిగించింది. సాయంత్రం 5.30 గంటల నుంచి ప్రారంభమై రాత్రి వరకూ బాగానే కురిసింది.

## ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

### ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహాలు



త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం

శివాజీనగర: పట్టభద్రులు ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని బెంగళూరు నగర జిల్లా ఎన్నికలాధికారి, బీబీఎంపీ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ తెలిపారు. శనివారం నగరంలో బెంగళూరు ప్రెస్‌క్లబ్‌లో బెంగళూరు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ -2024కు సంబంధించి సామూహిక ఓటు నమోదు ప్రత్యేక అభియాన్‌ను ప్రారంభించి మాట్లాడారు. బెంగళూరు పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓటేయాలంటే ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

**నమూనా 18, నమూనా 19**

పట్టభద్రులంతా నమూనా-18, ఉపాధ్యాయ ఓటర్లైతే నమూనా-19ను భర్తీ చేసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని తెలిపారు. నవంబర్ 2020 కంటే ముందుగా దేశంలో ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా పుచ్చుకొని మార్కుల జాబితా జిరాక్స్, ఓటర్ల గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు ద్వారా, జిరాక్స్ కాపీ, 2 పాస్‌పోర్ట్ ఫొటోలు ఇవ్వాలి. ఏడీఇఒ కేంద్ర అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారి డాక్టర్ కే.హరీశ్ కుమార్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ఎన్నికల విభాగపు అసిస్టెంట్ కమిషనర్ అజయ్, స్వీప్ నోడల్ అధికారి ప్రతిభా, గెజిటెడ్ అధికారులు, నమోదు అధికారులు పాల్గొన్నారు

**ఓటర్ల నమోదును పొడిగించాలి**

పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓటర్ల నమోదు కాలావధిని విస్తరించాలని బీజేపీ రాష్ట్ర ముఖ్య ఎన్నికల కమిషనర్‌కు విన్నవించింది. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 6 వరకు నమోదుకు గడువుంది, బెంగళూరులో 50 లక్షల మంది ఓటర్లుండగా, వినాయక చవితి, దసరా పండుగల వల్ల వరుసగా సెలవులు వచ్చాయి. దీంతో ఓటర్ల నమోదు చేయించుకోలేదు. అలాగే ప్రజలు పండుగలకు ఊళ్లకు వెళ్లడంతో ఓటర్ల నమోదు కుంటుపడింది. కాబట్టి డిసెంబర్ 6 వరకు విస్తరించాలని బీజేపీ నేతలు ఈసీని విన్నవించారు.

## డీకే సీఎం అయితే మద్దతిస్తాం: కుమార

బనశంకరి: డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయితే ఇప్పుడు జేడీయస్‌లోని 19 మంది ఎమ్మెల్యేలు మద్దతు ఇస్తామని ఆ పార్టీ మాజీ సీఎం హెచ్‌డీ.కుమారస్వామి ఆఫర్ ఇచ్చారు. కాంగ్రెస్ పరిస్థితి చూస్తే ఎంతమంది సీఎం అవుతారో తెలియదని వ్యంగ్యమాడారు. శనివారం నగరంలోని పార్టీ ఆఫీసులో రాష్ట్రంలో కరువు పరిస్థితిపై సమీక్ష చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పరిస్థితి చూస్తే తాత్కాలిక ముఖ్యమంత్రి ప్రభుత్వమని పిలవవచ్చునని ఆరోపించారు. కరువు నుంచి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. సీఎం అవుతానన్న మంత్రి ప్రియాంక ఖర్గే కలబురిగి ప్రజలకు చేసింది ఏమిటి అన్నారు. గృహలక్ష్మీ పథకంలో ఎంత మందికి డబ్బు ఇచ్చారని ప్రశ్నించారు.

## గొడవలొద్దు ప్లీజ్

- మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం సిద్దు హితబోధ

బనశంకరి: నాతో పాటు మంత్రులెవరూ బహిరంగ వ్యాఖ్యలు చేయరాదని మంత్రులకు సీఎం సిద్దరామయ్య హెచ్చరించారని డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ తెలిపారు. శనివారం సదాశివనగరలో నివాసంలో డీకే విలేకరులతో మాట్లాడారు. ఎవరూ కూడా బహిరంగంగా మాట్లాడరాదన్నారు, ఇది పార్టీని ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో గురిచేస్తుందని సీఎం సూచించారని తెలిపారు. అలాగే అధికార పంపకం గురించి మాట్లాడరాదని, ఐదేళ్ల ప్రజలు మనకు అధికారం ఇచ్చారని, పథకాల అమలు గురించి దృష్టి సారించాలని చెప్పారన్నారు. లోక్‌సభ టికెట్ల రేసులో ఉన్నవారితో జాబితా రూపొందించాలని మంత్రులకు సూచించామన్నారు. మంత్రులకు లోక్‌సభ ఎన్నికలు టాస్క్ ఇచ్చామని, వారంలో నివేదిక అందించాలని తెలిపారు. సర్వే చేసి జనవరిలో అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసి ప్రచారం ప్రారంభిస్తామన్నారు.

**సీఎం ఇంటిలో అల్పాహార భేటీ**

శివాజీనగర: కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు తలోరకంగా మాట్లాడుతూ వివాదాలకు ఆజ్యం పోయడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం తమ నివాసంలో కొందరు ఎమ్మెల్యేలతో అల్పాహార భేటీ నిర్వహించారు. డీసీఎం డీకే శివకుమార్‌తో పాటుగా 14 మంది మంత్రులు కూడా పాల్గొన్నారు. వివాదాస్పద ప్రకటనలు, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక గురించి చర్చించారు. కనీసం 20 ఎంపీ సీట్లలో గెలవాలని సీఎం సూచించారు. మంత్రులు ఇప్పటినుంచే ఎంపీ ఎన్నికల కోసం పనిచేయాలన్నారు.

## చిన్నారికి ఎక్స్‌పైరీ సూదిమందు

బనశంకరి: అవధి మీరిన ఇంజెక్షన్ వల్ల రెండేళ్ల బాలుడు అనారోగ్యం పాలైన ఆరోపణలతో బెంగళూరు సంజీవిని ఆసుపత్రి పై మహాలక్ష్మీలేఔట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాలుడు యాద్వికి జ్వరం రావడంతో గత నెల 29వ తేదీన తల్లిదండ్రులు సంజీవిని ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు గ్లూకోజ్ ఎక్కించి, అందులో ఒక సూది మందుని కలిపారు. తరువాత పసికందు ఆరోగ్యంపై తలకిందులైంది. ఈ సమయంలో రచ్చ చేయవద్దని ఆసుపత్రి సిబ్బంది నగదు ఆశచూపినట్లు తండ్రి కిరణ్ మహాలక్ష్మీ లేఔట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆస్పత్రి డాక్టర్ సహన మాట్లాడుతూ చిన్నారికి ఎక్స్‌పైర్ అయిన ఇంజెక్షన్‌ను వేసింది నిజమని, ఇందుకు క్షమాపణ కోరుతున్నామని, బాధ్యులైన సిబ్బందిని తొలగించామని తెలిపారు.

## మైనర్ ముఠా రక్తదాహం

- ఇంటర్ విద్యార్థి దారుణ హత్య
- కోలారు నగరంలో కిరాతకం





హత్యకు గురైన కార్తీక్ సింగ్ (ఫైల్)

కోలారు: మైనర్ బాలున్ని మరో మైనర్ బాలుర గుంపు చిత్ర హింసలకు గురి చేసి హత్య చేసింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కోలారు నగరంలోని పీసీ కాలనీలో చోటు చేసుకుంది. సోషల్ మీడియా దుష్ప్రభావం, బాలలు, యువతలో పెరుగుతోన్న నేర ప్రవృత్తికి ఈ హత్య అద్దం పడుతోంది. కోలారు శాంతి నగర్‌కు చెందిన కార్మికుడు అరుణ్, సుశీల కుమారుడు కార్తీక్ సింగ్ (17) హత్యకు గురైన బాలుడు. వివరాలు.. కార్తీక్‌సింగ్ నగరంలోని కాలేజీలో ఫస్ట్ ఇయర్ ఇంటర్ చదువుతున్నాడు. పీసీ కాలనీకి చెందిన మరో మైనర్ బాలునికి కార్తీక్‌సింగ్‌తో గొడవలు ఉన్నాయి. నిందితుడు, అతని స్నేహితులు కార్తీక్ సింగ్‌కు పుట్టిన రోజు పార్టీ ఉందని చెప్పి తెలిపి ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలోకి పిలిపించారు. అక్కడ అతన్ని తీవ్రంగా కొట్టి చిత్రహింసలు పెట్టారు. కత్తితో గొంతు కోసి పరారయ్యారు. రక్తపుమడుగులో మృతదేహం పడి ఉన్న వీడియోలు వైరల్ అయ్యాయి.

**నిందితుని నేరాల బాట**

వేమగల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ మురుగన్ కుమారుడు దిలీప్ అలియాస్ షైన్ సూత్రధారి అని ప్రచారం సాగుతోంది. దిలీప్ గత ఫిబ్రవరి నెలలో కూడా ఒకసారి కత్తితో ఒకరిపై దాడి చేశాడు, దీనిపై కోలారు నగర పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదు కాగా, పోలీసు కొడుకే అని సర్దిచెప్పి పంపారు. ఇతడు గంజాయికి బానిసై స్నేహితులతో కలిసి దౌర్జన్యాలు చేసేవాడు. సుమారు 8 నెలల కిందట కూడా కార్తీక్ సింగ్‌ని తీవ్రంగా కొట్టి వీడియోలు తీసి వైరల్ చేశారు.

**పోలీసుల గాలింపు**

పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం ఎస్ఎన్ఆర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. హంతకులు పరారీలో ఉండి వీరిని అరెస్టు చేయడానికి పోలీసులు 3 తనిఖా బృందాలను ఏర్పాటు చేశారు. ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు.

**కఠినంగా శిక్షించాలి: కార్తీక్ తల్లి**

నా కుమారున్ని ఆ దుండగులే పిలుచుకుని వెళ్లారు. నేను కొంతసేపటికి కార్తీక్ మొబైల్‌కు ఫోన్ చేసినప్పుడు స్విచాఫ్ వచ్చింది. కార్తీక్‌ను ఎవరో కొట్టి చంపారని తరువాత మాకు తెలిసినవారు చెప్పారు. హంతకులకు కఠిన శిక్షలు విధించాలి.

## మరిది.. మారణహోమం

- వదిన, ఇద్దరు పిల్లల హత్య
- హావేరి జిల్లాలో దురాగతం
- అన్నతో ఆస్తి గొడవలే కారణం



నిందితుడు కుమారగౌడ

మహిళ, ఆమె పిల్లల మృతదేహాలు

సాక్షి, బళ్లారి: ఆస్తి కోసం సొంత అన్న భార్య, ఆమె ఇద్దరు సంతానాన్ని మారణాయుధంతో మరిదే హతమార్చాడు. శనివారం తెల్లవారుజామున హావేరి జిల్లా హానగల్ తాలూకా యళ్లూరు గ్రామానికి చెందిన కుమారగౌడ (35) తన అన్న భార్య గీతా మరిగౌడ్ర (32), ఆమె కుమారుడు అకుల్ (10), కూతురు అంకిత (8) అనే ముగ్గురిని దారుణంగా హత్య చేసి పరారయ్యాడు.

**వ్యాపారం ఇచ్చేయాలనడంతో**

వివరాలు.. నిందితుడు కుమారగౌడ. అతని అన్న హొన్నేగౌడ దుబాయిలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఉన్నాడు. సొంతూరిలో కూడా ఒక వ్యాపారం ప్రారంభించి సోదరుడు కుమారగౌడకు చూసుకోమని అప్పగించాడు. కొన్నిరోజుల కిందట హొన్నేగౌడ స్వగ్రామానికి వచ్చి.. వ్యాపారాన్ని తన భార్యకు ఇచ్చేయాలని, రికార్డులన్నీ ఆమె పేరిట బదిలీ చేయాలని తమ్మునికి చెప్పాడు. దీంతో తమ్ముడు ఆ రోజు నుంచి ఆగ్రహంతో ఉన్నాడు. ఈ విధంగా కుమారగౌడ, అన్న మధ్య కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాలు కొనసాగుతున్నాయి.

**ఇంట్లోకి చొరబడి దాడి**

స్వగ్రామంలోనే హొన్నేగౌడ భార్య, కుమారుడు, కుమార్తె జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో మగదిక్కు లేని ఆ కుటుంబంపై కుమారగౌడ పగబట్టాడు. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడి.. గీత, ఆమె పిల్లలపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. గీత ముఖం, గొంతుపై అనేకసార్లు కత్తితో పొడవడంతో ఆమె ముఖం ఛిద్రమైంది. తరువాత పిల్లలను పొడిచి చంపి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుని కోసం గాలిస్తున్నారు.

## క్లుప్తంగా

### ప్రజల ఇళ్ల ముంగిటకే కుల ధ్రువీకరణ పత్రాలు



కుల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్, అధికారులు

కంప్లి: ప్రజల ఇళ్ల ముంగిటకే రెవెన్యూ శాఖ సహకారంతో కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాలు పంపిణీ చేయనున్నట్లు హగరిబొమ్మనహళ్లి ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్ తెలిపారు. సాంకేతికంగా తాలూకాలోని తంబ్రహళ్లి గ్రామానికి వెళ్లి ప్రజలకు కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాలు అందించి మాట్లాడుతూ ప్రజల ఇళ్ల ముంగిటకే అందించడంతో ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఇది స్ఫూర్తి అవుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాల కోసం తాలూకా కార్యాలయాల చుట్టు తిరిగేవారని, అయితే దరఖాస్తులు అందించిన వెంటనే వాటిని మంజూరు చేయించి వారి ఇళ్లకు అందించామన్నారు.

### కారు, ఆటో ఢీకొని ఒకరు మృతి

కంప్లి: కొట్టూరు తాలూకాలోని కోణనహళ్లి గ్రామం వద్ద కారు, ఆటో పరస్పరం ఢీకొనడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. చిన్ననహళ్లి గ్రామానికి చెందిన గీతమ్మ(40) మృతి చెందగా, ఆమె వెంట ఉన్న మరో మహిళ పరిస్థితి గంభీరంగా ఉండగా మిగిలిన 5 మంది ప్రయాణికులు గాయాలు కాగా వెంటనే వారిని పట్టణ సముదాయ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి దావణగెరె ఆస్పత్రికి పంపించినట్లు ఎస్ఐ గీతాంజలి షిండె తెలిపారు.

### కర్మాగారం పున:ప్రారంభించరూ..



శిరస్తెదార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న కార్మికులు

కంప్లి: సండూరు తాలూకాలోని రంజిత్‌పురలో స్థాపించిన రంజిత్‌పుర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం తాత్కాలిక నిలిపివేత ఆదేశాలను రద్దు చేసి కర్మాగారం పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి చేస్తూ రణజిత్‌పుర, నరసింగపుర, ఆశానగర్, వితలాపుర క్యాంప్‌నకు చెందిన వందలాది కార్మికులు తాలూకా కార్యాలయంలో శిరస్తెదార్ కేఎం శివకుమార్‌కు, టీపీ ఈఓ హెచ్ షడాక్షరయ్యకు వినతిపత్రాలు అందించారు. కర్మాగారం మూతబడడంతో వందలాది కార్మికుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని, వెంటనే కర్మాగారం తెరిపించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

### సంస్కృతి దత్తి అవార్డు ప్రదానం



అవార్డును అందుకున్న శివరాజ్ పాటిల్

రాయచూరు రూరల్: బెంగళూరులో కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శివరాజ్ పాటిల్ సంస్కృతి దత్తి అవార్డును అందుకున్నారు. శివరాజ్ పాటిల్ ట్రస్ట్ చేసిన, చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. కెంగల్ హనుమంతయ్య పేరు మీద ఇస్తున్న అవార్డును భారతరత్న డాక్టర్ సీఎన్ఆర్ రావ్, కసాప రాష్ట్రాధ్యక్షుడు మహేష్ జోషి చేతుల మీదుగా అందుకున్నారు.

### రామఘడలో తాగునీటికి తిప్పలు



ట్యాంకర్ వద్ద బిందెల్లోకి నీటిని పట్టుకుంటున్న మహిళలు

కంప్లి: కొన్ని రోజులుగా సండూరు తాలూకాలో తాగునీటికి ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. సండూరు కొండపై ఓకుగ్రామం రామఘడలో సుమారు 50 నుంచి 60 కుటుంబాలు నివాసముంటున్నారు. ఇక్కడి నీటి కేంద్రం ఏడాదిన్నర మూలనపడింది. గనుల తవ్వకాల పరంగా రాష్ట్రానికి కోట్లాది రూపాయల ఆదాయం అందించే రామఘడలో జనం తాగునీటికి రోజుకు ఒకసారి వచ్చి వెళ్లే నీళ్ల ట్యాంకర్ కోసం ఎదురు చూసే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. నిర్ణీత సమయానికి గ్రామానికి ఒకే ఒక నీళ్ల ట్యాంకర్ వస్తుంది. ఆ ట్యాంకర్ వద్ద గ్రామస్తులు పడిగాపులు పడి వేచి చూడటం, ట్యాంకర్ రాగానే తాగునీటిని కడవల్లో నింపుకెళుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రామఘడలో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాల్సిన అవసరం ఉంది.

# ఉపాధి హామీ..భరోసా లేదేమీ?

- జిల్లాలో ఐదు లక్షల మంది దాకా కూలీ కార్మికులు
- జిల్లాలో 1.24 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు



ఉపాధి హామీ పనులతో తాలూకాలో నిర్మించిన చెక్‌డ్యాం(ఫైల్)



చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

సాక్షి,బళ్లారి: ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో వర్షాధారిత భూముల్లో సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడంతో పాటు తుంగభద్ర ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు కూడా వరి మినహా మిగిలిన పంటలు చేతికందుతాయా? లేదా? అన్న అనుమానం తలెత్తింది. ఈ నేపథ్యంలో వ్యవసాయంపై ఆధారపడి ఉపాధి పొందే వ్యవసాయ కూలీలతో పాటు చిన్న, సన్నకారు రైతులు కూడా ఉపాధి కోసం వెదుకులాడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఖరీఫ్ పూర్తిగా దెబ్బతినడంతో రబీలో తుంగభద్ర ఆయకట్టు కింద ఇప్పటికే క్రాప్ హాలిడే ప్రకటించిన తరుణంలో ఇక వ్యవసాయ పనులు దాదాపుగా లేనట్లే. వ్యవసాయ కూలీలతో పాటు పలువురు రైతు కుటుంబాలకు కూడా ఉపాధి హామీ పనులే ప్రధాన ఉపాధిగా మారనుంది.

**ఉపాధి పనుల్లో జిల్లా ఫస్ట్**

రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల్లో లక్ష్యానికి తగినట్లు పనులు చేసిన జిల్లాల్లో బళ్లారి కూడా ఒకటి. ప్రతి ఏటా ఒక్కొక్కరికి ఒక్కో జాబ్‌కార్డుదారులకు 100 రోజులు పని(ఉపాధి) కల్పించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అధికారులు, పాలకుల ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో జాబ్ కార్డు దారులు తమకు కేటాయించిన పని దినాలను పూర్తి చేసి ఉపాధి పొందారు. సాధారణంగా అయితే ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు జోరుగా సాగితే ఉపాధి హామీ పనుల కోసం అంతగా ఎదురు చూడరు. వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పనులే దిక్కుగా మారింది. జిల్లా వ్యాప్తంగా బళ్లారి, సిరుగుప్ప, సండూరు, కంప్లి తాలూకాల్లో ఐదు లక్షల మంది వరకు వ్యవసాయ కూలీ కార్మికులు ఉండగా, 1.24 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులు అందజేసినందున ప్రస్తుతం కరువు విలయతాండం చేస్తున్న నేపథ్యంలో జాబ్ కార్డుల సంఖ్య కూడా పెంచాలని కూలీలు కోరుతున్నారు.

**పనుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు**

ఉపాధి హామీ పని రోజులు కూడా పూర్తి కావడంతో కొత్తగా అమలు చేసే పనుల కోసం వ్యవసాయ కూలీలతో పాటు రైతాంగం కూడా ఎదురు చూస్తోంది. జిల్లాలో 1.80 లక్షల జాబ్ కార్డుల్లో దాదాపు ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పని దినాలు పూర్తి చేసి కొత్తగా అమలు చేసే ఉపాధి హామీ పని రోజుల కోసం ఎదురు చూస్తున్నారు. ఉపాధి హామీ పనులు దాదాపు పూర్తి కావడంతో ఆయా గ్రామాల్లో అధికారుల చుట్టూ, సంబంధిత ఉపాధి హామీ ఇన్‌చార్జ్‌లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టు కూలీలు తిరుగుతూ తమకు పని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారంటే కరువు తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో 100 గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల ద్వారా ఉపాధి పొందుతున్నారు.

**పని రోజులు 150కి పెంచాలని వేడుకోలు**

వ్యవసాయ పనులు కూడా తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ఒక్కటే మార్గమని సంగనకల్లుకు చెందిన పలువురు వ్యవసాయ కూలీలు అంటున్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు వ్యవసాయ పనులు కూడా జరుగుతాయని, రైతులు పొలాల్లో కూడా పనులు చేసేందుకు ఎంతో దోహద పడతాయని తక్షణం అమలు చేసి ఉపాధి కల్పించాలని జాబ్ కార్డుదారులు విన్నవిస్తున్నారు. కాగా, ఉపాధి హామీ పనుల ద్వారా ఒక్కో జాబ్‌కార్డు దారుకు 100 రోజులు పని దినాలు కేటాయించిన తరుణంలో కరువు పరిస్థితుల దృష్ట్యా 150 రోజుల పనులు కల్పిస్తే కరువులో కడుపు నింపుకునేందుకు వీలవుతుందని కూలీలు కోరుతుండగా, అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

### కాలువ పనులను కొనసాగించండి



అధికారులతో మాట్లాడుతున్న రైతులు

కంప్లి: విజయనగర కాలువపై 0 కిమీ నుంచి 8.60 కిమీ వరకు మిగిలిన అభివృద్ధి పనులను కొనసాగించాలని రైతాంగం డిమాండ్ చేశారు. కంప్లి కోట ప్రాంతంలోని పంపాపతి దేవస్థాన ఆవరణలో పనుల కొనసాగింపుపై నీరావరి శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పనులు చేపట్టే గడువును పొడిగించాలని రైతులు ఒత్తిడి చేశారు.

### విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గవియప్ప

హొసపేటి: తాలూకాలోని బయలువద్దిగేరి గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే హెచ్ఆర్ గవియప్ప భూమిపూజను నెరవేర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రజలు, రైతులకు విద్యుత్ సరఫరా సమస్య అరికట్టేందుకు బయలువద్దిగేరిలో 110/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జెస్కాం అధికారులు, జీపీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నదాఫ్ పింజార్ సమాజాభివృద్ధికి కృషి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీ, మంత్రి తంగడిగి, ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి తదితరులు

గంగావతి: నదాఫ్ పింజార్ సమాజంపై అధ్యయనం చేయాలని కొప్పళ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శివరాజ్ తంగడిగి పేర్కొన్నారు. ఆయన శనివారం నగరంలోని జూనియర్ కాలేజీ మైదానంలో నదాఫ పింజార్ సమాజ రాష్ట్ర సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇంతవరకు ఈ సమాజం గురించి అధ్యయనం జరగక పోవడం వల్లే వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేక పోయిందన్నారు. ఇది తన శాఖకు సంబంధించినది కావడంతో 3 నెలల్లోగా అధ్యయన కమిటీని వేసి ప్రతి జిల్లా, తాలూకాలో ఈ సమాజం వారి జనాభా, ఇతర అంశాలపై అధ్యయనం చేస్తారని తెలిపారు. ఈ సమాజానికి ప్రత్యేక మండలిని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో, సంబంధిత శాఖ మంత్రితో త్వరలో చర్చిస్తామన్నారు. ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ పింజార్ నదాఫ్ సమాజ ప్రజలకు తన సొంత కాళ్లపై నిలబడేందుకు ప్రభుత్వం ద్వారా గాని, తన సొంతంగానైనా సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి ఇక్బాల్ అన్సారి మాట్లాడుతూ ఈ సమాజానికి మండలి ఏర్పాటు కోసం వచ్చే ఏడాది బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు ముఖ్యమంత్రితో చర్చించి కృషి చేస్తానన్నారు. నదాఫ్ పింజార్ కొప్పళ జిల్లాధ్యక్షులు ఖాశింవలీ ముద్దాబలి, మాజీ ఎమ్మెల్సీ హెచ్ఆర్ శ్రీనాథ్, కుష్టిగి మాజీ ఎమ్మెల్యే అమరేగౌడ బయ్యాపుర, కనకగిరి మాజీ ఎమ్మెల్యే బసవరాజ్ దఢేసూగూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ సాధకులను సన్మానించారు.

### • నిరంతర రద్దీ



బెంగళూరులో మైసూరు రోడ్డులోని శాటిలైట్ బస్టాండు వద్ద ట్రాఫిక్ రద్దీ దృశ్యం. ఒక్కరోజే కాదు, నిత్యం ఇదే తంతు. రోడ్డు దాటడానికి కూడా అవకాశం ఉండదు

### ఇద్దరు దోపిడీ దొంగల అరెస్ట్

శివాజీనగర: నగరంలోని తూర్పు విభాగపు పరిధిలో మారణాయుధాలతో డెలివరి బాయ్‌లను బెదిరించి దోపిడీలకు పాల్పడిన ఇద్దరిని హలసూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మహమ్మద్ జబి, జునైద్ అరెస్ట్ అయిన నిందితులు. ఒంటరిగా తిరిగే డెలివరి బాయ్‌లను లక్ష్యంగా చేసుకుని వారిని అడ్డగించి మొబైళ్లు, నగదు దోచుకుని వీరు పరారయ్యేవారు. గతనెల 17న హలసూరు, రామమూర్తి నగరలో నిందితులు ఇదే విధంగా దోపిడీ చేశారు. ఒకే రోజు రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో దోపిడీ జరగడంతో ప్రత్యేక పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకున్నారు. వీరి నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ల్యాప్‌టాప్, తొమ్మిది మొబైళ్లు, ఒక స్మార్ట్‌వాచ్ స్వాధీనం చేసుకున్నారు.

### పాడితో రైతులకు అదనపు ఆదాయం

రాయచూరు రూరల్: నగర, గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువులతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బసవరాజ్ పాటిల్ అన్నారు. ఆయన శనివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఇన్‌క్లుషన్ కంపెనీ, సంజీవిని కర్ణాటక మైరాడ పథకం కింద పాడి రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. రైతులకు మూడు లీటర్ల సామర్థ్యం కలిగిన లిక్విడ్ నైట్రోజన్ టెంపరేచర్ పరికరాలను, పాల క్యాన్లను పంపిణీ చేశారు. పాడితో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. సమావేశంలో దురగప్ప, రవి, ఆంజనేయ, విజయ్, మైత్రిలున్నారు.

## భార్యపై దాడి.. గుండెపోటుతో భర్త మృతి



నిందితులు వాహిద్, మతీన్

యశవంతపుర: భార్యపై కొందరు దాడి చేయడం చూసి భర్త హఠాన్మరణం చెందిన ఘటన బెంగళూరు చంద్రలేఔట్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. గంగొండనహళ్లికి చెందిన ముదాసీర్ ఖాన్ మృతుడు. వివరాలు.. ముదాసీర్‌ఖాన్ భార్యతో వాహిద్ అనే వ్యక్తి సన్నిహితంగా ఉండేవాడు. ఇది ముదాసీర్‌కు తెలియడంతో రాజీ చేసుకున్నారు. మరోవైపు ముదాసీర్ భార్య గురించి వాహిద్ చెడుగా ప్రచారం చేయసాగాడు. ఈ నెల 2న ముదాసీర్ తన భార్యతో కలిసి వాహిద్ ఇంటికెళ్లి ఎందుకు దుష్ప్రచారం చేస్తున్నావని నిలదీశారు. దాంతో వాహిద్, అతని బంధువు మతీన్‌లు కలిసి కొడవలితో మహిళపై దాడి చేశారు. దీనిని చూసిన ముదాసీర్‌కు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి వాహిద్, మతీన్‌ని అరెస్ట్ చేశారు.

### భార్య మతం మారితే ఆ హక్కులు వర్తించవు

బనశంకరి: భార్య మతం మారి విడాకులు తీసుకుంటే భర్త నుంచి అన్ని హక్కులు కోల్పోతుందని హైకోర్టు అభిప్రాయపడింది. గృహ హింస లేకపోయినప్పటికీ భార్యకు పరిహారం మంజూరు చేయాలని నగర సెషన్స్ కోర్టు ఆదేశించడాన్ని రాజాజీనగర నివాసి హైకోర్టులో సవాల్ చేశారు. న్యాయమూర్తి జస్టిస్ రాజేంద్ర బాదామికర్ ధర్మాసనం విచారించింది. సెషన్స్‌కోర్టు ఆదేశాలను రద్దుచేసింది. ఈ కేసులో దంపతులు విడిపోయి ఉండగా, భార్య క్రైస్తవ మతంలోకి మారడంతో ఇద్దరి మధ్య వివాహ హక్కులు రద్దవుతాయని స్పష్టంచేసింది. అంతేగాక గృహహింస జరగలేదని సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను భార్య ప్రశ్నించలేదని పేర్కొంది.

## ఉప్పొంగిన గంగ



శివమొగ్గ: తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా శివమొగ్గ జిల్లాలో ఈ ఏడాది అప్పుడే తాగునీటికి కటకట ఏర్పడింది. ముఖ్యంగా జిల్లాలోని సొరబ తాలూకా కొరకూడు, తిరుమలపుర గ్రామాల్లో ప్రజలు పడుతున్న తాగునీటి అవస్థలను గుర్తించిన మంత్రి మధు బంగారప్ప బోరు బావుల తవ్వకాలకు ఆదేశించారు. ఈనేపథ్యంలో శుక్రవారం ఆయా గ్రామాల్లో బోర్లు వేయడంతో నీరు పెద్ద ఎత్తున ఉప్పొంగింది. దీంతో గ్రామస్తులు తమకు తాగునీటి సమస్య తీరినట్లేనని హర్షం వ్యక్తం చేశారు.

## ఏటీఎం కార్డు ఏమార్చి నగదు లూటీ



బాధితుడు గొల్ల నాగరాజు

రాయదుర్గం: పట్టణంలోని కణేకల్లు రోడ్డు లోనున్న స్టేట్‌బ్యాంక్ ఏటీఎంలో శనివారం ఘరానా మోసం జరిగింది. వివరాలు... గుమ్మఘట్ట మండలం పైదొడ్డి కి చెందిన గొల్ల నాగరాజు అనే రైతు డబ్బు డ్రా చేయాలని ఏటీఎం సెంటర్‌కు వెళ్లాడు. అక్కడ తచ్చాడుతున్న ఓ యువకుడు నాగరాజు అమాయకత్వాన్ని పసిగట్టి అనుసరించాడు. రైతు మిషన్‌లో కార్డు పెట్టి పిన్ నంబర్ నమోదు చేస్తుండగా వెనుక నిలబడి నంబర్ తెలుసుకున్నాడు. రైతు మినీ స్టేట్‌మెంట్ తీశాక మాటల్లో పెట్టి ఓ నకిలీ ఏటీఎం కార్డును రైతు చేతిలో పెట్టి, అతడు అసలైన కార్డును కొట్టేశాడు.

**రూ.1.14 లక్షలు డ్రా**

మోసగాడు రెండు గంటల తర్వాత ఓ బంగారం దుకాణంలో రూ.75 వేలు డ్రా చేశాడు. ఆ తర్వాత బళ్లారి తదితర ప్రాంతాల్లో రూ.20 వేలు, రూ.30 వేలు ఇలా రూ. 1,14,500 నగదు డ్రా చేశాడు. రైతు సెల్‌ఫోన్‌కు డబ్బులు విత్‌డ్రా అవుతున్నట్లు వరుసగా మెసేజ్‌లు రావడంతో భయాందోళనకు గురై తన బ్యాంకు వద్దకు చేరుకుని జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన సిబ్బంది.. ఏటీఎం కార్డు మార్పు చేసినట్లు గుర్తించారు. తరువాత స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో సీఐ లక్ష్మన్నకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల చిత్రాల ఆధారంగా నిందితుడు జరిపిన కార్యకలాపాలన్నీ పోలీసులు గుర్తించి గాలింపు చేపట్టారు.

## వార్డుల్లో పడకేసిన పారిశుధ్యం

- కాలనీల్లో పేరుకున్న చెత్తకుప్పలు



రోడ్డు పక్కన పేరుకు పోయిన చెత్తాచెదారం

శ్రీనివాసపురం: పట్టణంలోని తిలక్ రోడ్డుతో పాటు పలు వార్డుల్లో స్వచ్ఛత కరువైంది. తిలక్ రోడ్డు, ఆజాద్ రోడ్డుల్లో చెత్తను రోడ్డుపైనే వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. డ్రైనేజీల్లోను చెత్త పేరుకు పోయి మురుగు నీరు డ్రైనేజీల్లో సక్రమంగా పారకుండా రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో దోమలు పెరిగి రోగాలు ప్రబలుతాయని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 4, 12వ వార్డుల్లో స్వచ్ఛత పూర్తిగా కరువైంది. రోజురోజుకు దోమల బెడద అధికం అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టడంలో పురసభ అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో చెత్తను తీయకపోతే, డ్రైనేజీలను శుభ్రం చేయకుంటే తీవ్ర స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## కోలారు వార్తలు...

## ఇంటింటికీ కొళాయి పనులకు శ్రీకారం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

శ్రీనివాసపురం: గ్రామాల్లో చెట్లను పెంచి శుభ్రతను కాపాడుకోవాలని ఎమ్మెల్యే జీకే వెంకటశివారెడ్డి తెలిపారు. శనివారం హొగళగెరెలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఇచ్చే పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం రక్షిత తాగునీటి యూనిట్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రతి వ్యక్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఈ నారాయణస్వామి, జేఈ సంతోష్, పీడీఓ మంగళాంబ పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై జీవితశైలి ప్రభావం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కోలారు: మన జీవితశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని జీవసంజీవిని న్యాచురల్ లైఫ్ సంస్థాపకుడు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. శనివారం స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని స్కౌట్స్ భవనంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. నేటి పిల్లల ఉత్తమ భవిష్యత్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల జీవితశైలి కూడా మహత్తర పాత్ర పోషిస్తుందన్నారు. స్కౌట్స్ జిల్లా కమిషనర్ కేవీ శంకరప్ప మాట్లాడుతూ స్కౌట్స్ సంస్థ సమాజంలో మార్పులు తేవడానికి బాల్యావస్థ నుంచే ప్రయత్నిస్తుందన్నారు. జిల్లా కమిషనర్ కెఆర్ సురేష్, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, స్కౌట్స్ బాబు పాల్గొన్నారు.

### బైక్ నుంచి కిందపడి కానిస్టేబుల్ మృతి

కేజీఎఫ్: బైక్ నుంచి పడి కానిస్టేబుల్ మరణించిన ఘటన నగరంలో జరిగింది. డీఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ చిరంజీవి(37) విధులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా మారికుప్పం వద్ద బ్యారికేడ్‌కు బైక్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కానిస్టేబుల్ మృతితో స్వగ్రామం దోణిమడుగులో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై ఉరిగాం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### భర్త చేతిలో భార్య హత్య

యశవంతపుర: దక్షిణ కన్నడ జిల్లా బెళ్తంగడి తాలూకాలో మహిళ మృతదేహం బావిలో బయట పడింది. బెళాలు గ్రామం జ్యోతినగరలో వివాహిత శశికళ శవం తేలింది. భర్త అక్రమ సంబంధం మోజులో.. భార్యను భర్తే హత్య చేసి శవాన్ని బావిలో పడేసినట్లు వెలుగులోకి వచ్చింది. బెళ్తంగడి పోలీసులు భర్త సుధాకర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. తానే హత్య చేసినట్లు అతడు అంగీకరించాడు.

### రోజు విడిచి రోజు నీరందించండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి

రాయచూరు రూరల్: నగరవాసులకు రోజు విడిచి రోజు నీరందించాలని మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో తుంగభద్ర, కృష్ణా నదుల్లో నీరున్నా నగరానికి నీరు అందించకుండా మూడు రోజులకు ఒకసారి నీరందిస్తామన్న ఆదేశాలను ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో తాను నగరసభ అధ్యక్షుడిగా పని చేసినప్పుడు రోజు నీటిని పంపింగ్ చేసి ప్రజలకు నీరందించేవారమన్నారు. అలాంటిది నేడు నగరసభ అధికారులు నగరానికి మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేపట్టడాన్ని ఖండించారు.


### రుణాల లబ్ధి పొందండి



రుణ మంజూరు పత్రాలను అందిస్తున్న దృశ్యం

కోలారు: మహిళలు సహకార బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి బ్యాంకుతో సహకరించాలని డీసీసీ బ్యాంకు డైరెక్టర్ కె.వి.దయానంద్ తెలిపారు. ఆయన శనివారం తాలూకాలోని కడగట్టూరు పట్టు ఉత్పత్తిదారుల, సేవా సహకార సంఘం, స్త్రీశక్తి సంఘాల ప్రతినిధులకు యశస్విని నమోదు పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కడగట్టూరు సహకార సంఘం ద్వారా మహిళా సంఘాలకు, రైతులకు రూ.30 కోట్ల రుణాలను అందించారన్నారు. రుణాలు తీసుకున్నవారు సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. సంఘం స్వంత పెట్టుబడితో రూ.2 కోట్ల మేర రుణాలు అందించిందన్నారు. అనంతరం యశస్విని ఏటీఎం కార్డులను అందించారు. ఉపాధ్యక్షుడు డేవిడ్, డైరెక్టర్ వెంకటేష్, రాజణ్ణ, మంజునాథ్, సుబ్రమణి, తదితరులు పాల్గొన్నారు.

### 1979 చిత్రం షూటింగ్ ప్రారంభం



షూటింగ్‌ను ప్రారంభించిన దృశ్యం

కోలారు: మనం మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 1979 అనే చలనచిత్రం షూటింగ్‌ను శనివారం నగరంలోని నచికేత నిలయంలో ప్రారంభించారు. ప్రముఖ సాహితీవేత్త కోటిగానహళ్లి రామయ్య కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్రలో చెప్పని కథను ఈ సినిమా ద్వారా చెబుతుండడం సంతోషకరమని చిత్ర నిర్మాణ బృందానికి అభినందనలు తెలిపారు. యువ డైరెక్టర్, నటుడు మహేష్ క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సహకార సంఘం అధ్యక్షుడు కేఎస్ గణేష్, గాయకుడు గొల్లహళ్లి శివప్రసాద్, చిత్ర నిర్మాత బీఎం శ్రీనివాస్, సహ నిర్మాత శ్రీనివాస్, చిత్ర నటీనటులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### స్వచ్ఛతా కార్యక్రమం



స్వచ్ఛ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది

తుమకూరు: ఇక్కడి తాలూకా పంచాయతీ పరిధిలో స్వచ్ఛ తుమకూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.ప్రభు ఆదేశాల మేరకు తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారి హర్షకుమార్ నేతృత్వంలో శ్రమదానం ద్వారా నగరం శివార్లలోని యల్లాపుర నుంచి తాలూకా సరిహద్దు బెళధర గేట్ వరకు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.

### జికా వైరస్ భయం వద్దు

శివమొగ్గ: జికా వైరస్‌పై ఎలాంటి భయం వద్దని, జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని జిల్లా అధికారి డాక్టర్ సెల్వమణి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ...జ్వరం, తలనొప్పి, కళ్లు ఎర్రబడడం, శరీరంపై దద్దుర్లు, కీళ్లు, ఎముకల నొప్పులు తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని చెప్పారు. చికున్ గున్యా, డెంగీ వ్యాధులను ప్రబలించే ఈడిస్ జాతి దోమలే జికా వైరస్‌ను కూడా వ్యాప్తి చేస్తాయన్నారు.

### క్రషర్ వద్దని ఆందోళన



ధర్నా చేస్తున్న దృశ్యం

తుమకూరు: తాలూకాలోని ఊర్డిగెరె హోబళి మాచనహళ్లి గ్రామ సర్వే నంబర్ 34లో కొత్తగా ఏర్పాటు కానున్న జెల్లి క్రషర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని మాచనహళ్లి, చుట్టుపక్కల గ్రామస్తులు శనివారం ఆందోళన చేశారు. శనివారం జిల్లాధికారి కార్యాలయం ఎదుట గుమిగూడిన ఆందోళనకారులు కొంత సమయం నినాదాలు చేసి ఆ తర్వాత క్రషర్ అనుమతులను రద్దు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. క్రషర్ నిర్వహించే ప్రాంతంలో జనావాసాలు ఉన్నందున ఈ నిర్ణయం సరికాదన్నారు.

### ఉచిత విద్యుత్ రద్దు చేయడం అన్యాయం

గౌరిబిదనూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను రద్దు చేయడం దారుణమని ప్రజా సంఘర్ష సమితి జిల్లా సంచాలకుడు, రైతుసంఘం నాయకుడు ఆర్ఎస్ రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో కేవలం రూ. 24 వేలు మాత్రం తీసుకొని ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లను సైతం ప్రభుత్వమే వేయిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఈ రెంటినీ ప్రభుత్వం రద్దు చేయడం తగదని అన్నారు. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రైతులు తమ బోరు బావులకు కరెంటు సరఫరా కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### దొంగ అరెస్టు



అరెస్టయిన కార్తీక్

కృష్ణరాజపురం: బెంగళూరులోని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న దొంగను పోలీసులు అరెస్టు చేశారు. కార్తీక్ అనే నిందితుడిని గోవిందరాజనగర పోలీసులు అరెస్టు చేశారు. 100కు పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్న ఎస్కేప్ కార్తీక్ గత ఏడాది నవంబర్‌లో హెణ్ణూరు పోలీసులు అరెస్టు చేశారు. ఇతడిపై హెణ్ణూరు, గోవిందరాజనగర, కొత్తనూరు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. అరెస్టు అయిన కార్తీక్‌ను గోవిందరాజనగర పోలీసులు విచారించారు. చోరీ సొత్తును తాకట్టు పెట్టి విలాస జీవితానికి కార్తీక్ అలవాటు పడ్డాడు. గోవాలో క్యాసినోలో బెట్టింగ్‌లు పెడుతూ జీవితం గడిపేవాడు. గోవాకు వెళుతున్న సమయంలో పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

### దొడ్డ పోలీసుల గుడ్ మార్నింగ్ బీట్



బీట్‌లో భాగంగా మహిళలతో మాట్లాడుతున్న సీఐ అమరేశ్‌గౌడ

దొడ్డబళ్లాపురం: దొడ్డ పట్టణ సీఐ అమరేశ్‌గౌడ గుడ్‌మార్నింగ్ బీట్ పేరుతో నిత్యం ఉదయం ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారు. పట్టణంలో నేరాల నియంత్రణతో పాటు పోలీసుల పట్ల ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు సీఐ అమరేశ్‌గౌడ తెలిపారు. రోజూ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకూ వాకింగ్ చేసే ప్రాంతాలు, మార్కెట్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజల సమస్యల గురించి తెలుసుకుంటామని చెప్పారు.

# నల్ల తీరం.. తిలమతి

- కార్వార వద్ద అరుదైన బీచ్
- అబ్బురపరిచే నల్ల ఇసుక
- ప్రశాంతతకు మారుపేరు

బనశంకరి: కన్నడనాట ప్రాకృతిక సౌందర్యానికి, పురాతన కట్టడాలు, దేవస్థానాలకు లోటులేదు. మరోవైపు అందమైన సముద్ర తీరాలకు అనేకం కనువిందు చేస్తుంటాయి. అయితే నల్ల ఇసుక బీచ్ గురించి విన్నారా. ఉత్తర కన్నడ జిల్లాలో కార్వారలోని తిలమతి తీరం నల్లగా కనిపిస్తుంది. ఇక్కడ ఇసుక నల్ల నువ్వులులాగా కనిపిస్తుంది. అందుకే ఈ బీచ్ తిలమతి అని పేరుపెట్టారు. సంస్కృతంలో తిల అంటే నువ్వులు. కొంకణిలో మతి అంటే ఇసుక. అలా రెండు పదాలను కలిపి ఈ పేరు వచ్చింది.

**కార్వార నుంచి 13 కి.మీ.లు**

ఈ సుందరమైన, ప్రశాంతతకు నిలయమైన నల్ల ఇసుక బీచ్.. కార్వార బస్టాండు నుంచి 13 కిలోమీటర్లు, మజలి బస్టాప్ నుంచి 2.5 కిలోమీటర్లు దూరంలో ఉంది. ఇక గోవాలోని పోలెం బీచ్ నుండి మూడు కిలోమీటర్లు కంటే తక్కువ దూరంలో ఉంది. కార్వార్‌లోని మజలి నుంచి సముద్రతీరానికి చేరుకోవాలంటే చిన్నపాటి ట్రెక్కింగ్ చేయాలి. టిలమతి ఎక్కువ రద్దీగా ఏమీ ఉండదు. సాయంత్రం సమయంలో ఆనందించడానికి ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఇక్కడ నుంచి అరేబియా సముద్రపు దృశ్యం అనుభూతి చెందాల్సిందే. బీచ్ అందాలను వీక్షించడానికి ఉత్తమ సమయాలు సూర్యోదయ, సూర్యాస్తమయాలు.



సముద్రం ఒడ్డున పచ్చటి అందాలు



నల్ల ఇసుకతో కూడిన తిలమతి బీచ్

**ఎలా ఏర్పడింది?**

తిలమతి తీరంలో నల్లని బసాల్టిక్ రాళ్లు అనేకం కనిపిస్తాయి. వేలాది ఏళ్లుగా బసాల్టిక్ రాళ్లు, సముద్ర అలల రాపిడి కారణంగా నల్ల ఇసుక ఏర్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే ఇక్కడే అరేబియా సముద్రంలో కలిసే కాళీ నది నుంచి కూడా నల్ల ఇసుకను తిలమతి తీరానికి వస్తుంది.

**టర్టిల్స్ జన్మస్థలం**

తిలమతి సెలవులు గడిపేందుకు సుందరమైన ప్రదేశం. కొండల మధ్య నగరానికి దూరంగా ఉన్న ఈ ప్రదేశం కుటుంబసభ్యులతో కొంతసమయం గడపడానికి అనువైనది. రాత్రిపూట బసచేసి నక్షత్రాలను చూసి ఆనందించాలనుకుంటే ఇక్కడ నైట్‌క్యాంపింగ్ చేయవచ్చు. ఏడాదిలో కొన్ని సీజన్లలో అతి పెద్ద సముద్ర తాబేళ్లు తీరానికి వచ్చి గుడ్లు పెట్టి వెళ్లిపోతాయి. గుడ్ల పొదిగి చిన్న చిన్న టర్టిళ్లు మళ్లీ సముద్రంలోకి వెళ్లిపోతాయి. ఆ సమయంలో వన్యప్రాణి సంరక్షకులు, పర్యాటకులతో ఎంతో సందడిగా ఉంటుంది. కాగా, దేశంలో నల్ల బీచ్‌లు చాలా తక్కువగా ఉండగా, అందులో తిలమతి ఒకటి.



దేశంలో ఎక్కడ లేని విధంగా నల్లటి ఇసుక తిన్నెలు



తిల్మతి తీరంలో నల్లని బసాల్టిక్ రాళ్లు



తిలమతిబీచ్ ఒడ్డున తాబేళ్లు విహరిస్తున్న దృశ్యం

## పట్టుబడ్డ అడవి ఏనుగు

మైసూరు: మైసూరు జిల్లా హెచ్‌డీ కోటె తాలూకా పరిధిలోని నాగరహోళె సొళ్లేపుర వద్ద 55 ఏళ్ల మగ ఏనుగును పట్టి బంధించారు. హుణసూరు తాలూకాలో తరచూ అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు పంట పొలాల్లోకి జొరబడి నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు ఏనుగు బంధించాలని అటవీ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో అటవీ సిబ్బంది ఏనుగును అన్వేషించి హెచ్‌డీ కోటె తాలూకా పరిధిలోని నాగరహోళె సొళ్లేపుర వద్ద బంధించారు.

**మళ్లీ పులిదాడి**

జిల్లాలోని నంజనగూడు తాలూకా మహదేవనగర గ్రామంలో రెండు రోజుల క్రితం ఒక మూగ జీవిని చంపి రైతుపై దాడి చేసిన పులి మరోసారి విరుచుకుపడింది. ఈ పులి కోసం అధికారులు అన్వేషణ సాగిస్తున్న తరుణంలో మరోసారి మేకపై దాడి చేసి పులి పారిపోయింది. మహదేవనగర గ్రామంలోని చుట్టుపక్కల ఏడుకిలోమీటర్ల పరిధిలో కూంబింగ్ చేస్తున్నారు. ఆర్ఎఫ్‌వో నారాయణరావు, ఏసీఎఫ్ పరమేశ్ నేతృత్వంలో 30 మంది సిబ్బంది ఆ పులి కోసం గాలిస్తున్నారు.

## పాఠశాలలో తోలు బొమ్మలాట

తుమకూరు: కన్నడ రాజ్యోత్సవంలో భాగంగా క్లారెన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో తోలు బొమ్మలాట ప్రదర్శించారు. విద్యార్థులకు ఇలాంటి భారతీయ కళలను పరిచయం చేసే ఉద్దేశంతో స్కూల్‌లో బొమ్మలాటను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఎస్ఎస్ భారతాంబ తెలిపారు. పాఠశాలలో శనివారం కన్నడ రాజ్యోత్సవం నిర్వహించారు.

## మైసూరు ఫొటోగ్రాఫర్‌కు అవార్డు



బహుమతి సాధించిన ఫొటో



మధుసూదన్

మైసూరు: అటవీ శాఖ బెంగళూరు ఆధ్వర్యంలో వన్యజీవి వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలో మైసూరుకు చెందిన వన్యజీవి ఫొటోగ్రాఫర్ ఎస్ఆర్ మధుసూదన్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ పోటీలో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 478 మంది పోటీ పడ్డారు. 1,516 ఫొటోలు పోటీలో నిలిచాయి. వీటిలో మధుసూదన్ తీసిన కృష్ణ జింక ఫొటోకు రెండో స్థానం దక్కింది.

## ఇద్దరికి రూ.29 లక్షలు టోపీ

హోసూరు: పార్ట్ టైం ఉద్యోగంతో అధిక రాబడి పేరుతో ప్రైవేట్ కంపెనీ ఉద్యోగుల వద్ద రూ. 29.50 లక్షలు మోసగించిన నిందితుల కోసం క్రిష్ణగిరి సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు గాలిస్తున్నారు. వివరాలు హోసూరు రాయకోట రోడ్డు ప్రాంతానికి చెందిన దేవి (26). బెంగళూరులోని ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. గత నెల 15వ తేదీన ఆమె సెల్‌ఫోన్‌కు ఓ మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లో పార్ట్ టైం ఉద్యోగంతో గూగుల్ మ్యాప్ రేటింగ్ ఇస్తూ అధిక లాభం సంపాదించవచ్చునని, పెట్టుబడిగా రూ. 15 లక్షలు జమ చేయవలసి ఉంటుందని చెప్పారు. వారి మాటలు నమ్మిన దేవి రూ. 15 లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేసింది. తరువాత మోసగాళ్ల ఫోన్లు స్విచాఫ్ అని రావడంతో మోసపోయినట్లు గ్రహించి ఆమె క్రిష్ణగిరి క్రైం బ్రాంచ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోసూరుకు చెందిన ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి విజయ్ కుమార్ (22) ఫోన్‌కు గత నెల 28న ఇలాగే ఇంట్లోనే ఉంటూ సంపాదించవచ్చని మెసేజ్ వచ్చింది. అతడు వారు సూచించినట్లు రూ. 14.50 లక్షలను వారందజేసిన బ్యాంకు ఖాతాలో జమ చేశాడు. వంచకుల ఫోన్ స్విచాఫ్ అని రావడంతో బాధితుడు క్రిష్ణగిరి సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

తుమకూరు: మహిళలకు చట్టంపై అవగాహన కచ్చితంగా ఉండాలని జిల్లా న్యాయ సేవల ప్రాధికార సభ్య కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి నూరున్నిసా తెలిపారు. లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమని, పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అభిలషించారు. తుమకూరు తాలూకా భీవసంద్ర గణపతి కల్యాణమంటపంలో శ్రీక్షేత్రం ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన, బీసీ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళ జ్ఞాన వికాస కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి స్వతంత్రంగా బతకాలని, ఒకరిపై ఆధారపడకూడదని, ఇందుకోసం మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు వారికి అనుకూలంగా కొన్ని చట్టాలు చేశాయని గుర్తు చేశారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం**

ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అంతరసనహళ్లి పారిశ్రామిక ప్రాంతంలో ఫిట్‌వెల్ ఎంప్లాయిస్ యూనియన్ ఘనంగా నిర్వహించింది. ఫిట్‌వెల్ కర్మాగారంలో పని చేసే కార్మికులు పచ్చటి తోరణాలు కట్టి ఏఐటీసీ జెండాలను ఎగురవేసి సంబరాలను జరుపుకున్నారు.

## నాటకాలు ప్రజా జీవితాలను ప్రతిబింబిస్తాయి

గౌరిబిదనూరు: నాటకాలు ప్రజల జీవితాలను ప్రతిబింబిచడమే కాక సమాజానికి ఉత్తమ సందేశాలను సైతం అందిస్తుందని మాజీ మంత్రి ఎస్‌హెచ్ శివశంకరరెడ్డి తెలిపారు. ఇక్కడి ఎస్‌హెచ్ కళాభవనంలో శుక్రవారం రాత్రి తిరుగాట-2023, గౌతమబుద్ధ సామాజిక, సాంస్కృతిక సంస్థ వారిచే జరిగిన నాటకోత్స వాలను ప్రారంభించి మాట్లాడారు. కవి, నవలా రచయిత చంద్రశేఖర కంబార రచించిన నాటకాన్ని కృష్ణమూర్తి దర్శకత్వంలో హులియ నెరళు ప్రదర్శించగా శుక్రవారం రాత్రి ఆలయ- సాంఘీక నాటకాలను శ్వేతారాణి దర్శకత్వంలో ప్రదర్శించారు. మునిసిపల్ మాజీ అధ్యక్షురాలు గీతాజయందర్ మాట్లాడుతూ...టివి, మొబైల్ ఉపయోగించే కాలంలో ఈ నాటకాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియ చెప్పారు. కార్యక్రమంలో వైటి ప్రసన్న, డా కెవి ప్రకాశ్, నాగరాజప్ప, విశ్రాంత ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, మంజు హీరేమఠ, సంకల్ప గౌరీశ్, అశోక్‌కుమార్, అంకిత, సప్తగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శివశంకరరెడ్డి

## విద్యార్థినిపై మాజీ ప్రియుడు దాడి

బనశంకరి: విద్యార్థినిపై ఆమె మాజీ ప్రియుడు దాడికి పాల్పడిన ఘటన కెంగేరి వద్ద ఆలస్యంగా వెలుగుచూసింది. కళాశాల నుంచి వస్తున్న యువతిపై ఆమె మాజీ ప్రియుడు దాడి చేసి ఉడాయించాడు. స్థానికులు ఆమె రక్షించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని యువతిని ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని నరేశ్‌గా గుర్తించారు. నరేశ్, సదరు యువతి రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. మనస్పర్థలు రావడంతో దూరంగా ఉంటున్నారు. అయితే యువతికి ఫోన్ చేసి నరేశ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. నరేశ్ మైసూరు రోడ్డులో ఉన్న వండర్‌లా అమ్యూజ్‌మెంట్ పార్కు టికెట్ కౌంటర్‌లో పనిచేస్తున్నాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. యువతికి పదేపదే ఫోన్లు, మెసేజ్‌లు పంపిస్తుండటంతో వాటికి యువతి స్పందించకపోవడంతో అతను కోపోద్రిక్తుడై ఈనెల ఒకటిన కళాశాల వద్ద వచ్చి ఆమె కోసం వేచి ఉన్నాడు. కళాశాల నుంచి బయటకు రాగానే దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. కెంగేరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారు.

## కలెక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

యశవంతపుర: హాసనాంబ దేవస్థానం తెరిచి మూడురోజులవుతోంది. అయితే హోమం, కలశ ప్రతిష్ఠాపనకు తనను ఆహ్వానించలేదని ఆరోపిస్తూ హాసన్ ఎమ్మెల్యే స్వరూప్ ప్రకాశ్ తన మద్దతుదారులతో కలిసి శనివారం ఆందోళన చేశారు. హాసనాంబె దేవస్థానం వద్ద జిల్లా కలెక్టర్ సత్యభామకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్నీ మీరే చూసుకుంటూ వెళ్తుంటే, ఇక ప్రజాప్రతినిధులు ఎందుకు అంటూ కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే శనివారం భక్తుల సంఖ్య కొంత తక్కువగా కనిపించింది.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం

బనశంకరి: కారు ఢీకొని బైకిస్టు మృతి చెందిన ఘటన ఉడుపి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం ఉడుపి అంబాగిలు జంక్షన్ వద్ద కారు డ్రైవరు మనీశ్ నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేయడంతో బైక్‌పై వెళ్తున్న వృద్ధుడు శ్రీనివాస్ (83)ని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని మణిపాల్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆశ్రమంలో కార్తీక పూజలు

బనశంకరి: పరమ శివుడికి పరమ పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా జేపీ.నగర మూడోబ్లాక్ శ్రీ శివబాలయోగి మహారాజ్ ట్రస్ట్ ఆశ్రమంలోని శివాలయంలో మరకత శివలింగానికి ప్రతి సోమవారం పౌర్ణమి రోజున ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఏకవార రుద్రాభిషేకం ఉంటుందని శివబాలయోగి ట్రస్ట్ కార్యాధ్యక్షుడు డీ.రాంబాబు తెలిపారు. శనివారం ఆశ్రమంలో విలేకరుల సమావేశంలో కార్యాధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ... ఈనెల 14 నుంచి డిసెంబరు 12 తేదీ వరకు కార్తీక మాసంలో ఆశ్రమంలోని శివాలయంలో మరకత శివలింగానికి ప్రతి సోమవారం ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహిస్తామని తెలిపారు. 20 తేదీ సోమవారం మరకత శివలింగానికి రుద్రాక్ష అలంకరణ, 27న వెన్న అలంకరణ, డిసెంబరు 4 తేదీ ఉజ్జయిని అలంకరణ, 12 తేదీ అఘోర రుద్ర అలంకరణ, ప్రత్యేక పూజలు, మహామంగళహారతి ఉంటుదని తెలిపారు. భక్తులు పూజల్లో పాల్గొని కోరారు.



శివలింగానికి ప్రత్యేక అలంకరణ

## త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం

మైసూరు: ముఖ్యమంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ప్రతిష్టంభన కారణంగా అతి త్వరలో ఆ పార్టీ ప్రభుత్వం పతనం తప్పదని మాజీ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప జోస్యం చెప్పారు. మైసూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోజుకొక అజిత్ పవార్‌లు పుట్టుకొస్తున్నారని, ప్రభుత్వం కూలిపోయే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. కొన్ని రోజుల్లో ప్రభుత్వం కూలిపోతుందన్నారు. మంత్రులు సతీశ్ జారకిహోళి, డీకే శివకుమార్, హరిప్రసాద్, పరమేశ్వర్, ప్రియాంక్ ఖర్గే వీరంతా అజిత్ పవార్‌లుగా మారుతారన్నారు. ఇక అబద్ధాలు చెప్పడంలో సీఎం సిద్ధరామయ్యకు నోబెల్ అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

**సిద్ధరామయ్య నామఫలకం తొలగింపు..**

కూడలికి పెట్టిన సీఎం సిద్ధరామయ్య నామఫలకాన్ని పోలీసులు తొలగించడాన్ని ఖండిస్తూ మైసూరు లింగదేవరు కొప్పలు గ్రామస్తులు ఆందోళన చేశారు. లింగదేవరు కొప్పలు వద్ద ఉన్న మైసూరు ఇలావాల రోడ్డు సర్కిల్‌లో లింగదేవరకొప్పలు, ఇలవాల హోబళి నేతలంతా కలసి సిద్ధరామయ్య సర్కిల్ అని నామఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈ నామఫలకాన్ని రాత్రికి రాత్రి తొలగించడంపై గ్రామస్తులు శనివారం ఆందోళన చేశారు.

## బిల్లుల పెండింగ్, కాంట్రాక్టర్ల ధర్నా

- ఒకరి ఆత్మహత్యాయత్నం

శివాజీనగర: పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు శాంతినగరలో ఉన్న కియోనిక్స్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. శనివారం ఉదయం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాంట్రాక్టర్లు కియోనిక్స్ కార్యాలయం చేరుకుని అక్కడ ధర్నాకు దిగారు. ఎనిమిది నెలలుగా దాదాపు రూ. 150 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. సంస్థ ఎండీ సంగప్ప మరో కార్యక్రమంలో ఉండటంతో విసుగెత్తిన ఓ కాంట్రాక్టర్ విషం తీసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. ఆయన్ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. సంగప్ప వచ్చే వరకు కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్లు ధర్నా కొనసాగించారు. వెంటనే బకాయిలు విడుదల చేసి, టెండర్లను మళ్లీ కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

## డ్రైవర్ దుర్మరణం



మండ్య: ప్రమాదవశాత్తు క్యాంటర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన శనివారం మద్దూరు తాలూకా కెస్తూరులో చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ హిందూపురం పట్టణానికి చెందిన మహబూబ్ పాషా (48) బెంగళూరులో నివాసం ఉంటున్నాడు. మద్దూరు-తుమకూరు జాతీయ రహదారిపై కెస్తూరు గ్రామం పెట్రోల్ బంక్ వద్ద మహబూబ్ నడుపుతున్న వాహనం మరమ్మతులకు గురైంది. దీంతో వాహనాన్ని నెట్టేందుకు మరో వాహన డ్రైవర్ సాయం కోరాడు. ఈ సమయంలో రెండు వాహనాల మధ్య ప్రమాదశాత్తు మహబూబ్ నలిగి మృతి చెందాడు.

## హోసూరు వార్తలు..

### చిరుతను బంధించాలి

కెలమంగలం: డెంకణీకోట సమీపంలో గత కొద్దిరోజులుగా సంచరిస్తూ పెంపుడు జంతువులను వేటాడుతూ, స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న చిరుతపులిని వెంటనే బంధించాలని కోరుతూ బీజేపీ పార్టీ క్రిష్ణగిరి పశ్చిమ జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజ్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తలు శనివారం అటవీశాఖాధికారికి వినతిపత్రం అందజేశారు. అడవిస్వామీపురం, ఇస్లాంపురం తదితర చుట్టుప్రక్కల గ్రామాల్లో గత నెల రోజులుగా ఓ చిరుతపులి సంచరిస్తూ రైతులు పోషిస్తున్న మేకలు, గొర్రెలు, పెంపుడు కుక్కలను ఎత్తుకెళ్తోందని తెలిపారు.

### అంగన్‌వాడి కేంద్రం ప్రారంభం



క్రిష్ణగిరి: సూళగిరి యూనియన్ పలవనపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని వేపనపల్లి ఎమ్మెల్యే కే.పి.మునిస్వామి శనివారం ప్రారంభించారు. అభివృద్ధి నిధుల నుంచి రూ. 12.10 లక్షలతో ఈ కేంద్రాన్ని నిర్మించారు. సూళగిరి యూనియన్ కార్యదర్శి వెంకటాచలం, పంచాయతీ అధ్యక్షులు సురేశ్, మాదేశ్, సైలేష్‌క్రిష్ణన్, మల్లయ్య, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్కడక్కడా వర్షాలు

క్రిష్ణగిరి: క్రిష్ణగిరి జిల్లాలో ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రంగానే ఉండడంతో వర్షాధార పంటలు పండిస్తున్న రైతులు నిరుత్సాహపడుతున్నారు. గత నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో వేరుసెనగ, కంది, రాగి పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఇంతలో శుక్రవారం సాయంత్రం నుంచి వర్షాలు కురిశాయి. జిల్లాలో అక్కడక్కడ వర్షాలు పడడంతో రైతుల్లో సంతోషం నెలకొంది. ఈ వర్షాలకు గడ్డీ గాదం మొలిచి పశువులకు మేత అయినా దొరుకుతుందని అన్నారు. సూళగిరి ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.



సూళగిరిలో వర్షం కురిసిన దృశ్యం

## బాలికపై లైంగికదాడి

కెలమంగలం: స్కూటర్‌లో వెళుతున్న బాలికను అడ్డగించి లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై డెంకణీకోట మహిళా పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాల మేరకు కెలమంగలం సమీపంలోని జే.కారుపల్లి గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక ప్రభుత్వ పాఠశాలలో ప్లస్‌టూ చదువుతోంది. గత రెండు రోజుల క్రితం స్కూటర్‌లో కంప్యూటర్ కేంద్రానికెళ్లి తిరిగి వస్తుండగా, అదే ప్రాంతానికి చెందిన వెంకటరాజ్ బాలికను అడ్డగించి మామిడి తోటకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధితురాలు డెంకణీకోట మహిళా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దుండగుడు పరారీలో ఉన్నాడు.

## పథకాలపై ఫొటో ప్రదర్శన

హోసూరు: తమిళనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై శనివారం హోసూరు తాలూకా తొరపల్లి అగ్రహారం గ్రామంలో ప్రజా సంబంధ శాఖ ఫొటో ప్రదర్శన నిర్వహించింది. ఈ ప్రదర్శనలో ఇంటి వద్దకే విద్య, ప్రజల వద్దకే వైద్యం, రైతులకు 1.50 లక్షల ఉచిత విద్యుత్ కనెక్షన్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలపై వందకుపైగా ఫొటోలను ప్రదర్శించారు. తొరపల్లి, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 500 మంది కిపైగా తిలకించారు.

## ఉత్సాహంగా ఆరోగ్య నడక

హోసూరు: ప్రభుత్వ ఆదేశాలతో తమిళనాడు వ్యాప్తంగా శనివారం ఆరోగ్య నడక నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా హోసూరు కార్పొరేషన్ అన్నామలై నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ శరయు పథకాన్ని ప్రారంభించి 8 కిలోమీటర్ల దూరం మారథాన్ నిర్వహించారు. ప్రతి మనిషి రోజూ 30 నిమిషాలు వ్యాయామం కోసం సమయాన్ని కేటాయించాలని, నడక, వ్యాయామం చేయడం వల్ల మనశ్శాంతి కలగడంతో పాటు దేహదారుఢ్యం, రోగనిరోధక శక్తి పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. అందరూ నిత్యం వాకింగ్, నడక చేయాలని కోరారు. ఎమ్మెల్యే వై. ప్రకాశ్, మేయర్ ఎస్.ఏ.సత్య కమిషనర్ స్నేహ, ఎస్.ఎస్. మాదేశ్వరన్, ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ పన్నీర్‌సెల్వం, ప్రజలు పాల్గొన్నారు.



నడకలో కలెక్టర్, నేతలు, ప్రజలు

## 'నాసిన్'..సత్యసాయి జిల్లాకే తలమానికం: మంత్రి బుగ్గన


అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి బుగ్గన

గోరంట్ల: నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్ (నాసిన్) సంస్థ శ్రీసత్యసాయి జిల్లాకే తలమానికమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో ఏర్పాటు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాసిన్‌ను శనివారం ఆయన సందర్శించారు. నాసిన్ డైరెక్టర్ జనరల్ నారాయణ స్వామి, ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్‌తో కలిసి భవనాల పనుల పురోగతి, రైల్వేలైన్ ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, పాలసముద్రం చెరువు, పరిసర ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. బుగ్గన మాట్లాడుతూ.. దేశంలోని ఐఆర్ఎస్ అధికారులతో పాటు దక్షిణాసియా దేశాల్లోని ఐఆర్ఎస్ ఉద్యోగులకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తారని తెలిపారు. పాలసముద్రం సమీపంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## శామ్ బాల్‌సారాకు జీవిత సాఫల్య పురస్కారం

తెలంగాణ

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ అడ్వర్టైజింగ్, మార్కెటింగ్, మీడియా రంగాల సమాచార ప్రచురణ సంస్థ ఎక్స్ఛేంజ్ ఫర్ మీడియా గ్రూప్ తాజాగా ముంబైలో నిర్వహించిన 7వ మీడియా ఏస్ అవార్డుల కార్యక్రమంలో మ్యాడిసన్ వరల్డ్ చైర్మన్ శామ్ బాల్‌సారాను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించింది. మీడియా, అడ్వర్టైజింగ్ రంగాలకు ఆయన అందించిన సేవలకుగాను ఈ అవార్డును ప్రదానం చేసింది. బాల్‌సారా తన కెరీర్ తొలినాళ్లలో క్యాడ్‌బరీ, ముద్రా తదితర సంస్థల్లో పని చేశారు. మార్కెటింగ్, అడ్వర్టైజింగ్, మీడియా రంగాల్లో 50 ఏళ్ల అనుభవం సంపాదించారు. 1988లో తన సొంత సంస్థ మ్యాడిసన్‌ను స్థాపించారు. ప్రస్తుతం మ్యాడిసన్ వరల్డ్ సంస్థ 26 రంగాలకు విస్తరించి సేవలు అందిస్తోంది.

## శంషాబాద్‌లో పొగమంచు.. ఐదు విమానాల మళ్లింపు

శంషాబాద్: పొగమంచు కారణంగా శంషాబాద్ విమానాశ్రయంలో దిగాల్సిన ఐదు విమానాలను శనివారం ఉదయం బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై విమానాశ్రయాలకు మళ్లించారు. లండన్ నుంచి వచ్చిన విమానాన్ని బెంగళూరు, ఢిల్లీ నుంచి వచ్చిన విమానాన్ని చెన్నై, జైపూర్ నుంచి వచ్చిన విమానాన్ని బెంగళూరు, రాజ్‌కోట్, జెడ్డాల నుంచి వచ్చిన మరో రెండు విమానాలను నాగ్‌పూర్ మళ్లించారు.

# 'హరిత ఇంధనం'లో ఏపీ బెస్ట్

### నాలుగున్నరేళ్లుగా విస్తరిస్తున్న పవన, సౌర, చిన్న జల, పారిశ్రామిక వ్యర్థ, వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు

- రాష్ట్రంలో 8,998.323 మెగావాట్లకు చేరుకున్న పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం
- భవిష్యత్‌లో భారీగా ఉద్యోగాల కల్పనకు ఇప్పటికే కుదిరిన ఒప్పందాలు
- 8,025 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులు ప్రైవేట్ పెట్టుబడిదారులకు ఇప్పటికే కేటాయింపు
- దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీపడి ముందు వరుసలో దూసుకెళుతున్న రాష్ట్రం



**నెడ్‌క్యాప్ గుర్తించిన ప్రకారం రాష్ట్రంలో పెరిగిన పునరుత్పాదక విద్యుత్**

| ప్రాజెక్టుల సామర్థ్యం ఇలా.. | (మెగావాట్లలో) |
|---|---|
| పవన విద్యుత్ | 4,083.57 |
| సోలార్ విద్యుత్ | 4,287.19 |
| స్మాల్ హైడ్రో | 106.798 |
| బయోమాస్ బేస్డ్ | 171.25 |
| బయోమాస్ ఎనర్జీ | 65.45 |
| బగాసీ (చెరకు పిప్పి) | 206.95 |
| మునిసిపల్ సాలిడ్ వేస్ట్ | 36.15 |
| పారిశ్రామిక వ్యర్థాలు | 40.965 |
| మొత్తం | 8,998.323 |

సాక్షి, అమరావతి: భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి వనరుల్ని సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించింది. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించింది. విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టుల్ని స్థాపించేలా పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం–2020ని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగున్నరేళ్లలో పవన, సౌర, చిన్న జల, పారిశ్రామిక వ్యర్థాలు, వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు తోడ్పాటు అందిస్తోంది. ఫలితంగా రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఈ ఏడాది అక్టోబర్ 31 నాటికి 8,998.323 మెగావాట్లకు చేరినట్టు న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీ ఏపీ) తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా తాజాగా వెల్లడించింది.

### పునరుత్పాదక విద్యుత్‌తో ఉపాధి

ప్రపంచంలోనే అతిపెద్ద 5,230 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక శక్తి నిల్వ ప్రాజెక్ట్‌కు ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లు, పాణ్యం మండలాల సరిహద్దులోని పిన్నాపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రీన్ కో గ్రూప్ 1,680 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 3 వేల మెగావాట్ల సోలార్, 550 మెగావాట్ల విండ్ పవర్ చొప్పున విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. దాదాపు 44,240 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ హైడ్రోపవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వ్యవసాయానికి 9 గంటల పగటిపూట ఉచిత విద్యుత్‌ను వచ్చే 30 ఏళ్లపాటు కొనసాగించేందుకు 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు చేసేందుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. 8,025 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ప్రాజెక్టులను ఇప్పటికే ప్రైవేట్ పెట్టుబడిదారులకు కేటాయించింది. గ్రీన్‌కో గ్రూప్ ద్వారా నంద్యాల, కర్నూలు జిల్లాల్లో 2,300 మెగావాట్ల సోలార్ విద్యుత్‌కు సంబంధించి సైట్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఏఎం గ్రీన్ ఎనర్జీ (ఆర్సెలర్ మిట్టల్ గ్రూప్) 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి పునాది పనులు పురోగతిలో ఉన్నాయి. నంద్యాల జిల్లాలో రూ.25,850 కోట్ల విలువైన మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. వీటిద్వారా 5,300 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరో 2 వేల మందికి ఎన్‌హెచ్‌పీసీతో కలిసి ఏపీ జెన్‌కో నెలకొల్పనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ద్వారా ఉద్యోగాలు లభించనున్నాయి.

### భారీగా పెరిగిన సామర్థ్యం

నెడ్‌క్యాప్ లెక్కల ప్రకారం.. 2019లో రెండు మెగావాట్లు, 2021లో 4.20 మెగావాట్ల చొప్పున కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పవన విద్యుత్ పెరిగింది. సౌర విద్యుత్ విషయానికి వస్తే.. సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఐదో స్థానంలో నిలిచిందని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ ప్రకటించింది. 2019లో 241.50 మెగావాట్లు, 2020లో 337.02 మెగావాట్లు, 2021లో 335.375 మెగావాట్లు, 2022లో 113.685 మెగావాట్లు, 2023లో ఇప్పటివరకూ 13.8 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం పెరిగింది. చిన్న జల శక్తి ప్రాజెక్టులు 2021లో 3 మెగావాట్లు, 2023లో 1.20 మెగావాట్లు చొప్పున కొత్తగా వచ్చాయి. మునిసిపాలిటీల్లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే సాలిడ్ వేస్ట్ పవర్ ప్రాజెక్టులు 2021లో గుంటూరులో 15 మెగావాట్లు, 2022లో విశాఖలో 15 మెగావాట్లు సామర్థ్యంతో ప్రారంభమయ్యాయి. పరిశ్రమల వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 0.125 మెగావాట్ల ప్రాజెక్టు తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. ఈ ఏడాది మార్చిలో జరిగిన వైజాగ్ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో దాదాపు రూ.9.57 లక్షల కోట్ల విలువైన ఇంధన రంగ ప్రాజెక్టులకు ప్రముఖ పెట్టుబడిదారులతో 42 అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. వీటిద్వారా దాదాపు 1.80 లక్షల ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది. ఈ చర్యల ద్వారా పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకంటే మిన్నగా ఏపీ దూసుకుపోతోంది.

## పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

మంత్రి మేరుగు నాగార్జున


సభలో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చింతలపూడి: రాష్ట్రంలోని 76 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు నిష్పక్షపాతంగా సంక్షేమ ఫలితాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున తెలిపారు. సుమారు రూ.13 కోట్ల వ్యయంతో చింతలపూడిలో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల నూతన భవనాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 1.67లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. సామాజిక న్యాయం అనేది జగనన్న ప్రభుత్వం వచ్చాకే సాధ్యమైందని చెప్పారు. ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ.. గత దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. 100 పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి కావచ్చిందని చెప్పారు. నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కో–ఆర్డినేటర్ ఎన్.సంజీవరావు, ప్రిన్సిపాల్ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని కరువుకు వదిలేశారు: లోకేశ్

సాక్షి, అమరావతి: తీవ్ర కరువు పరిస్థితుల్లో రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతుల సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించకపోవడం జగన్ ప్రభుత్వానికి అన్నదాతల సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం కనీసం సమీక్ష చేయకపోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే, 100 మండలాల్లోనే కరువు అని ప్రకటించడం దారుణమని తెలిపారు. కర్నూలు జిల్లాలో కరువు కారణంగా పనులు లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయన్న వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. వందేళ్లలో ఈ ఏడాదే అతి తక్కువ వర్షపాతం నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

## నిజాయితీని నిరూపించుకున్న బాలినేని

- వాస్తవాలు బయటపడటంతో అభాసుపాలైన టీడీపీ
- కంచికచర్ల ఘటనపై నామీద తప్పుడు ప్రచారం
- మంత్రి ఆదిమూలపు సురేశ్



సాక్షి, అమరావతి/ఒంగోలు: నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్ల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణల మీద మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్వయంగా విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదో ఒక విషయం వెలుగులోకి రాగానే దానిని అధికార పార్టీకి అంటగట్టి రాజకీయాలు చేయాలని చూడటం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. అందులో భాగంగానే నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్ల వివాదంలోకి బాలినేనిని లాగాలని టీడీపీ, ఎల్లో మీడియా ప్రయత్నించి అభాసుపాలయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా తన ప్రస్థానాన్ని సాగిస్తున్న బాలినేని ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ స్వయంగా పోలీసు, రెవెన్యూ అధికారులను కోరారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ మలికాగర్గ్, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ విచారణ చేసి వాస్తవాలను మీడియాకు వివరించి, ఇందులో బాలినేని, ఆయన కుటుంబ సభ్యుల పాత్ర లేదని చెప్పారని వివరించారు. దీంతో బాలినేని నిజాయితి నిరూపితమైందని, తప్పుడు ఆరోపణలు చేసిన టీడీపీ అభాసుపాలైందని పేర్కొన్నారు.

**కంచికచర్ల ఘటనపైనా దుష్ప్రచారం**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దళిత యువకుడిపై దాడి ఘటనలో నిందితుల తరఫున తాను జోక్యం చేసుకున్నట్లు టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. యువకుడిపై దాడి చాలా బాధాకరమని, తక్షణమే పోలీసులు స్పందించి దాడి చేసినవారిపై కేసు నమోదు చేయడంతోపాటు వారిని అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. కంచికచర్ల పోలీసులతో తాను మాట్లాడినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని మంత్రి సవాల్ చేశారు.


మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగసభకు హాజరైన మద్దతుదారులతో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

పంచతంత్రం

కాంగ్రెస్ పాలిత రాజస్తాన్‌లో ఎలాగైనా ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని బీజేపీ పట్టుదలగా ఉంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేకానేక పథకాలు ప్రకటిస్తున్న సీఎం అశోక్ గెహ్లోత్‌ను ఎదుర్కోవాలంటే నేతలంతా ఏకమవడమే మార్గమన్న అభిప్రాయానికి వచ్చింది. ఈ క్రమంలో వసుంధర రాజె సహా రాష్ట్ర పార్టీలోని ఐదుగురు ముఖ్య నేతలనూ ఒక్కతాటిపైకి తెచ్చే ప్రయత్నాల్లో పడింది. ఈ నేపథ్యంలో వారిపై ఫోకస్...


రాజస్తాన్‌లోని బికనీర్ జిల్లా బీకనీర్(తూర్పు)నియోజకవర్గానికి నామినేషన్ వేసేందుకు వచ్చిన దంపతులు వీరు. భర్త భగవాన్ సింగ్ హడ్లా పబ్లిక్ పొలిటికల్ పార్టీ తరఫున, భార్య ఛాలూ కన్వర్ స్వతంత్ర అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

# వీరిమీదే బీజేపీ ఆశలు

- రాజస్తాన్‌లో కీలకంగా మారిన ఐదుగురు నేతలు
- సమైక్యంగా గెలిపిస్తారని అధిష్టానం ఆశలు


రాజస్తాన్ రాజధాని జైపూర్‌లోని హవా మహల్ నియోజకవర్గానికి శనివారం నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వచ్చిన బీజేపీ అభ్యర్థి స్వామి బాల్‌ముకుండ్ ఆచార్య

### వసుంధర... జనాకర్షక నేత



70 ఏళ్ల వసుంధర రాజె సింధియా రాష్ట్ర బీజేపీలో సీనియర్ నాయకురాలు. రెండుసార్లు సీఎంగా చేశారు. 2003లో తొలిసారి సీఎం అయినప్పటి నుంచీ 20 ఏళ్లుగా రాష్ట్రంలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. నేటికీ రాజస్తాన్ బీజేపీలో కరిష్మా ఉన్న నాయకురాలు వసుంధర మాత్రమే. అంతేగాక ప్రజాదరణ విషయంలో ఇప్పటికీ ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. మధ్యప్రదేశ్‌లోని సింధియా రాజ కుటుంబీకురాలైన ఆమె ధోల్‌పూర్ రాజ వంశానికి కోడలిగా వచ్చారు. పలుసార్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచారు. సీఎం అవకముందు కేంద్ర మంత్రిగానూ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ప్రభుత్వాన్ని ఓటర్లు గద్దె దించిన నాటినుంచీ పార్టీ కార్యక్రమాల్లో వసుంధర పెద్దగా కన్పించడం లేదు. ఆమె అనుయాయులను కూడా రాష్ట్ర పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. కానీ ఈ ఎన్నికల్లో వసుంధర అనుభవాన్ని, అవసరాన్ని గుర్తించిన బీజేపీ నాయకత్వం ఆమె అనుయాయుల్లో అత్యధికులకు టికెట్లిచ్చింది. రాజస్తాన్‌లో అధికార పార్టీ ఓడిపోయే సంప్రదాయం కొనసాగి బీజేపీ నెగ్గితే సీఎం రేసులో వసుంధర ముందుండే అవకాశముంది.



### రాజేంద్ర రాథోడ్

అసెంబ్లీలో విపక్ష నేత. ఏడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన రాజ్‌పుత్ నేత. 1990 నుంచి ఒక్కసారి కూడా ఓడలేదు. 68 ఏళ్ల రాథోడ్‌కు రాజ్‌పుత్‌లలో చాలా పట్టుంది. తొలుత జనతాదళ్‌లో ఉన్నా 1990ల్లో బీజేపీలో చేరారు. వసుంధరకు సన్నిహితునిగా పేరుబడ్డారు. ఈసారి సీఎం రేసులో లేనని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ, శాంతిభద్రతలు తదితర అంశాల్లో గెహ్లోత్ సర్కారును ఎప్పటికప్పుడు ఇరుకున పెడుతూ వస్తున్నారు. జాట్లు, ముస్లింల ఓట్లను కూడా బీజేపీకి అనుకూలంగా సంఘటితం చేయగల నేతగా చెబుతుంటారు.




### సతీశ్ పునియా

59 ఏళ్ల సతీశ్ పునియా 2023 దాకా రాష్ట్ర బీజేపీ చీఫ్. ఆరెస్సెస్‌కు సన్నిహితుడు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు బీజేపీ అగ్ర నేతలు ఓటమి చవిచూడగా పునియా మాత్రం తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గడం విశేషం! వసుంధరతో ఉప్పు నిప్పుగా ఉంటూ వస్తున్నారు. ఆమె అనుయాయుల్లో పలువురిని ఏకంగా పార్టీ నుంచి సాగనంపడమే గాక వ్యతిరేకులను అందలమెక్కించారు. జాట్ నేతగా ఆ సామాజికవర్గం ఓట్లను ప్రభావితం చేయగలరు.



### సీపీ జోషి

ఈ 47 ఏళ్ల నేతను 2023లో రాజస్తాన్ బీజేపీ చీఫ్‌గా చేయడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. సీపీ జోషి రెండుసార్లు ఎంపీగా నెగ్గారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కలిసి రాష్ట్రమంతటా పర్యటిస్తూ పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. అయితే టికెట్లు రాని పలువురు ఆశావహులు అందుకు జోషియే కారకుడని ఆరోపిస్తుండటం అధిష్టానికి తలనొప్పిగా మారింది.



### గజేంద్రసింగ్ షెకావత్

కొంతకాలంగా రాజస్తాన్ బీజేపీలో ప్రముఖంగా విన్పిస్తున్న పేరిది. 56 ఏళ్ల షెకావత్ సీఎం అశోక్ గహ్లోత్ కంచుకోట అయిన జోధ్‌పూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా నెగ్గారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెహ్లోత్ కుమారుడు వైభవ్‌ను ఓడించారు. వసుంధర రాజెతో అంతగా సత్సంబంధాల్లేవు. ఆ కారణంగానే 2018 అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆయనను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా చేయాలని అధిష్టానం అనుకున్నా వీలు పడలేదు. కేంద్ర మంత్రిగా ఉన్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్


ఝులర్‌పటన్ నియోజకవర్గానికి నామినేషన్ వేసేందుకు వెళ్తూ బాలాజీ ఆలయంలో పూజలు చేస్తున్న రాజస్తాన్ మాజీ సీఎం వసుంధరా రాజె

## మిజోరంలో ఏర్పాటయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ధీమా

ఐజ్వాల్: మిజోరం అసెంబ్లీకి ఈ నెల 7వ తేదీన జరగనున్న ఎన్నికల అనంతరం ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ చెప్పారు. శనివారం ఐజ్వాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈశాన్య రాష్ట్రాల్లో మొదటిసారిగా మిజోరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఒకే దేశం, ఒకే భాష, ఒకే పౌరసృ్మతి, ఒకే సంస్కృతి అన్న సిద్ధాంతాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. మేము ఏకరూపతకు వ్యతిరేకం. భిన్నత్వాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా ఉండగలమని నమ్ముతున్నాం'అని థరూర్ చెప్పారు. అందరి బ్యాంకు అకౌంట్లలో రూ.15 లక్షల జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి ఎన్నికల హామీల అమలులో బీజేపీ ఘోరంగా విఫలమైందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నా ఎంఎన్ఎఫ్ ఆ హామీని నెరవేర్చలేకపోయిందన్నారు.

## ఈడీ దాడులు కాంగ్రెస్‌ను ఆపలేవు: ఖర్గే

బాలాఘాట్/డిండోరి: బ్రిటిష్ పాలకులనే కాంగ్రెస్ వెళ్లగొట్టిందని, ఛత్తీస్‌గఢ్‌లో దాడులతో పార్టీ శ్రేణులు బెదిరిపోరని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌తోపాటు మధ్యప్రదేశ్‌లోనూ గెలుపు సాధిస్తామని అన్నారు. నక్సల్ ప్రభావిత బాలాఘాట్ జిల్లా కటంగి, మధ్యప్రదేశ్‌లోని గిరిజన ప్రాబల్య డిండోరి జిల్లా షాపురలో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో ఆయన మాట్లాడారు.

# వైరల్


సన్యా మల్హోత్రా


నుస్రత్ జహాన్


దీపికా పదుకోన్

## ఇంతింతై ట్రెండింతై...

అనగనగా ఒక జాస్మిన్ కౌర్. ఢిల్లీలో వస్త్ర దుకాణం నడుపుతోంది. క్లాత్‌స్టోర్‌లోకి కొత్తగా వచ్చిన పీస్‌లను ప్రమోట్ చేయడానికి వాటి ముందు కెమెరా పెట్టి 'జస్ట్ లుకింగ్ లైక్ ఏ వావ్' అన్నది. ఈ మాట కాస్తా సోషల్ మీడియా ట్రెండై పోయింది. 'ఇంతింతై ట్రెండింతై' అన్నట్లు బాలీవుడ్ వరకు వెళ్లింది.

బెంగాలీ నటి, పార్లమెంట్ సభ్యురాలు నుస్రత్ జహాన్ ఈ ట్రెండ్‌కు హాయ్ చెప్పింది. ఇంతకుముందు బాలీవుడ్ నటీమణులు దీపికా పదుకోన్, సన్యా మల్హోత్రాలు ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతూ వీడియోలు చేసి 'వావ్' అనిపించారు.

ఫేమస్ డైలాగ్ 'సో బ్యూటీఫుల్, సో ఎలిగెంట్, జస్ట్ లుకింగ్ లైక్ ఏ వావ్'ను లిప్–సింకింగ్ చేస్తున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది దీపిక. దీపిక భర్త రణ్‌వీర్‌సింగ్, డైరెక్టర్–ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్ పెట్టారు.

## ఇడ్లీ హై జపానీ... టేస్ట్ హై హిందుస్థానీ

'దేశం కాని దేశంలో మన దేశ వంటకాలను చూస్తే ప్రాణం లేచి రావడమే కాదు బ్రహ్మాండంగా భరతనాట్యం కూడా చేస్తుంది' అంటున్నాడు ప్రసన్న కార్తిక్. ఈ ట్విట్టర్ ఖాతాదారుడు ఏదో పని మీద జపాన్‌లోని క్యోటో నగరానికి వెళ్లాడు. అక్కడ కనిపించిన 'తడ్క' అనే రెస్టారెంట్‌ను చూసి 'కలయా? నిజమా? అనుకున్నాడు. ఈ రెస్టారెంట్ దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి. దోశ, ఇడ్లీలకు ఇక్కడ మంచి డిమాండ్ ఉంది. అయితే ఈ రెస్టారెంట్ నిర్వాహకులు భారతీయులు మాత్రం కాదు... జపానీయులే. వీరు ప్రతి ఆరునెలలకు ఒకసారి చెన్నైకి వచ్చి కొత్త వంటకాలు నేర్చుకొని వెళుతుంటారు.





'దోశ అండ్ ఇడ్లీ అన్‌బిలీవబుల్ అథెంటిక్. రెస్టారెంట్‌లో భారతీయుల కంటే జపాన్ వాళ్లే ఎక్కువమంది కనిపించారు. జపాన్‌లో తినడానికి చాప్–స్టిక్స్ ఉపయోగిస్తారు. అయితే ఈ రెస్టారెంట్ వాళ్లు మాత్రం చేతితో తినడంలోని మజాను బాగానే ప్రమోట్ చేసినట్లు ఉన్నారు. ఎవరూ చాప్–స్టిక్స్‌ను ఉపయోగించడం లేదు' అని ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టాడు కార్తిక్.

## భళారే బార్బీ బుల్లెట్

ఢిల్లీ వీధుల్లో పరుగులు తీస్తున్న మినియేచర్ మోటర్ సైకిల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 4.6 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. 'మినీ బుల్లెట్ వోన్లీ ఫస్ట్ ఇన్ ఇండియా' అనే క్యాప్షన్‌తో ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సింగిల్ సీట్ ఉన్న ఈ బైక్‌కు టియర్ షేప్‌డ్ ఫ్యూయెల్ ట్యాంక్ ఆకర్షణ. తన కూతురు కోసం ఈ మోటర్‌సైకిల్‌ను రైడరే తయారు చేసి 'పింకీ' అని పేరు పెట్టాడు. నెటిజనులు మాత్రం దీనికి 'బార్బీ బుల్లెట్' అని పేరు పెట్టారు. ఇక రెండో వీడియోలో బార్బీ బుల్లెట్ రోడ్ల మీద పరుగులు తీస్తున్నప్పుడు జనాల రియాక్షన్ కళ్లకు కడుతుంది.



## ఎన్ని గంటలు పనిచేశామన్నది కాదు అసలు పని చేశామా లేదా అన్నది పాయింట్






వర్క్ కల్చర్‌పై 'ఇన్ఫోసిస్' కో–ఫౌండర్ నారాయణమూర్తి చేసిన కామెంట్ '70 హవర్స్ ఏ వీక్' సోషల్ మీడియాలో వైరల్ అయింది. రకరకాల కోణాలలో ఈ కామెంట్ గురించి చర్చోపచర్చల మాట ఎలా ఉన్నా స్టాండప్ కమెడియన్‌లు, మీమ్స్ సృష్టించే వాళ్లకు మాత్రం చేతినిండా పని దొరికింది. స్టాండప్ కమెడియన్ వివేక్ మురళీధరన్ వీడియోలో...

'ఇప్పుడు మనం 70 హవర్స్ ఏ వీక్ టాపిక్ గురించి మాట్లాడుకుందాం' అంటూ సెల్‌ఫోన్‌లో క్యాలిక్యులేటర్ ఓపెన్ చేసి 'వారానికి 70 గంటలు పని చేయాలంటే' అంటూ లెక్కలు వేయడం మొదలు పెడతాడు. రోజుకు, వారానికి, నెలకు ఎన్ని గంటలు పనిచేయాల్సి ఉంటుందో చెబుతాడు. టోటల్‌గా చెప్పాలంటే సంవత్సరంలో మనకంటూ మిగిలేది రెండు నెలలే. అందుకే తరచుగా ఈ సంవత్సరం తొందరగా గడిచినట్లు అనిపిస్తుంది అంటుంటాం' అని వివేక్ అన్నప్పుడు ప్రేక్షకులు గట్టిగా నవ్వారు. ఒకరు 'పోకిరి' సినిమా 'ఎప్పుడు వచ్చావన్నది కాదన్నయ్యా' డైలాగుతో మీమ్ చేశారు... 'ఎన్ని గంటలు పనిచేశామన్నది కాదన్నయ్యా,,,, అసలు పనిచేశామా లేదా అన్నది పాయింట్'.

## 250 కిలోల అభిమానం



అభిమానులు తమ అభిమాన హీరో, హీరోయిన్‌లకు గుడి కట్టడం కొత్త కాదు. అయితే ఆ గుడి బయట ఎక్కడో ఉంటుంది. తమిళనాడులోని మదురైకి చెందిన కార్తీక్... రజనీకాంత్‌కు వీరాభిమాని. తన ఇంటిలోని ఒక పోర్షన్‌ను రజనీ గుడిగా మలిచాడు. ఇందులో 250 కిలోల బరువు ఉన్న రజనీ విగ్రహం ఉంది. రోజూ ధూపదీప నైవేద్యాలు ఉంటాయి. 'రజనీకాంత్‌ను దేవుడి స్థాయిలో ఆరాధిస్తున్నాను' అంటున్నాడు కార్తీక్.

## అందమైన విజయం



పాండిచ్చేరికి చెందిన సాన్ రేచల్ గాంధీ తన శరీరం రంగు కారణంగా వివక్షత, అవహేళనలను ఎదుర్కొంది. బయటి వాళ్ల నుంచి మాత్రమే కాదు బంధువులు, కుటుంబ సభ్యులకు నుంచి కూడా వెక్కిరింపులు ఎదుర్కొంది. ఈ వెక్కిరింపులు తట్టుకోలేక తన స్కిన్ కలర్ మార్చుకోవడానికి రకరకాల కాస్మెటిక్స్‌ను వాడేది. అయితే ఆ ప్రయత్నాలేవీ ప్రయత్నించ లేదు. ఒకానొక దశలో రేచల్‌కు విసుగొచ్చి 'ఇదంతా ఏమిటి!' అనుకుంది. 'నేను నల్లగా ఉండడం వల్ల ఎవరికీ నష్టం లేదు' అనుకుంటూ తన రంగును ప్రేమించడం మొదలు పెట్టింది.

ఇలా ఉంటే మాత్రమే, ఈ రంగులో ఉంటేనే అందాల పోటీల్లో విజేతలు అవుతారనే స్టీరియోటైప్ ఆలోచనలను బ్రేక్ చేయాలి, సెల్ఫ్–యాక్సెప్టెన్స్‌ను ప్రమోట్ చేయాలని అందాల పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించుకుంది. అయితే కొన్ని పోటీల్లో స్కిన్ కలర్ కారణంగా రిజెక్ట్ చేశారు. అయినా పట్టువదలకుండా అందాల పోటీల్లో పాల్గొనేది. ఎన్నో బ్యూటీ టైటిల్స్ కూడా గెలుచుకుంది. గత సంవత్సరం 'మిస్ పాండిచ్చేరి' కిరీటాన్ని గెలుచుకుంది.

'ఒక డార్క్–స్కిన్ మోడల్‌ను టీవీలో చూసిన తరువాత నాకు కూడా మోడలింగ్ చేయాలనిపించింది' అంటున్న రేచల్ ఒక జువెలరీ బ్రాండ్‌కు మోడలింగ్ చేసింది. మోడల్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది.

ఇక తాజా విజయానికి వస్తే సౌత్ ఆఫ్రికాలో జరగనున్న 'మిస్ ఆఫ్రికా గోల్డెన్'లో మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోంది.

## నా మనశ్శాంతి పోయింది పోలీసులే వెతకాలి



'నా మనశ్శాంతి పోయింది. పోలీసులే వెతికి తేవాలి. స్టేషన్‌కు వెళ్లి కంప్లయింట్ చేస్తా' అని ఒక ముంబై మహిళ సరదాగా పెట్టిన 'ఎక్స్' పోస్టుకు పోలీసులు సినిమా భాషలో సరదాగా సమాధానం చెప్పారు. అది కాస్తా వైరల్ అయ్యి పోలీసులను మెచ్చుకున్నవారూ... మీ పంచ్‌లు తర్వాత... ముందు మా కేసులు చూడండి అని మొత్తుకున్నవారూ ఉన్నారు. ఈ సరదా ఉదంతం ఎట్టిదనిన...

'పోలీస్ స్టేషన్ జా రహీ హూ... సుకున్ ఖోగయాహై మేరా' (నా మనశ్శాంతి పోయింది... వెతికి పెట్టమని కోరేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళుతున్నా) అంటూ అక్టోబర్ 31న వేదిక ఆర్య అనే మహిళ ముంబై పోలీసులను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్' (ట్విటర్)లో ఒక పోస్ట్ పెట్టింది. మనశ్శాంతిగా లేను అని చెప్పడానికి ఆమె చేసిన సరదా ప్రయోగం అది. ముంబై పోలీసులు ఆమెకు సరదాగా సినిమా భాషలో సమాధానం చెప్పారు. వారు హిందీ సినిమాల పేర్లతో చెప్పినా... తెలుగు సినిమాలకు అన్వయిస్తే ఆ సమాధానం ఇలా ఉండొచ్చు...

'మన మనసు 'శాంతి నివాసం'లా ఉండాలని ప్రతి ఒక్కరూ 'ఆశ ఆశ ఆశ' పడతారు. 'అన్వేషణ' సాగిస్తారు. 'ఇది (మీ ఒక్కరి) కథ కాదు'. మీ 'గుప్పెడు మనసే' ఏదో ఒకనాటికి దీనిని కనుగొనగలదు. అయినా సరే మా సాయం కావాలంటే అది మా 'కర్తవ్యం'. మీరు ఎప్పుడొచ్చినా 'ఆవిడే శ్యామల' అని గుర్తించగలం'...

ఇలాంటి జవాబు చూసి పోలీసు వారిలో ఇంత పంచ్ ఉందా అని చాలా మంది మెచ్చుకున్నారు. అలాగే రకరకాల జవాబులూ వచ్చాయి. 'మనశ్శాంతి దొరికితే మాక్కూడా చెప్పండి' అని ఒకరు, 'షాపింగ్ చెయ్ దొరుకుతుంది' అని ఒకరు, 'మనశ్శాంతి స్నేహితుల దగ్గర ఉంటుంది' అని ఒకరు 'రాధాకృష్ణ మందిరానికి పో' అని ఒకరు వేదిక ఆర్యకు సలహాలు ఇస్తే మరి కొందరు పోలీసులకు చివాట్లేశారు. 'మా కేసు సంగతి చూడండి ముందు' అని ఒకరు, 'ఫేస్‌బుక్‌లో వీడు వేధిస్తున్నాడు.. వీడి సంగతి చూడండి ముందు' అని మరొకరు రిప్లైలు పెట్టారు. 'ఉన్న మనశ్శాంతి లాక్కోకపోతే అదే పదివేలు' అని ముక్తాయించారొకరు.

# హెల్త్

## 'లేజర్'తో యాంజియోప్లాస్టీ..!



కొన్నిసార్లు గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే కీలకమైన రక్త నాళాల్లో అడ్డంకులు (బ్లాక్స్) ఏర్పడ్డప్పుడు బైపాస్ సర్జరీ లేదా యాంజియోప్లాస్టీ వంటి అనేక ప్రక్రియలు చేస్తారన్న విషయం తెలిసిందే. ఈ యాంజియోప్లాస్టీ ద్వారా ఇటీవల అనేకమంది గుండెజబ్బుల బాధితులను రక్షిస్తున్న సంగతులూ తెలిసినవే. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఈ యాంజియోప్లాస్టీ ప్రక్రియను లేజర్ సహాయంతో మరింత సురక్షితంగా చేయడం ద్వారా, మంచి ఫలితాలను సాధించవచ్చని తేలింది. గుండెజబ్బుల చికిత్సలో నూతన సాంకేతికతకూ, పురోగతికీ ప్రతీక అయిన ఈ సరికొత్త 'లేజర్ యాంజియోప్లాస్టీ' గురించి అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

'లేజర్ యాంజియోప్లాస్టీ' గురించి తెలుసుకునే ముందు కరోనరీ యాంజియోప్లాస్టి అంటే ఏమిటో చూద్దాం. గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే నాళాల్లో అడ్డంకులున్నప్పుడు, శస్త్ర చికిత్స చేయకుండానే... చేతి లేదా కాలి దగ్గరున్న రక్తనాళం నుంచి చిన్న పైపుల్ని పంపి గుండె రక్తనాళాల వరకు చేరతారు. ఇక్కడ అడ్డంకులను తొలగించడం, నాళం సన్నబడ్డ లేదా అడ్డంకి ఉన్న చోట బెలూన్‌ను ఉబ్బించి, నాళాన్ని వెడల్పు చేసి, స్టెంట్ వేసి, రక్తం సాఫీగా ప్రవహింపజేసే ప్రక్రియనే 'కరోనరీ యాంజియోప్లాస్టీ' అంటారు.

### ఈ ప్రక్రియను ఎలా నిర్వహిస్తారంటే...

రక్తనాళాల్లో అడ్డంకులు/బ్లాకులనేవి అక్కడ కొవ్వు పేరుకుపోవడంవల్ల ఏర్పడతాయి. యాంజియోప్లాస్టీలో... ముందుగా బ్లాక్ ఉన్న రక్తనాళంలోకి ఓ పైప్‌ను ప్రవేశపెడతారు. దీన్ని 'గైడింగ్ క్యాథెటర్' అంటారు. ఆ పైపులోంచి వెంట్రుక అంత సన్నటి తీగను... అడ్డంకిని సైతం దాటేలా... రక్తనాళం చివరివరకు పంపిస్తారు. ఈ సన్నటి తీగనే 'గైడ్ వైర్' అంటారు. ఒకసారి గైడ్ వైర్ అడ్డంకిని దాటి చివరి వరకు వెళ్లాక, గైడ్ వైర్ మీది నుంచి ఒక బెలూన్‌ని బ్లాక్ వరకు పంపిస్తారు. బ్లాక్‌ను దాటి వెళ్ళగానే, ఆ బెలూన్‌ని పెద్దగా ఉబ్బేలా చేస్తారు. ఒకసారి బెలూన్ సహాయంతో, రక్తనాళాన్ని తగినంతగా వెడల్పు చేశాక... ఆ బెలూన్ని వెనక్కి తీసుకు వచ్చి, దాని స్థానంలో ఒక స్టెంట్‌ని ప్రవేశపెడతారు. స్టెంట్ అనేది లోహంతో తయారైన స్థూపాకారపు వల (జాలీ) వంటి పరికరం. ఇలా ఈ స్టెంట్‌ను... వేరొక బెలూన్ సహాయంతో బ్లాక్ ఉన్నచోట అమరుస్తారు. అలా అమర్చిన స్టెంట్ ని వేరొక బెలూన్‌తో బాగా ఎక్కువ ఒత్తిడితో రక్తనాళం గోడకు పూర్తిగా అనుకునేలా చూస్తారు. దీంతో యాంజియోప్లాస్టీ పూర్తవుతుంది.

### యాంజియోప్లాస్టీలో వచ్చే ఇబ్బందులు

కొన్నిసార్లు యాంజియోప్లాస్టీని నిర్వహించే సమయంలో గైడ్ వైర్ బ్లాక్‌ను దాటి ముందుకు వెళ్లలేకపోవచ్చు. ఒక్కోసారి... దాటి వెళ్ళినప్పటికీ, దానిమీది నుంచి బెలూన్ వెళ్లలేకపోవచ్చు. కొన్నిసార్లు రక్తనాళం అడ్డంకులలో క్యాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల... బెలూన్‌తో ఉబ్బించే ప్రక్రియ చేసినప్పటికీ... ఆ బ్లాక్ తొలగకపోవచ్చు. ఇంకొన్నిసార్లు రక్తనాళం అడ్డంకులలో రక్తం గడ్డకట్టడం వల్ల బెలూనింగ్ చేసినప్పుడు... ఆ రక్తం గడ్డలు నాళంలోనే మరో చోటికి వెళ్లి, రక్త ప్రవాహానికి అవరోధంగా మారవచ్చు. ఈ ఇబ్బందుల్ని అధిగమించటానికి ఇప్పుడు లేజర్ ప్రక్రియని వాడుతున్నారు.

### అసలు లేజర్ అంటే ఏమిటి?

'లైట్ యాంప్లిఫికేషన్ బై స్టిమ్యులేటెడ్ ఎమిషన్ ఆఫ్ రేడియేషన్' అన్న పదాల సంక్షిప్త రూపమే 'లేజర్'. దీని సాంకేతిక అంశాలు ఎలా ఉన్నా, అందరికీ తేలిగ్గా అర్థమయ్యే రీతిలో ఇలా చెప్పవచ్చు. మామూలుగా కాంతి కిరణాలు నిర్దిష్టమైన వేవ్‌లెంగ్త్‌తో ప్రసరిస్తూ ఉంటాయి. వాటన్నింటినీ ఒక క్రమబద్ధమైన ఏకరీతితో మరింత శక్తిమంతంగా ప్రసరింపజేసినప్పుడు వెలువడే కిరణాన్ని 'లేజర్' అనవచ్చు.

శక్తిమంతమైన ఈ కాంతికిరణాల్ని (లేజర్‌లను) అనేక విధాలుగా ఉపయోగించుకోవచ్చు. వైద్య చికిత్సల్లోనూ అనేక రకాలైన లేజర్లు వినియోగిస్తుంటారు. ఇలాంటి అనేక లేజర్లలో గుండె కోసం వాడే వాటిని 'ఎగ్జిమర్ లేజర్' అంటారు.

### లేజర్‌తో అడ్డంకుల తొలగింపు ఎలాగంటే...?

లేజర్ కిరణాలు మన కణజాలాలని తాకినప్పుడు మూడు రకాల ఫలితాలు కనిపిస్తుంటాయి. అవి... ఫొటో కెమికల్, ఫొటో థర్మల్, ఫొటో కైనెటిక్ ఎఫెక్ట్స్. ఈ ప్రభావాల సహాయంతో అక్కడ పేరుకున్న వ్యర్థ కణజాలాన్ని (దాదాపుగా) ఆవిరైపోయేలా చేయవచ్చు. రక్తనాళంలోని అడ్డంకులనూ అదేవిధంగా ఆవిరైపోయేలా చేయడానికి లేజర్ సహాయం తీసుకుంటారు.

### ఏయే దశల్లో లేజర్‌ను ఎలా ఉపయోగిస్తారంటే...

- గైడ్ వైర్ మీదనుంచి బెలూన్ వెళ్లలేకపోయిన సందర్భాల్లో లేదా బెలూన్ ద్వారా బ్లాక్‌ను మార్చలేకపోయినప్పుడు.
- రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ఏర్పడిన బ్లాక్స్ ఉన్నప్పుడు, అవి మరోచోటికి చేరి మళ్లీ రక్తప్రవాహానికి అవరోధంగా మారకుండా చూడటానికి.
- గుండె రక్తనాళాల్లో సంపూర్ణంగా, చాలాకాలం నుంచి ఉండిపోయిన మొండి బ్లాక్‌లను తొలగించడానికి.
- కాల్షియం అధికంగా ఉన్న గుండె రక్తనాళాల్లో బ్లాక్‌ని తొలగించడానికి.
- ఒకసారి వేసిన స్టెంట్లో మరోసారి అడ్డంకి బ్లాక్ ఏర్పడినప్పుడు రక్తనాళం మొదట్లో ఉన్న అడ్డంకులు, లేదా మరీ పొడవుగా ఉన్న అడ్డంకుల్ని అధిగమించేందుకు.

### ఇది యాంజియోప్లాస్టీకి ప్రత్యామ్నాయమా?

సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలతో లేజర్ యాంజియోప్లాస్టీ అన్నది... సంప్రదాయ యాంజియోప్లాస్టీ కన్నా తక్కువ ఖర్చుతో రక్తనాళంలోని అడ్డంకుల్ని తొలగించడానికి ఉపయోగపడుతుందన్న అర్థం స్ఫురిస్తోంది. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. లేజర్‌ని యాంజియోప్లాస్టిలో ఒక అనుబంధ విధానంగా వాడుకోవచ్చుగానీ లేజర్ అనేదే ఆంజియోప్లాస్టీకి ప్రత్యామ్నాయం కాదు.

బాధితులందరికీ ఈ లేజర్ ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. లేజర్‌కు అయ్యే ఖర్చు ఎక్కువే కాబట్టి... కేసు తీవ్రతను బట్టి ఎవరికి అవసరం అన్నది కేవలం డాక్టర్లు మాత్రమే నిర్ణయించే అంశమిది. కేవలం చాలా తక్కువ మందిలో మాత్రమే ఇది అవసరం పడవచ్చు.


డాక్టర్ ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

## ఫ్రోజెన్ షోల్డర్

## బిగుసుకుపోయే భుజం

ఫ్రోజెన్ షోల్డర్ సమస్య మెల్లగా మొదలవుతుంది. తొలుత భుజం బిగుసుకుపోయి, భుజం కీలు దగ్గర విపరీతమైన నొప్పి కలుగుతుంటుంది. కాలం గడుస్తున్నకొద్దీ నొప్పి తీవ్రతరమవుతుంటుంది. తర్వాత మళ్లీ నొప్పి కాస్త నెమ్మదిస్తుంది. ఇలా 8 నుంచి 10 నెలల పాటు ఉంటుంది. ఒక్కోసారి మూడేళ్ల పాటు కూడా ఉండవచ్చు. ఈ లక్షణాలు కనిపించగానే డాక్టర్లు డయాబెటిస్ కోసం కూడా పరీక్షలు చేస్తారు. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో ఇది డయాబెటిస్‌కు ముందస్తు సూచనగానూ వ్యక్తమవుతుంది. ఈ సమస్యనే 'అడ్హెసివ్ క్యాప్సులైటిస్' అని, సాధారణ పరిభాషలో 'ఫ్రోజెన్ షోల్డర్' అని చెప్పే ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.



ఫ్రోజెన్ షోల్డర్‌లో వచ్చే ఈ నొప్పి, తీవ్రతరమైన తర్వాత కొద్దికాలానికి కొంత తగ్గినా... ఆ తర్వాత మళ్లీ అదే భుజంలో తిరగబెడుతూ ఉండవచ్చు.

### లక్షణాలు

ఫ్రోజెన్ షోల్డర్‌లోని లక్షణాలు మూడు దశల్లో వ్యక్తమవుతాయి. అవి...

- మొదటిది ఫ్రీజింగ్ దశ : చేతి విషయంలో చిన్నపాటి కదలిక కూడ భుజంలో నొప్పిని కలిగిస్తుందీ... కదలికలూ తగ్గుతాయి.
- రెండోది ఫ్రోజెన్ దశ : ఈ దశలో నొప్పి కొద్దిగా తగ్గినట్లు అనిపించవచ్చు. అయితే, భుజం బిగుతు మాత్రం అలాగే కొనసాగుతుంది. కొన్నిసార్లు ఈ బిగుసుకుపోవడం మరింతగా పెరగవచ్చు.
- మూడోది థాయింగ్ దశ : గట్టిగా బిగుసుకున్నది కాస్త వదులు కావడాన్ని 'థా'గా చెబుతారు. కొందరిలో రాత్రిళ్లు ఈ నొప్పి మరింత పెరిగి నిద్రపోనివ్వదు.

### కారణాలు

- భుజం కీలు కనెక్టివ్ కణజాలంతో రూపొందిన ఓ క్యాప్సూల్‌లో ఇమిడి ఉంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ క్యాప్సూల్ కణజాలం మందంగా మారవచ్చు. దాంతో భుజం కీలుకు తగినంత స్థలం లేక ఇరుకైపోవచ్చు. ఫలితంగా భుజం కదలికల్లో తీవ్రమైన నొప్పి రావచ్చు.
- క్యాప్సూల్ మందంగా మారడమన్నది డయాబెటిస్, గుండెజబ్బుల బాధితుల్లో జరిగే అవకాశమెక్కువ. అందుకే క్యాప్సులైటిస్ కనిపించగానే డాక్టర్లు డయాబెటిస్ పరీక్షలూ జరిపించి, అవసరమైతే మందులు ఇస్తారు.
- భుజానికి గాయం లేదా ఏదైనా శస్త్రచికిత్స జరగడమూ ఫ్రోజెన్‌షోల్డర్‌కు కారణం కావచ్చు.

### ఫ్రోజెన్ షోల్డర్ ముప్పును తెచ్చిపెట్టే అంశాలు

- వయసు / జెండర్ : సాధారణంగా 40 ఏళ్లు దాటిన వారిలో, అందునా మహిళల్లో భుజం కదలికలు తగ్గడం; భుజం గాయం వల్ల గానీ లేదా భుజం ఎముక విరగడం, పక్షవాతం, గుండెజబ్బులకు చికిత్సగా చేసే స్టెంటింగ్ లేదా బైపాస్ సర్జరీ వంటి వాటితో భుజం కదలికలు తగ్గినవారిలో.


### చికిత్స

ఫిజియోథెరపీతో ఫ్రోజెన్ షోల్డర్‌కు తొలి చికిత్స (ఫస్ట్ లైన్ ట్రీట్‌మెంట్) అందించడం ద్వారా భుజం కదలికలు మెరుగవుతాయి. తర్వాత 'కాప్సులార్ స్ట్రెచింగ్' అనే ప్రత్యేక వ్యాయామాలు చేయిస్తారు. నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు ఫిజియోథెరపీకి ముందుగా నొప్పి తగ్గేందుకు పెయిన్ కిల్లర్స్ ఇవ్వాల్సి రావచ్చు. • నొప్పిని తగ్గించడానికి వేడికాపడం పెట్టడం వంటి ఉపశమన పద్ధతుల్ని అనుసరించవచ్చు. • నొప్పి తీవ్రంగా ఉన్న కేసుల్లో భుజం కీలులో ఆర్థ్రోస్కోపీ చేయాల్సి రావచ్చు. ఇది భుజం కీలును వదులు (క్యాప్సులార్ రిలీజ్) చేసేందుకు నిర్వహించే ఓ ప్రక్రియ. ఇందులో ఇన్‌ఫ్లమేషన్ వచ్చిన మేర, దాన్ని జాగ్రత్తగా తొలగిస్తారు. ఇవిగాక మరికొన్ని పద్ధతులు ఉన్నప్పటికీ, వాటితో దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉన్నందున, డాక్టర్లు వాటిని అంతగా సిఫార్సు చేయరు.


డా॥ సునీల్ అప్పింగీ,
సీనియర్ జాయింట్ నీ–రీప్లేస్‌మెంట్ సర్జన్ అండ్ ఆర్థోస్కోపీ ఎక్స్‌పర్ట్

## మెడి టిప్

## ఇంటి పనులతో వచ్చే మోకాలి నొప్పి నివారణ ఇలా!



ఇంటిపనులతో వచ్చే మోకాలి నొప్పిని వైద్య పరిభాషలో ''ప్రెపటెల్లార్ బర్సయిటిస్'' అంటారు. ఇంగ్లిష్‌లో దాన్నే 'హౌజ్ మెయిడ్స్ నీ' అంటారు. గచ్చు శుభ్రం చేసేప్పుడు మోకాళ్లను కింద ఆనించడం వల్ల ఈ నొప్పి వస్తుందనే కారణంతో ఈ సమస్యకు ఈ పేరు పెట్టారు. మోకాళ్లను నేలకు ఆనించి పనిచేసే అనేక వృత్తులోని వారికి... అంటే ప్లంబర్లు, గార్డెనర్లు, మోకాళ్లు దోక్కుపోయే అవకాశం ఉన్న క్రీడాకారులు... మొదలైనవారందరికీ ఈ సమస్య రావచ్చు. దీని నివారణకు పాటించాల్సిన కొన్ని సూచనలు...

- నొప్పి తగ్గేవరకు మోకాలికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.
- మోకాలి నొప్పి, వాపు ఉన్నచోట ఐస్‌తో మసాజ్ చేయడం వల్ల ఉపశమనం దొరుకుతుంది.
- పడుకునే (నిద్రపోయే)ప్పుడు మోకాలి భాగం, మన దేహం కంటే కాస్త ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం మోకాలి కింద తలగడ / దిండు పెట్టాలి.
- క్రీడాకారుల్లో ఈ సమస్య నివారణకు 'నీ–ప్యాడ్స్' వాడటం, స్ట్రెచ్చింగ్ వ్యాయామాలతో పాటు... మోకాళ్లకు దెబ్బతగిలినప్పుడు క్రీడలకూ, ప్రాక్టీస్‌కూ విశ్రాంతి ఇవ్వడం వంటి పెయిన్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలతో ఉపశమనముంటుంది.
- అప్పటికీ నొప్పి తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించాలి. వాళ్లు పెయిన్ కిల్లర్స్ / యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులతో చికిత్స చేస్తారు. ఈ మందుల్ని కేవలం డాక్టర్ సలహా మేరకు, వారు సూచించిన కాలానికి మాత్రమే వాడాలి.



# 'టాప్' సమరానికి సమయం

**నేడు దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ**
- ఇప్పటికే సెమీస్ చేరిన ఇరు జట్లు
- జోరు మీదున్న ఆటగాళ్లు
- మ.గం.2.నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

రోహిత్

**వరల్డ్ కప్ లీగ్ మ్యాచ్‌ల చివరి దశలో ఒక ఆసక్తికర సమరానికి రంగం సిద్ధమైంది. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు బలమైన ప్రత్యర్థిపై పైచేయి సాధించేందుకు సన్నద్ధమయ్యాయి. ఒక్క ఓటమి లేకుండా అజేయంగా సాగుతున్న టీమిండియా ఒక వైపు...అనూహ్యంగా నెదర్లాండ్స్ చేతిలో ఓడినా మిగతా అన్ని మ్యాచ్‌లలో తమ బలాన్ని చూపించిన సఫారీ బృందం సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నాయి. ఈడెన్‌గార్డెన్స్ పోరులో భారత్, దక్షిణాఫ్రికాలలో ఎవరు విజేతగా నిలుస్తారనేది చూడాలి.**


బవుమా

**కోల్‌కతా:** ఎదురు లేని ఆటతో వరుసగా ఏడు విజయాలు సాధించిన రోహిత్ సేన ఇప్పుడు ఎనిమిదో మ్యాచ్‌లోనూ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. నేడు జరిగే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత్ ఎదుర్కొంటుంది. టోర్నీలో ఉన్న ఇతర బలమైన జట్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లనుంచి ఎలాంటి పోటీ లేకుండా అలవోక విజయాలు అందుకున్న టీమిండియాకు సెమీస్‌కు ముందు దక్షిణాఫ్రికా రూపంలో మరో పెద్ద జట్టు నిలబడింది. మరో వైపు అసాధారణ ఆట కనబరుస్తున్న సఫారీ కూడా అంతే స్థాయిలో గట్టి పోటీకి సవాల్ విసురుతోంది. **నేడు విరాట్ కోహ్లి 35వ పుట్టిన రోజు. ఈ రోజున వన్డేల్లో తన 49వ సెంచరీ సాధించి దిగ్గజం సచిన్ రికార్డును సమం చేస్తాడా అనేది అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.**

**మార్పుల్లేకుండా...**

భారత జట్టుకు సంబంధించి కించిత్ కూడా ఆందోళన కలిగించే అంశం లేదు. ఏడు విజయాల్లోనూ జట్టు సభ్యులంతా తమ వంతు పాత్ర పోషించారు. గత మ్యాచ్‌కు ముందు వరకు అయ్యర్ బ్యాటింగ్, సిరాజ్ వికెట్లు తీయకపోవడం కొంత సమస్య అనిపించినా...శ్రీలంకతో పోరులో ఆ బెంగా తీరింది. టాప్-3లో రోహిత్, గిల్, కోహ్లి చెలరేగుతుండగా....మిడిలార్డర్‌లో అయ్యర్, రాహుల్, సూర్యల జోరుతో భారత్ దూకుడు సాగుతోంది. పేసర్లు బుమ్రా, సిరాజ్, షమీ ఒకరితో మరొకరు పోటీ పడి బౌలింగ్ చేస్తుండగా...కుల్దీప్, జడేజా స్పిన్‌ను సఫారీ బ్యాటర్లు ఏమాత్రం ఎదుర్కోగలరనేది చూడాలి.

**అంతా ఫామ్‌లో...**

టోర్నీలో ఆరు మ్యాచ్‌లు గెలిచిన దక్షిణాఫ్రికా పాక్‌తో చివరి వరకు కాస్త తడబడగా, అనూహ్యంగా డచ్ చేతిలో ఓడింది. అయితే తొలుత బ్యాటింగ్ చేసిన ఐదు సార్లు ఆ జట్టు సాధించిన స్కోర్లు వారి బ్యాటింగ్ బలమేంటో చూపించాయి. 428, 311, 399, 382, 357...ఇలా నమోదు చేసి అన్నింటిలో కనీసం వంద పరుగుల తేడాతో సఫారీ టీమ్ నెగ్గింది. ఇప్పటికే నాలుగు సెంచరీలు సాధించిన డికాక్ ఒకే టోర్నీలో అత్యధిక శతకాల (5) రోహిత్ రికార్డు కోసం సన్నద్ధమయ్యాడు. బవుమా మినహా డసెన్, మార్క్‌రమ్, మిల్లర్, క్లాసెన్ చెలరేగిపోతున్నారు. ఇక రబడ, ఎన్‌గిడి, కొయెట్జీ, జాన్సెన్‌లతో కూడిన పేస్ దళంకు ఈడెన్ గార్డెన్స్ బౌన్సీ పిచ్‌పై కాస్త అవకాశం దొరికితే తిరుగుండదు.

**తుది జట్లు (అంచనా)**

**భారత్:** రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, అయ్యర్, రాహుల్, సూర్యకుమార్, జడేజా, కుల్దీప్, షమీ, బుమ్రా, సిరాజ్.

**దక్షిణాఫ్రికా:** బవుమా (కెప్టెన్), డికాక్, డసెన్, మార్క్‌రమ్, మిల్లర్, క్లాసెన్, జాన్సెన్, రబడ, మహరాజ్, ఎన్‌గిడి, కొయెట్జీ

**పిచ్, వాతావరణం**

అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో సమతుల్యత ఉన్న పిచ్. ఇద్దరికీ మంచి అవకాశం ఉంది. వర్షసూచన లేదు కానీ మంచు ప్రభావం చూపించవచ్చు.

# ఫఖర్ మెరుపుల 'వాన'లో...

**పాకిస్తాన్‌కు కీలక విజయం**
- డీఎల్ పద్ధతిలో 21 పరుగులతో కివీస్‌పై గెలుపు
- రచిన్ శతకం వృథా
- తాజా ఫలితంతో సెమీస్‌కు దక్షిణాఫ్రికా


ఫఖర్

**బెంగళూరు:** ఇటు బ్యాటింగ్ మెరుపులు... అటు వర్షపు చినుకులతో చిన్నస్వామి స్టేడియం తడిసిపోయింది. ఈ క్రికెట్ మ్యాచ్ అభిమానుల్ని పరుగుల మజాలో ముంచింది. కానీ ఈ మజాను పూర్తిగా చవిచూడకముందే వర్షంతో ఆగిన ఆటలో డక్‌వర్త్ లూయిస్ (డీఎల్) పద్ధతి పాకిస్తాన్‌ను విజేతను చేస్తే... 400 పైచిలుకు చేసిన న్యూజిలాండ్ పరాజితగా మిగిలింది. పాక్ 21 పరుగులతో గెలిచి సెమీస్ అవకాశాలు సజీవంగా నిలబెట్టుకుంది. మొదట కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోరు చేసింది. రచిన్ రవీంద్ర (94 బంతుల్లో 108; 15 ఫోర్లు, 1 సిక్స్) ఈ టోర్నీలో మూడో సెంచరీ సాధించగా, గాయంనుంచి కోలుకొని బరిలోకి దిగిన కేన్ విలియమ్సన్ (79 బంతుల్లో 95; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. తర్వాత పాకిస్తాన్ కష్టమైన లక్ష్యం వైపు ధాటిగా దూసుకెళ్లింది. వానతో మ్యాచ్ నిలిచేసరికి 25.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 200 పరుగులు చేసింది. అప్పటి డక్‌వర్త్ లెక్కల ప్రకారం 25.3 ఓవర్లలో 179 చేస్తే కివీస్‌పై గెలుపు ఖాయం. కానీ పాక్ ఇంకో 21 పరుగులు ముందంజలో ఉంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫఖర్ జమాన్ (81 బంతుల్లో 125 నాటౌట్, 8 ఫోర్లు, 11 సిక్స్‌లు) సిక్సర్లతో విరుచుకుపడి సెంచరీ సాధించాడు. కెప్టెన్ బాబర్ అజమ్ (63 బంతుల్లో 66 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) వేగంగా అర్ధసెంచరీ సాధించాడు. **కివీస్ ఓటమితో దక్షిణాఫ్రికా సెమీఫైనల్‌కు చేరింది.**

**చెలరేగిన రచిన్, విలియమ్సన్**

ముందుగా కివీస్ ఓపెనర్లు కాన్వే (39 బంతుల్లో 35; 6 ఫోర్లు), రచిన్ రవీంద్ర తొలి వికెట్‌కు 68 పరుగులతో చక్కని ఆరంభమిచ్చారు. కాన్వే అవుటయ్యాక... రచిన్‌కు కెప్టెన్ విలియమ్సన్ జతయ్యాక పరుగుల వేగం పెరిగింది. ఇద్దరి స్ట్రోక్‌ప్లేతో బౌండరీలు మంచినీళ్ల ప్రాయంలా వచ్చేశాయి. 16వ ఓవర్లో జట్టు వంద పరుగులు చేరుకుంటే... కాసేపటికే 29 ఓవర్లోనే స్కోరు 200 దాటేసింది. ఆలోపే రవీంద్ర, విలియమ్సన్ చకచకా ఫిఫ్టీలు పూర్తిచేసుకొని శతకాలపై కన్నేశారు. ఈ క్రమంలో రచిన్ 88 బంతుల్లో సఫలం చేసుకోగా, విలియమ్సన్ 5 పరుగుల దూరంలోనే నిష్క్రమించాడు. దీంతో రెండో వికెట్‌కు 180 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తర్వాత వచ్చిన వారంతా తలా ఒక చేయి వేయడంతో కివీస్ స్కోరు 400 దాటింది. ఫిలిప్స్ (25 బంతుల్లో 41; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), చాప్‌మన్ (27 బంతుల్లో 39; 7 ఫోర్లు), మిచెల్ (18 బంతుల్లో 29; 4 ఫోర్లు, 1 సిక్స్), సాన్‌ట్నర్ (17 బంతుల్లో 26 నాటౌట్; 2 సిక్స్‌లు) మెరుగ్గా ఆడారు.


రచిన్

**ఫఖర్ విధ్వంసం**

వర్షంతో ఆగి..సాగిన మ్యాచ్‌లో చివరకు పాక్ విజయ లక్ష్యాన్ని డీఎల్ పద్ధతిలో 41 ఓవర్లలో 342 పరుగులుగా నిర్దేశించారు. అంటే సగటున ప్రతి ఓవర్‌కు 8 పరుగుల పైచిలుకే చేసుకుంటూ పోవాలి. ఇది వన్డేలో కొండంత లక్ష్యం. దీన్ని ఓపెనర్ ఫఖర్ జమాన్ విధ్వంసం కరిగించేలా చేసింది. మరో ఓపెనర్ షఫీక్ (4) వికెట్ పారేసుకున్నా... కెప్టెన్ బాబర్ ఆజమ్‌తో ధనాధన్ ఛేదనకు శ్రీకారం చుట్టాడు. 4 ఓవర్లలో 12/1 స్కోరుతో ఉన్నప్పుడు పాక్ ఇంకేం ఛేదిస్తుందిలే అనుకున్నారంతా! కానీ తర్వాత ఫఖర్ బ్యాట్ సిక్సర్లతో శివమెత్తడంతో న్యూజిలాండ్ ప్రధాన బౌలింగ్ దళమంతా కకావికలమైంది. ఒక ఓవర్లో 17, మరో ఓవర్లో 16, ఇంకో రెండు ఓవర్లలో 15 చొప్పున పరుగులు రావడంతో పాక్ స్కోరు ఒక్కసారిగా పుంజుకుంది. 20వ ఓవర్ రెండో బంతికే ఫఖర్ (63 బంతుల్లోనే) సెంచరీ పూర్తయింది. అప్పటికి జట్టు స్కోరు 145 పరుగులైతే ఇందులో వంద అతనొక్కడే చేశాడంతే ఫఖర్ బ్యాటింగ్ సునామీ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. బాబర్ కూడా 52 బంతుల్లో అర్ధ శతకం సాధించగా, 26వ ఓవర్లో మళ్లీ వానొచ్చింది. ఆ తర్వాత తిరిగి కొనసాగలేదు. చిత్రమేమిటంటే సోధి వేసిన 25వ ఓవర్లోనే బాబర్ ఒక సిక్స్, ఫఖర్ రెండు సిక్సర్లతో 20 పరుగులు పిండుకున్నారు. ఆ తర్వాత 3 బంతులకే ఆట ఆగిపోయింది. అంటే 25వ ఓవరే ఫలితాన్ని తలకిందులు చేసింది! ఆ ఓవర్ కంటే ముందు ఆగిపోతే కివీసే గెలిచేది!

**ప్రపంచకప్ పాయింట్ల పట్టిక**

| జట్టు | ఆ | గె | ఓ | పా | నె.ర.రే. |
|---|---|---|---|---|---|
| భారత్ | 7 | 7 | 0 | 14 | 2.102 |
| దక్షిణాఫ్రికా | 7 | 6 | 1 | 12 | 2.290 |
| ఆస్ట్రేలియా | 7 | 5 | 2 | 10 | 0.924 |
| న్యూజిలాండ్ | 8 | 4 | 4 | 8 | 0.398 |
| పాకిస్తాన్ | 8 | 4 | 4 | 8 | 0.036 |
| అఫ్గానిస్తాన్ | 7 | 4 | 3 | 8 | -0.330 |
| శ్రీలంక | 7 | 2 | 5 | 4 | -1.162 |
| నెదర్లాండ్స్ | 7 | 2 | 5 | 4 | -1.398 |
| బంగ్లాదేశ్ | 7 | 1 | 6 | 2 | -1.446 |
| ఇంగ్లండ్ | 7 | 1 | 6 | 2 | -1.504 |

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

**స్కోరు వివరాలు**

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్:** కాన్వే (సి) రిజ్వాన్ (బి) హసన్ 35; రచిన్ (సి) షకీల్ (బి) వసీమ్ 108; విలియమ్సన్ (సి) ఫఖర్ (బి) ఇఫ్తికార్ 95; మిచెల్ (బి) రవూఫ్ 29; చాప్‌మన్ (బి) వసీమ్ 39; ఫిలిప్స్ (బి) వసీమ్ 41; సాన్‌ట్నర్ నాటౌట్ 26; లాథమ్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 26; **మొత్తం (50 ఓవర్లలో 6 వికెట్లకు) 401. వికెట్ల పతనం:** 1-68, 2-248, 3-261, 4-318, 5-345, 6-388. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 10-0-90-0, హసన్ అలీ 10-0-82-1, ఇఫ్తికార్ 8-0-55-1, రవూఫ్ 10-0-85-1, వసీమ్ 10-0-60-3, సల్మాన్ 2-0-21-0. **పాకిస్తాన్ ఇన్నింగ్స్:** షఫీక్ (సి) విలియమ్సన్ (బి) సౌతీ 4; ఫఖర్ నాటౌట్ 126; బాబర్ నాటౌట్ 66; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (25.3 ఓవర్లలో వికెట్ నష్టానికి) 200/1. వికెట్ల పతనం:** 1-6, **బౌలింగ్:** బౌల్ట్ 6-0-50-0, సౌతీ 5-0-27-1, సాన్‌ట్నర్ 5-0-35-0, ఫిలిప్స్ 5-1-42-0, ఇష్ సోధి 4-0-44-0, మిచెల్ 0.3-0-1-0.

## హార్దిక్ పాండ్యా అవుట్

**జట్టులోకి ప్రసిధ్ కృష్ణ**



**కోల్‌కతా:** టోర్నీ కీలక దశలో భారత్‌కు అనూహ్య షాక్ తగిలింది. బంగ్లాతో మ్యాచ్‌లో గాయపడిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తిగా కోలుకోలేదు. దాంతో అతను మిగతా మ్యాచ్‌లలో ఆడే అవకాశం లేకుండా టోర్నీనుంచి పూర్తిగా తప్పుకున్నాడు. టోర్నీలో ఆడిన నాలుగో మ్యాచ్‌లో పాండ్యా మడమకు గాయమైంది. అతని స్థానంలో సరిగ్గా అదే తరహా ఆల్‌రౌండర్ భారత్‌కు అందుబాటులో లేడు. దాంతో పేసర్ ప్రసిధ్ కృష్ణను వరల్డ్ కప్ టీమ్‌లోకి ఎంపిక చేశారు.

# ఇంగ్లండ్ ఖేల్ ఖతం

- మళ్లీ ఓడిన డిఫెండింగ్ చాంపియన్
- 33 పరుగులతో ఆస్ట్రేలియా గెలుపు
- సెమీస్‌కు చేరువైన కంగారూలు



**అహ్మదాబాద్:** డిఫెండింగ్ చాంపియన్, టోర్నీ ఫేవరెట్‌లలో ఒకటైన ఇంగ్లండ్ ప్రపంచకప్ నుంచి అధికారికంగా నిష్క్రమించింది. వరుసగా ఐదో ఓటమితో... మొత్తం 6 పరాజయాలతో ఆ జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. మరో వైపు ఐదు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియా ఆరంభ దశలో తడబడినప్పటికీ తర్వాత జూలు విదిల్చింది. క్రమంగా గెలుపుబాట పట్టి ప్రత్యర్థుల ఆట కటిస్తూ సెమీస్‌కు మరింత చేరువైంది. శనివారం జరిగిన పోరులో ఆసీస్ 33 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ముందుగా ఆసీస్ 49.3 ఓవర్లలో 286 పరుగుల వద్ద ఆలౌటైంది. లబుషేన్ (83 బంతుల్లో 71; 7 ఫోర్లు), కామెరాన్ గ్రీన్ (52 బంతుల్లో 47; 5 ఫోర్లు), స్మిత్ (52 బంతుల్లో 44; 3 ఫోర్లు) రాణించారు. తర్వాత ఇంగ్లండ్ 48.1 ఓవర్లలో 253 పరుగులకే ఆలౌటైంది. బెన్ స్టోక్స్ (90 బంతుల్లో 64; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), డేవిడ్ మలాన్ (64 బంతుల్లో 50; 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించారు. మొయిన్ అలీ (43 బంతుల్లో 42; 6 ఫోర్లు), వోక్స్ (33 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆడమ్ జంపా (3/21), స్టార్క్(2/66), హాజల్‌వుడ్ (2/49), కమిన్స్ (2/49) సమష్టిగా ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

టోర్నీ తొలి మ్యాచ్‌లో గత ఫైనలిస్ట్ న్యూజిలాండ్ చేతిలో 9 వికెట్ల తేడాతో ఓడిన ఇంగ్లండ్.. తర్వాతి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై మాత్రమే 137 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా అఫ్గనిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియాల చేతిలో ఓడింది. నామమాత్రమైన చివరి మ్యాచ్‌లో ఆ జట్టు బుధవారం నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. 2015 ప్రపంచకప్‌లో చెత్త ప్రదర్శనతో లీగ్ దశలోనే నిష్క్రమించిన ఇంగ్లండ్ ఆ జట్టు వన్డేల్లో ఒక్కసారిగా స్వరూపం మార్చుకుంది. భీకర ఆటతో తర్వాతి నాలుగేళ్ల పాటు వన్డే క్రికెట్‌ను శాసించి 2019లో జగజ్జేతగా నిలిచిన టీమ్ ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత మళ్లీ పతనావస్థకు చేరి మరో సారి 2015కు ముందు రోజులను గుర్తుకు తెచ్చింది.

**స్కోరు వివరాలు**

**ఆస్ట్రేలియా ఇన్నింగ్స్:** హెడ్ (సి) రూట్ (బి) వోక్స్ 11; వార్నర్ (సి) విల్లీ (బి) వోక్స్ 15; స్మిత్ (సి) అలీ (బి) రషీద్ 44; లబుషేన్ (ఎల్బీ) (బి) వుడ్ 71; ఇంగ్లిస్ (సి) అలీ (బి) రషీద్ 3; గ్రీన్ (బి) విల్లీ 47; స్టొయినిస్ (సి) బెయిర్‌స్టో (బి) లివింగ్‌స్టోన్ 35; కమిన్స్ (సి) మలాన్ (బి) వుడ్ 10; స్టార్క్ (సి) అలీ (బి) వోక్స్ 10; జంపా (సి) బట్లర్ (బి) వోక్స్ 29; హాజల్‌వుడ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (49.3 ఓవర్లలో ఆలౌట్) 286. వికెట్ల పతనం:** 1-11, 2-38, 3-113, 4-117, 5-178, 6-223, 7-241, 8-247, 9-285, 10-286. **బౌలింగ్:** విల్లీ 10-1-48-1, వోక్స్ 9.3-0-54-4, వుడ్ 10-0-70-2, లివింగ్‌స్టోన్ 6-0-42-1, మొయిన్ అలీ 4-0-28-0, రషీద్ 10-0-38-2.

**ఇంగ్లండ్ ఇన్నింగ్స్:** బెయిర్‌స్టో (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 0; మలాన్ (సి) హెడ్ (బి) కమిన్స్ 50; రూట్ (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 13; స్టోక్స్ (సి) స్టొయినిస్ (బి) జంపా 64; బట్లర్ (సి) గ్రీన్ (బి) జంపా 1; మొయిన్ అలీ (సి) వార్నర్ (బి) జంపా 42; లివింగ్‌స్టోన్ (సి) సబ్-అబాట్ (బి) కమిన్స్ 2; వోక్స్ (సి) లబుషేన్ (బి) స్టొయినిస్ 32; విల్లే (సి) జంపా (బి) హాజల్‌వుడ్ 15; రషీద్ (సి) ఇంగ్లిస్ (బి) హాజల్‌వుడ్ 20; వుడ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (48.1 ఓవర్లలో ఆలౌట్) 253. వికెట్ల పతనం:** 1-0, 2-19, 3-103, 4-106, 5-169, 6-174, 7-186, 8-216, 9-253, 10-253. **బౌలింగ్:** స్టార్క్ 10-0-66-2, హాజల్‌వుడ్ 9.1-1-49-2, కమిన్స్ 10-1-49-2, జంపా 10-0-21-3, హెడ్ 5-0-28-0, స్టొయినిస్ 4-0-34-1.

## భారత్‌కు కాంస్యం



**జొహర్‌బాహ్రు (మలేసియా):** సుల్తాన్ జొహర్ కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత కుర్రాళ్ల జట్టు కాంస్య పతకం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 6-5తో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై గెలిచింది. రెగ్యులర్ టైమ్‌లో ఇరుజట్లు 3-3తో సమంగా నిలిచాయి. అరుణ్ సహాని (11వ ని.), పూవన్న (42వ ని.), ఉత్తమ్ సింగ్ (52వ ని.) భారత్‌కు గోల్స్ చేసిపెట్టగా, పాక్ జట్టులో సూఫియాన్ ఖాన్ (33వ ని.), అబ్దుల్ ఖయ్యూమ్ (50వ ని.), షాహిద్ (57వ ని.) గోల్ చేశారు. తర్వాత పెనాల్టీ షూటౌట్‌లో సడెన్‌డెత్‌లో గోల్ కీపర్ మోహిత్... షాహిద్ గోల్ ప్రయత్నాన్ని అడ్డుకొని భారత్‌ను గెలిపించాడు.

## ఫైనల్లో భారత మహిళలు

**ఆసియా చాంపియన్స్ ట్రోఫీ హాకీ**



**రాంచీ:** మహిళల హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీస్‌లో భారత్ 2-0 గోల్స్ తేడాతో దక్షిణ కొరియాపై విజయం సాధించింది. భారత్ తరఫున సలీమా టెటె 11వ నిమిషంలో ఫీల్డ్ గోల్ సాధించగా....19వ నిమిషంలో పెనాల్టీ ద్వారా వైష్ణవి విఠల్ ఫాల్కే గోల్ నమోదు చేసింది. ఆసియా క్రీడల రజతపతక విజేత కొరియా తీవ్రంగా పోరాడినా ఒక్క గోల్ కూడా నమోదు చేయలేకపోయింది. మరో సెమీస్‌లో జపాన్ 2-1తో చైనాను ఓడించింది. నేడు జరిగే ఫైనల్లో చైనాతో భారత్ తలపడుతుంది.

## అర్జున్ గేమ్ డ్రా

**ఐల్ ఆఫ్ మ్యాన్ (ఇంగ్లండ్):** గ్రాండ్ స్విస్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్‌కు తొమ్మిదో రౌండ్ గేమ్‌లో డ్రా ఎదురైంది. స్లొవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడొసీవ్‌తో తలపడిన అర్జున్ గేమ్‌ను డ్రాగా ముగించాడు. దీంతో అర్జున్ 6.5 పాయింట్లతో ఉమ్మడిగా అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. మిగతా పోటీల్లో ఆర్. ప్రజ్ఞానంద (5.5)... రినట్ జుమబయెవ్ (కజకిస్తాన్; 4.5)పై గెలుపొందగా, పెంటేల హరికృష్ణ (5) ఆర్మేనియాకు చెందిన హ్రాంట్ మెల్కుమియాన్ (4)పై విజయం సాధించాడు. మహిళల విభాగంలో ప్రజ్ఞానంద సోదరి ఆర్. వైశాలి (7) సంచలన ఆటతీరుతో స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతోంది. బల్గేరియాకు చెందిన మాజీ ప్రపంచ చాంపియన్ అంటోనెటా స్టెఫనోవా (6)ను వైశాలి కంగుతినిపించింది.

# సినిమా


హన్సిక

## నా మనసుకు దగ్గరైన కథ ఇది

**- హన్సిక**

హన్సిక టైటిల్ రోల్ చేసిన ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ 'మై నేమ్ ఈజ్ శృతి'. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ కానుంది. శనివారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు శ్రీనివాస్ గౌడ్, దర్శకుడు అశోక్ అతిథులుగా హాజరై, ఈ సినిమా హిట్టవ్వాలన్నారు. హన్సిక మాట్లాడుతూ– ''మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ ఫిల్మ్ ఇది. నా మనసుకు దగ్గరైన కథ. దర్శకుడు శ్రీనివాస్‌గారు ఎంతో కష్టపడ్డారు. ప్రభాకర్‌గారు రాజీ పడకుండా నిర్మించారు. ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులు నన్ను మరోసారి ఆదరిస్తారని నమ్ముతున్నాను'' అన్నారు. ''నేను కొత్త దర్శకుడిని అయినా కథను నమ్మి, నన్ను ప్రోత్సహించిన హన్సికగారికి, సపోర్ట్ చేసిన ప్రభాకర్‌గారికి, సహకరించిన సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు'' అన్నారు శ్రీనివాస్ ఓంకార్. ''ప్రత్యేక శ్రద్ధతో ఈ సినిమా చేసిన హన్సికకు థ్యాంక్స్'' అన్నారు ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్క్ కె రాబిన్, ఎడిటర్ చోటా కె ప్రసాద్, కెమెరామేన్ కిశోర్, కో ప్రొడ్యూసర్ బండి పవన్ కుమార్, లైన్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.


రీతూ వర్మ
విక్రమ్

## కరిచే కళ్లే చూసి...

విక్రమ్, రీతూ వర్మ జంటగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'ధృవ నక్షత్రం'. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ సినిమా తొలి భాగం 'ధృవ నక్షత్రం: చాప్టర్ 1 యుద్ధకాండం' ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని 'కరిచే కళ్లే చూసి కుదేలయ్యానయ్యా..' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు హ్యారీస్ జయరాజ్ స్వరపరచిన ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యం అందించగా, శ్రీలేఖా పార్థసారధి పాడారు.


కాజల్ అగర్వాల్

## సమ్మర్‌లో సత్యభామ

కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో, నవీన్ చంద్ర, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ ఫిల్మ్ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకత్వంలో బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపెల్లి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకుడిగా వ్యవహరిస్తుండటంతో పాటు స్క్రీన్ ప్లే కూడా అందించారు. కాజల్ అగర్వాల్ పోలీసాఫీసర్‌గా నటిస్తున్న ఈ చిత్రం టీజర్‌ను దీపావళికి రిలీజ్ చేయనున్నట్లుగా యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా నిర్మాత బాబీ తిక్క మాట్లాడుతూ– ''ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది. ఈ నెల రెండో వారంలో కొత్త షెడ్యూల్‌ను ఆరంభిస్తాం. సమ్మర్‌లో ఈ సినిమాను విడుదల చేసేలా సన్నాహాలు చేస్తున్నాం'' అని అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల, సహనిర్మాత: బాలాజీ.

## మా కష్టాన్ని మర్చిపోయే విజయం లభించింది

**- వంశీ నందిపాటి**


వంశీ, 'బన్నీ' వాసు, రాజేశ్, కామాక్షి, అనిల్, గౌరీకృష్ణ

'సత్యం' రాజేశ్, కామాక్షీ భాస్కర్ల ప్రధాన తారాగణంగా రూపొందిన హారర్ అండ్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మా ఊరి పొలిమేర 2'. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో గౌరీకృష్ణ నిర్మించిన ఈ చిత్రాన్ని పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ నెల 3న రిలీజ్ చేశారు. శనివారం జరిగిన ఈ సినిమా సక్సెస్ మీట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత 'బన్నీ' వాసు మాట్లాడుతూ– ''ఈ సినిమా కోసం వంశీ, గౌరీకృష్ణ చాలా కష్టపడ్డారు. ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఆనందంగా ఉంది'' అన్నారు. ''మా ఊరి పొలిమేర 1' ఓటీటీలో విడుదలైనా, పార్ట్ 2 థియేటర్స్‌లో రిలీజై ఇంతటి ఘనవిజయం సాధించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా రిలీజ్ కోసం గౌరీకృష్ణ ఎంత కష్టపడ్డారో మాకు తెలుసు. మమ్మల్ని ప్రోత్సహించిన 'బన్నీ' వాసు, వంశీగార్లకు ధన్యవాదాలు'' అన్నారు 'సత్యం' రాజేశ్, అనిల్ విశ్వనాథ్. ''ఈ సినిమా విషయంలో మూడు రోజుల నుంచి మేం చాలా కష్టపడ్డాం. ఆ కష్టాన్ని మర్చిపోయేలా మంచి విజయం దక్కడం హ్యాపీగా ఉంది'' అన్నారు వంశీ నందిపాటి. ''కలెక్షన్స్ రిపోర్ట్స్ చూసి హ్యాపీగా ఉన్నాం'' అన్నారు కామాక్షి.

## ఓ ఆత్మ ప్రతీకారం


నిషా, శ్రీ హర్ష

వీర్, శ్రీ హర్ష, నిషా, ఖుషి ముఖ్య తారలుగా తోట కృష్ణ దర్శకత్వంలో కేవీ పాపారావు నిర్మించిన 'చండిక' ఈ నెలలోనే రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో తోట కృష్ణ మాట్లాడుతూ– ''ఓ ఆత్మ ప్రతీకారం తీర్చుకునే విధానాన్ని కొత్తగా చూపించాం. ఈ చిత్రంలో నిర్మాత గురురాజ్ ఓ కీలక పాత్ర చేశారు'' అన్నారు. ''ఈ సినిమాకు నేనే కథ రాశాను'' అన్నారు చిత్రనిర్మాత కేవీ పాపారావు. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ విన్, కెమెరా: నగేశ్.


కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి

## కొత్త కాన్సెప్ట్‌తో తీశాం

**- కార్తీక్ రాజు**

కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అథర్వ'. మహేశ్ రెడ్డి దర్శకత్వంలో నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో సుభాష్ నూతలపాటి నిర్మించారు. ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ డిసెంబరు 1న రిలీజ్ చేయనుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో కార్తీక్ రాజు మాట్లాడుతూ– ''కొత్త కాన్సెప్ట్‌తో తీసిన సినిమా ఇది. నాకు తెలిసి ఇండియాలో ఈ తరహా సినిమా ఇప్పటివరకు రాలేదు'' అన్నారు. ''ఒక కేసుకి ఎంతో ముఖ్యమైన క్లూస్‌ని గుర్తించే క్లూస్ డిపార్ట్‌మెంట్ గురించిన సినిమా ఇది. ఇందులో బయోమెట్రిక్ అనలిస్ట్‌గా కార్తీక్ రాజు, జర్నలిస్ట్‌గా సిమ్రాన్ చౌదరి నటించారు'' అన్నారు మహేశ్ రెడ్డి. ''సినిమాల పట్ల ఎంతో తపన ఉన్న వాళ్లు కలిసి కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది'' అన్నారు సుభాష్ నూతలపాటి. ''చాలా ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమా చేశాం. దయచేసి థియేటర్స్‌లో చూడండి'' అన్నారు సిమ్రాన్ చౌదరి.

# పెళ్ళిచూపులు

## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

## వధువు కావలెను



రెడ్డి/బిఎ/ హై ప్రొఫైల్స్ / 27 / బిజినెస్, 70 Crores ప్రాపర్టీ. *రెడ్డి/28/ఆస్ట్రేలియా. *రెడ్డి, టిటోర్స్, 41, 24 Lakhsతో జాబ్, మంచి ప్రాపర్టీ. *రెడ్డి, 52, లేట్, CA, 1 Crore సాలరీ. వాట్సాప్ 9347668696 (Elite Marriages) [HA-12521]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్ & ఫ్యామిలీ /45/5'10"/MBA, BE/SWE/SL.PM/ కోట్ల ఆస్తి గల వరునికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. 8367619529, 9515349877 [HA-12521]

డైవర్సీ/2వ పెళ్లి / 38yrs / Govt.ఎంప్లాయ్/ 2,50,000/-PM/ వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK ) సంప్ర : 9959815362 [H-793611]

హిందూ /మాల/SC/Any/45/5'6"/PG/ 1st మ్యారేజ్ హైదరాబాద్ బాగా స్థిర పడిన వరునికి/1st మ్యారేజ్ వధువు కావలెను Ph: 8500813885 [H-793611]

రజక/కట్నం ప్రసక్తిలేదు/M.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/ రైల్వే/ 85,000/- PM/ 5'9" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14119]

యాదవ/B.Tech (మెకానికల్)/ C.Govt. ఇంజినీర్/HAL/ 12 Lakhs P.A/5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-14119]

SC మాల/కట్నప్రసక్తిలేదు / B.Tech / C. Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./ 80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14119]

క్రిస్టియన్ మాల/ కట్నప్రసక్తిలేదు/28/5'8"/ M.Tech/ C.Govt. Jr. ఇంజినీర్ / రైల్వే/ 80,000/-pm / అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14119]

రెడ్డి/35y/5'8"/ డిగ్రీ/ సొంత ఇల్లు/ 20 ఎకరాల పొలం/ 8 కోట్ల ప్రాపర్టీ కలిగిన OnlySON కి మిడిల్‌క్లాస్ అమ్మాయి కావలెను. కుల, కట్న ప్రసక్తిలేదు. డైరెక్ట్ No Brokers. Ph: 8897213126, 8019468462 [H-793425]

కాపు / కుల పట్టింపు లేదు / కట్న పట్టింపు లేదు/ 45/ 5'10"/ PG/ కోట్ల ఆస్తి గల వరుడుకి వధువు కావలెను. 8367619529 [HA-14130]

గౌడ/గుడ్ లుకింగ్/28/5'9"/PG/నెలకు 1 లక్ష /కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. 8367619529 [HA-14130]

మాల/గుడ్ లుకింగ్/38/5'8"/ డిగ్రీ/ గుడ్ జాబ్/సొంత ఇల్లు/గుడ్ ఫ్యామిలీ / కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. 8367619529 [HA-14130]

## K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

### వధువు కావలెను

Reddy/Divorcee *B.Tech / MBA / Business/1981/5'8"/500Cr *1979/5'9"/ 300 Cr *1994/5'10"/300Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/Divorcee *B.Tech / MS/H1 / USA /1985/ 5'11"/ 120K/15Cr*1992/ 6'/95K/ 30Cr *1986/6'/ 220K /20Cr.Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/Divorcee / B.Tech (IIT) / MS/H1/ USA *1995/ 5'10"/20Cr *1992/6'/200 K/ 20 Cr *USA Citizen/1974/5'11"/50Cr. * Cont: K.C. Reddy Ph: 9347807015/9849321309

Reddy/Divorcee *MBBS / PG *1994/ 5'9"/ 50Cr *1985/5'10"/20Cr *USA-Doc/1982/ 5'8"/20Cr. * Cont : K.C. Reddy/Ph:9347807015/9849321309

Reddy/Divorcee/Business/B.Tech/1988/5'8"/ 20Cr *1986/5'5"/1000Cr * 1976/ 5'10"/50Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Divorcee / B.Tech(NIT) MBA (IIT)/ 1988/5'7"/42L/yr *1984/5'11"/20L/yr *1986/ 5'11"/10L/M/25Cr. *Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS / Australia *1995/6'/ 30Cr *1996/ 6'/ 25Cr/1994 / 5'11"/50Cr *1990/ 5'9"/10Cr*1991/5'10"/20C. * Cont : K.C. Reddy- Hyd- Ph: 9347807015

Reddy/B.Tech / MS / Canada *1992/6'/ 30Cr *1994/5'10"/100K/20Cr *UK/MS/ 1994/5'11"/1.5Cr/yr/10Cr. * Cont: K.C. Reddy-Hyd Ph: 9347807015/ 9849321309

Reddy/Business/B.Tech/MBA/1995/6'/100 Cr *1991/5'11"/200Cr *1990/6'/1000Cr *1989/ 5'11"/500Cr *2001/5'8"/1000Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/MD/ DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

### వరుడు కావలెను

Reddy/Divorcee / MBBS / PG *1991/ 5'2"/40Cr *1986/5'4"/5Cr *1990/5'3" * 1994/5'5"/50Cr *1986/5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd Ph: 9347807015

Reddy/Divorcee/MBBS/PG *1986/ 5'4"/ 30Cr *B.Tech/1993/5'4"/10Cr *1991/5'4"/ 15Cr *1988/5'6"/30Cr *MD/1991/5'4"/ 10Cr. * Cont: K.C. Reddy/9347807015

Reddy/Divorcee *B.Tech/1991/5'4"/10Cr *1985/5'5" / 400Cr *1987/5'6"/20Cr *1984/ 5'1"/20Cr *1990/5'6"/10Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/ Divorce *B.Tech / MS / H1/USA *1992/5'6"/10Cr *1995/5'5"/8Cr *1993/5'7"/ 15Cr *1985/5'6"/90K. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee / USA Doctor *1992/ 5'3"/9Cr *1995/5'5" MS/USA/1987/5'8" *1985/5'4"/80K *1986/5'6"/30Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Divorcee/MBBS / PG *1993/5'8"/ 40Cr *B.Tech/1993/5'6"/50Cr *1986/5'6"/ 20Cr *CA/1989/5'5"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/1996/5'7" / 50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1992 / 5'3"1 / 2"/40Cr / *BA/1988/5'3"/200Cr *B.Tech/1990/ 5'3"/ 50Cr *1987/5'5"/100Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/MBBS / PG *1995/5'5" / 100Cr *1994/5'6"/100Cr *1998/5'7"/50Cr *1997/ 5'6"300Cr *1996/5'5"/70Cr * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1994/5'4"/10 Cr *1997/5'5"/10Cr *1997/5'8"/12Cr *1998/ 5'4"/30Cr *1996/5'5"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

[D-830]

క్రిస్టియన్/ 2వ పెళ్ళి/కులప్రసక్తి లేదు/ B.Tech/SWE/ 1,30,000/- PM/5'10" ఎత్తు/40 సం॥ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9550650024. [HA-14132]

దేవాంగ (Caste No bar)/40yrs/5'5"/ Fair/M.Tech/MCA/IRPM వరుడునకు చదువు కున్న, దైవభక్తి గల సాంప్రదాయ కుటుంబంలో వధువు కావలెను. (డైరెక్ట్) సంప్ర : 7036361292 [HA-31132]

సున్నీ ముస్లిం /45 / (PhD) Separated. Well Settled వరునికి మంచి మనస్తత్వం గల వధువు కావలెను. కాల్ డైరెక్ట్. 7997555575 [HA-3437]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7" ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజినీర్ వధువు గా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

కులపట్టింపు లేదు/హిందూ/: డైవర్సీ/39/ 5'8" B.Tech/ Hyd/ Job-MNC/ Own House. 2ndL. మ్యారేజ్/ Widow వధువు కావలెను. నో బ్రోకర్స్- WhatsApp/ Call: 9381744568. [K- 1185668]

## అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి )

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

### వధువు కావలెను

రెడ్డి New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 28, 5' 10", Cloud Architect, 20 Crores, USA.Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 30, 5' 11", SWE, 138 K, H1, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

### వరుడు కావలెను

రెడ్డి Dallas, BE, MS, 24, 5' 4", 100 Crores, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Florida, BE, MS, 28, 5' 6", SWE, 120 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 4", SWE, 10 L P/A, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, 27, 5' 5", SWE, 120 K, 2 Crores, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.




రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE (NIT), MS, 30, 5' 9", Data Engineer, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA (IIM), 32, 5' 10", 34 L P/A, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce Business, MBBS, MS, 36, 6', 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి , BE, 26, 5' 3", 6 L P/A, 2 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", SWE, 129 K, 4 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Texas, BE, MS, 27, 5' 8", Data Engineer, 110 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BDS, MPH (USA), 35, 5' 6", 8.5 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


LETTER

★★

ఎరుకల, నెలకు 40000 రైల్వే పెన్షన్ తీసుకుంటున్న 63 సం॥లు. 42 నుండి 50 మధ్య ఉన్న ఏ బాదర బందీలేని 5th అంతగా చదువు లేని ఎరుపు రంగు వధువు కావలెను. 80089 75044 [B-1206354]

డైరెక్ట్ : 45/ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి, కుల, మత, వయస్సు ప్రసక్తి లేని వధువు కావలెను. ఇల్లరికం అయిన OK. డైరెక్ట్: 83417 12438. [L-781107]

## వరుడు కావలెను



డైవర్సీ/2వ పెళ్లి / 37yrs/ Govt. ఎంప్లాయ్/ 2,00,000/-PM/వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర :8332006483 [H-793611]

రెడ్డి/30Y/ కుల పట్టింపులేదు/1st మ్యాప్/ ఫెయిర్/ Govt.ఎంప్లాయ్ 80K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, వ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-793484]

రెండవ పెళ్ళి/విడో/45y/ District అగ్రికల్చర్ ఆఫీసర్/1L p/m Own House/ 20 ఎ॥ ల్యాండ్స్/ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8019657451 [H-793518]

కాపు/24y/5'5"/MBA/Accounts Manager/ 70,000/-pm/ కోట్ల ప్రాపర్టీ, వెల్‌సెటిల్ ఫ్యామిలీ గల ఏకైక వధువుకు వరుడు కావలెను (రెడ్డి Also Ok). Ph: 9553652167 [H-793518]

రజక/B.Tech/C.Govt.ట్యాక్స్ ఆఫీసర్/ Income Tax Dept/65,000/-PM/5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 7013449343 [HA-12521]

రెడ్డి/2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు:30, ఎత్తు: 5'4"/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-12521]

రెడ్డి/Widow/52yrs/5'4"/ సొంత ఇల్లు/ రెంట్లు/బిజినెస్/అగ్రికల్చర్ ల్యాండ్స్/Fd కుల పట్టింపు లేని వధువుకి వరుడు కావలెను. Ph: 8185043391 [HA-12521]

రెడ్డి/28y/5'5"/B.E/18L P/A /డైవర్సీ/ 3 ఎ॥ ఫాంల్యాండ్/ 2 సం॥ పాప, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-793518]

రెండవ పెళ్ళి/విడో/48y/ తిరుపతి/Own House (Rents)/ Well Settled/ Own ల్యాండ్స్ గల ఏ బాధరాబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-793518]

రెడ్డి/విడో/ఒంటరి/Nellore / 52Y / Own Tails Showroom/క్లాత్ షో రూం/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (మనీ సపోర్ట్) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-793611]

కాపు/ 40yr/ కుల పట్టింపు లేదు / 2nd మ్యాప్ / Govt.ఎంప్లాయ్/65K (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర :9492081545 [H-793611]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14119]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (సివిల్)/ Govt. A.E.E/ ఇరిగేషన్ Dept./ 10 Lakhs PA/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9703978131 [HA-14119]

వడ్డెర/M.Sc/ Govt. Jr. Asst./ ఇన్‌కమ్ ట్యాక్స్ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14119]

రెడ్డి/30y/5'4" / Fair / M.Tech / 26L P/A / Own House & Plots గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-793518]

క్రిస్టియన్ మాల/ 25 / 5'4" / M.Sc/ Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept./ 50,000/-pm అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14119]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్/పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14119]

వైశ్య/37y/5'6" / G. Employee / 1 లక్ష నెలకు/Widow/ 10 Acres తోట, Well Settled వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7396608019, 8019484384 [H-793425]

రెడ్డి/49y/5'3"/ బిజినెస్/ 10 కోట్ల ప్రాపర్టీ/Well Settled వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. పిల్లలున్నా Ok. Ph: 8019484384, 7396608019 [H-793425]

రెడ్డి/25y/5'6"/ 2 లక్షలు నెలకు/ 80 కోట్ల Well Settled వధువుకి వరుడు కావలెను. LOCAL/ ABROAD MATCHES కావలెను. డైరెక్ట్. No Brokers. Ph: 8019468462 [H-793425]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకు వరుడు కావలెను. Own ఫ్యాక్టరీ/2 L/ సొంత ఇల్లు/ 58Y/ విడో/5'4"/ ఎవరు లేరు/ ఒంటరి వధువు. Ph: 7780355650 [H-793484]

FC విడో/55Y/Govt. Nurse/ 80K PM/ సొంత ఇల్లు/ 2 Acres ల్యాండ్ కలిగిన అందమైన వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 7416785025 [H-793484]

చౌదరి/55Y/ విడో/పెన్షనర్/సొంత ఇల్లు/అయిల్ బిజినెస్ పై మంచి ఆదాయం కలిగి ఆంధ్రాలో పొలాలు ఉన్న వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని బిజినెస్ చూసుకోగలిగే వరుడు కావలెను. ఇల్లరికం Ok. Ph: 9030870823 [H-793484]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/40yrs/ M.Sc/ బ్యాంకు మేనేజర్ 1 లక్ష (pm), సొంత ఇల్లు+ కార్ పిల్లలులేని 100 కోట్ల ఆస్తి గల V. ఫెయిర్ వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). Ph: 8341454870 [H-793484]

కమ్మ/చాలా అందమైన / 25 / 5'5"/ B.Tech/ SWE/కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. US అయినా OK. Ph: 8367619529 [HA-14130]

బ్రాహ్మణ/2వ పెళ్లి/పిల్లలు లేరు/చాలా అందమైన/కుల పట్టింపు లేదు/36/5'5"/ B.Tech / MBA / గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-14130]

యాదవ/B.Tech టౌన్ ప్లానింగ్ ఆఫీసర్/Govt ఎంప్లాయి/40,000/- PM/29 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612. [HA-14132]

SC మాల/M.Tech/Govt గ్రూప్-2 ఆఫీసర్/ Asst కమర్షియల్ టాక్స్ ఆఫీసర్/60,000/- PM/5'4" ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698. [HA-14132]

వాల్మీకి బోయ/B.Tech/C.Govt. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్/80,000/- PM/5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618579861. [HA-14132]

హిందు మాదిగ/B.Tech/Govt.Asst Exg /RWS/40,000/- PM/5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు అందమైన వరుడు కావలెను. ఫోన్: 7032058965. [HA-14132]

చాత్తాద శ్రీవైష్ణవ/ 25 /5'2"/ MD Radiology/ 2nd Year, Seaks MD/MS/MDS Alopathy, 26-30 సం॥ గల వరుడు కావలెను. 8977064455 [H-189444]

బ్రాహ్మణ/27/ఇంటర్/నియోగులు/శ్రీవత్సస / 29/ఇంటర్ / పేద వధువులకు, బ్రాహ్మణ వరులు కావలయును. పురోహిత్యము/ ప్రైవేట్ జాబ్/OK. సం.ప్ర: 89855 80896 [L-798885]

★★

గౌడ్/27/5'1"/B.Tech/సాఫ్ట్‌వేర్ / BLR *28/5'3"/ B.Tech/SWE /BLR / 25L *28/5'3"/BE/Senior Associate /15L/BLR *30/5'6"/BE/SWE/BLR/33L *34/5'4"/M.Tech/Govt. Lecturer/APఅమ్మాయిలకు తగిన గౌడ అబ్బాయిలు కావలెను. సంప్ర: "శుభమస్తు" DSNR, Hyd. S. రాములు గౌడ్ 8790690709 [H-793379]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14120]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14120]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14120]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14120]

మైత్రి రెడ్డి మ్యారేజ్ బ్యూరో Only Reddys, 5 కోట్ల నుండి 300 కోట్ల MATCHES చూడబడును. FAST SETTLEMENT G.S. REDDY. Ph: 8897213126 [H-793425]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

ధ్రువ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★

కుల పట్టింపులు లేని 1,2 & Late వరునికి / వధువునకు & ఇంకా పెళ్లికాని (రెడ్డి కులం) వరులకు & పేదింటి వధువులకు పెళ్లి సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. Ph: 8019965137 / 8121065137 [H-788389]

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-546]

## వేదికలు



నేడే వివాహ పరిచయ వేదిక. అన్ని కులాల వారికి Hyd, విజయవాడ, వైజాగ్, 3pm - 6pm @ AC హాల్, 30,000 ప్రొఫైల్స్‌తో, "పర్సనల్ అసిస్టెన్స్ సౌకర్యం కలదు. Ph: 8885410555, 8885073555 [HA-14119]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14120]



---

## బహుజనులను అణగదొక్కేందుకు బాబు కుట్ర



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: తమ అవినీతి, అక్రమాలపై గొంతెత్తుతున్న బహుజనులను అణగదొక్కేందుకు బాబు అండ్‌కో ఆధ్వర్యంలో కులవాదులు కుట్రలకు తెగబడుతున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,133వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో పేదవాడికి జానెడు జాగా రాకుండా కోర్టుల్లో వందలాది కేసులు ఎందుకు వేయించారో చెప్పి చంద్రబాబు అండ్‌కో జనంలోకి రావాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానాలను సైతం మోసగించేందుకు వీరు ఎంతకైనా తెగిస్తారనేందుకు.. అనారోగ్యం సాకు చూపి తాత్కాలిక బెయిల్‌పై బాబు బయటకు రావడమే నిదర్శనమని ధ్వజమెత్తారు. నాయకులు పెరికే వరప్రసాద్, ఈపూరి ఆదాం, పులి దాసు, మాదిగాని గురునాథం, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

## జల భద్రతతోనే సుస్థిర సాగు

- ఆ దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఐసీఐడీ సిల్వర్ జూబ్లీ కాంగ్రెస్‌లో ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి



సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: గోదావరి మిగులు జలాలను కృష్ణా, పెన్నా బేసిన్‌లకు మళ్లించడం, యాజమాన్య పద్ధతుల ద్వారా నీటి వృథాకు అడ్డుకట్ట వేయడం, భూగర్భజలాలను పరిరక్షించడం ద్వారా రాష్ట్రానికి జలభద్రత చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరుల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) సి.నారాయణరెడ్డి చెప్పారు. విశాఖపట్నంలో జరుగుతున్న ఐసీఐడీ (ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్) సిల్వర్ జూబ్లీ కాంగ్రెస్‌లో రాష్ట్రంలో జలవనరుల వినియోగం, సుస్థిర సాగునీటి నిర్వహణకు చేపట్టిన చర్యలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతినిధులకు వివరించారు. సదస్సులో ఆయన ఏం చెప్పారంటే..

- రాష్ట్రంలో ఐదు పెద్ద నదులు, 35 చిన్న నదులు ఉన్నాయి. సాగుకు యోగ్యంగా 2 కోట్ల ఎకరాలున్నాయి. ఇప్పటిదాకా 1.067 కోట్ల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం ఉంది. ఇందులో సాగునీటి ప్రాజెక్టుల కింద 90 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.
- రాష్ట్రంలో ఏడాదికి సగటున 967 మి.మీ.ల వర్షపాతం కురుస్తుంది. దీని పరిమాణం 1,811 టీఎంసీలు. ఇందులో 54.8 శాతం అంటే 617.34 టీఎంసీలు భూమిలోకి ఇంకుతాయి. 510.03 టీఎంసీలు ఉపరితలంలో ప్రవహిస్తాయి. మొత్తం ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యం 983.39 టీఎంసీలు.
- జలయజ్ఞం కింద 54 ప్రాజెక్టులు చేపట్టాం. ఇందులో 14 పూర్తిగా, రెండు పాక్షికంగా పూర్తయ్యాయి. వీటి ద్వారా కొత్తగా 49.8 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. 33.3 లక్షల ఎకరాలు స్థిరీకరిస్తాం. 1.17 కోట్ల మందికి తాగునీరు అందుతుంది.
- పోలవరం ప్రాజెక్టు ద్వారా 322.73 టీఎంసీలను వినియోగించుకుంటాం. 960 మెగావాట్ల జల విద్యుదుత్పత్తి అందుబాటులోకి వస్తుంది.
- దేశంలో మొదటిసారిగా 1863–70 సంవత్సరాలలో కేసీ (కర్నూల్-కడప) కెనాల్ ద్వారా తుంగభద్ర-పెన్నా నదులను అనుసంధానం చేశారు. గోదావరి నుంచి ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తుంటే.. కృష్ణాతో పాటు పెన్నా బేసిన్‌లో వర్షాభావం వల్ల ఏటా 100 నుంచి 500 టీఎంసీల కొరత ఏర్పడుతోంది.
- గోదావరి జలాలను కృష్ణా, పెన్నా నదులకు మళ్లించే పనులను దశలవారీగా చేపడతాం. శ్రీశైలం రిజర్వాయర్ గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు. రాయలసీమకు గ్రావిటీపై నీళ్లందించాలంటే.. గోదావరి జలాలను ఆ ఎత్తుకు ఎత్తిపోయాలి. తక్కువ ఖర్చుతో కృష్ణా, పెన్నా బేసిన్‌లకు నీటిని తరలించే విధానాలను సూచించాలని కోరుతున్నాం.
- రాష్ట్రంలో 1,254 పిజియోమీటర్లను ఏర్పాటు చేసి.. 15 లక్షల బోరుబావులను జియోట్యాగింగ్ చేసి భూగర్భజలాల వినియోగాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, పరిరక్షిస్తున్నాం. 2017తో పోలిస్తే 2022 నాటికి భూగర్భజలమట్టం 5.65 మీటర్లకు పెరిగింది. దేశంలో భూగర్భజలాల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది.
- నీటి వృథాకు అడ్డుకట్ట వేయడం కోసం పైప్డ్ ఇరిగేషన్ విధానాన్ని అమల్లోకి తెచ్చాం.
- 33.34 లక్షల ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా నీళ్లందిస్తున్నాం. దీనివల్ల 11.90 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు. 201.3 టీఎంసీలు ఆదా అవుతున్నాయి.
- చిన్ననీటివనరులను మరమ్మతు చేయడం, ఆధునీకరించడం ద్వారా వాటి నిల్వ సామర్థ్యాన్ని 84.5 టీఎంసీలకు పెంచి.. 6.9 లక్షల ఎకరాలకు నీళ్లందిస్తున్నాం.

## ఏపీలో నీటి యాజమాన్య పద్ధతులు భేష్

### సీడబ్ల్యూసీ చైర్మన్ కుష్విందర్ ఓరా ప్రశంసలు

- వాటర్ రీసైక్లింగ్‌పై భారత్ ప్రత్యేక దృష్టి
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యయం తగ్గించే ప్రయత్నాలు



సాక్షి, విశాఖపట్నం: ఏపీలో నీటి యాజమాన్య పద్ధతులు సత్ఫలితాలిస్తున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) చైర్మన్ కుష్విందర్ ఓరా కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొంటున్న నీటి కొరతపై ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ (ఐసీఐడీ) సదస్సులో విస్తృత స్థాయిలో చర్చ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఆయన ఐసీఐడీ సదస్సు జరుగుతోన్న విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సదస్సులో నీటి ఉత్పాదక పెంపునకు దోహదపడే అంశాలపై సిఫార్సులను ఆహ్వానించినట్లు తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావం నీటిపారుదల రంగంపై ఎక్కువగా ఉందని.. దీన్ని ఎదుర్కోవడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చ జరుగుతోందన్నారు. ఇటీవల కాలంలో కురిస్తే కుండపోత, లేదంటే వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, గణాంకాల ప్రకారం సగటు వర్షపాతం నమోదవుతున్నా సకాలంలో వానలు కురవకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్లు, జలవిద్యుత్‌కేంద్రాలను అకాల వరదలు దెబ్బతీస్తున్నాయని, దీంతో వాటి కట్టడాల పటిష్టత, డిజైన్లపై సమీక్షించాల్సి అవసరం ఉందన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం రానున్న రెండు మూడు దశాబ్దాలకు రుతుపవనాలు అనుకూలంగా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలు వృద్ధి చేయడం, నీటిని పొదుపుగా వాడడం తప్పనిసరైందన్నారు. వాటర్ రీసైక్లింగ్‌పై భారత్ ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఉప్పు నీటిని మంచినీటిగా మార్చే డిసాలినేషన్ ప్లాంట్లకు అధిక వ్యయం అవుతోందన్నారు. అందుకే మంచినీటి కొరత ఉన్న ప్రాంతాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రాధాన్యత ఉంటోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటి వ్యయం తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

## దిగుబడి వరిస్తోంది




సాక్షి అమలాపురం: వర్షాభావ పరిస్థితులు.. గోదావరి నదిలో అరకొరగా వచ్చిన ప్రవాహ జలాలు గోదావరి డెల్టాల్లో ఖరీఫ్‌కు కలిసొచ్చింది. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో వరి దిగుబడి వస్తోంది. వర్షాలు లేకున్నా ప్రభుత్వ యంత్రాంగం గోదావరి కాలువలకు సంవృద్ధిగా సాగునీరు అందించడంతో డెల్టాల్లో ప్రాంతాన్ని బట్టి 34 బస్తాలు (బస్తా 75 కేజీలు) నుంచి 48 బస్తాల వరకు దిగుబడి లభిస్తోంది. ఇప్పటికే కోతలు మొదలైన తూర్పు డెల్టాలోని రాయవరం, మండపేట, పశ్చిమ డెల్టా పరిధిలోని నిడదవోలు వంటి మండలాల్లో కొన్నిచోట్ల 48 బస్తాల వరకు దిగుబడిగా వస్తుండటంతో రైతులు సాగుపై ఆశలు పెట్టుకున్నారు. ఈశాన్యం వల్ల భారీ వర్షాలు, వాయుగుండాలు, తుపానులు రాకుండా ఉంటే ఈ ఖరీఫ్‌లో లాభాలు కళ్లజూస్తామని ఆయకట్టు రైతులు చెబుతున్నారు.

### ఉమ్మడి 'తూర్పు'లో 3.90 లక్షల ఎకరాలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ప్రస్తుతం 3.90 లక్షల ఎకరాల్లో వరి ఆయకట్టు ఉంది. కోనసీమ జిల్లాలో 1.58 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా.. అధికారుల అంచనా ప్రకారం ఇక్కడ 3.80 లక్షల టన్నులు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం డెల్టాలో ఖరీఫ్ దిగుబడి సగటున 28 బస్తాలు. కానీ.. కోనసీమ జిల్లాలో ఇక్కడ ఎకరాకు సగటున 32.50 బస్తాల వరకు దిగుబడి వస్తుందని అధికారుల చెబుతున్నారు. వాస్తవానికి ఈ జిల్లా పరిధిలో అంచనాలకు మించి దిగుబడి వస్తోంది. జిల్లాలోని ఆత్రేయపురంలో నిర్వహించిన పంట కోత ప్రయోగంలో ఎకరాకు సగటు 34 బస్తాల దిగుబడిగా తేలింది. రాయవరం మండలంలో వరి కోతలు ప్రారంభం కాగా.. ఇక్కడ 42 నుంచి 46 బస్తాల వరకు దిగుబడి వస్తోంది. జిల్లాలోని సముద్ర తీర ప్రాంత మండలాల్లో 32 బస్తాల నుంచి 35 బస్తాల వరకు దిగుబడి వస్తుందని అంచనా. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం పరిధిలో వరి కోతలు కొనసాగుతున్నాయి. ఇక్కడ సగటున 35 బస్తాల దిగుబడిగా వస్తుండగా.. పశ్చిమ డెల్టా పరిధిలోని పెరవలి మండలంలో 38 నుంచి 42 బస్తాల వరకు దిగుబడి వస్తోంది. కాకినాడ జిల్లాలో పిఠాపురం పరిధిలో ప్రాంతాన్ని బట్టి 32 నుంచి 40 బస్తాల వరకు పండింది. గత కొన్నేళ్లుగా ఖరీఫ్ సాగు అనుకున్న స్థాయిలో దిగుబడి రావడం లేదు. పంట కోతకు వచ్చే సమయంలో భారీ వర్షాలు రైతులను ముంచేస్తున్నాయి. పంట పండినా దిగుబడి రావడం లేదు. కోనసీమ జిల్లాలో గత ఖరీఫ్ కొన్ని ప్రాంతాల్లో 24 బస్తాలు మించి పండలేదు.

### వర్షాభావం కలిసొచ్చింది



ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండటం వల్ల డెల్టాలో మంచి దిగుబడి వస్తోంది. ఎండల వల్ల కిరణజన్య సంయోగ క్రియ బాగా జరగటం దిగుబడి పెరగడానికి కారణమైంది. మండపేట, రాయవరం వంటి మండలాల్లో నిర్వహించిన పంట కోత ప్రయోగాలలో సగటు 40 బస్తాల వరకు దిగుబడి వచ్చింది.

– బోసుబాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

## విశాఖ నుంచే ఏపీఈఆర్సీ కార్యకలాపాలు

- కార్యాలయ ప్రత్యేక అధికారి నియామకం
- ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: ఇకపై విశాఖ కేంద్రంగా ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి సేవలు విస్తృతం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి చెప్పారు. శనివారం ఆయన విశాఖలో 'సాక్షి'తో మాట్లాడుతూ.. నెలలో 2 రోజుల పాటు విశాఖ నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. ఒక రోజు గ్రీవెన్స్ నిర్వహించి.. రెండో రోజున విచారణ చేపడతామన్నారు. సేవలు 2 రోజులే అయినా.. 365 రోజులూ ఈఆర్సీ క్యాంపు కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. విశాఖలోని క్యాంపు కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా సత్యనారాయణని నియమించినట్లు తెలిపారు. క్యాంపు కార్యాలయానికి వచ్చి.. వినియోగదారులెవరైనా విద్యుత్ సంబంధిత సమస్యలపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈఆర్సీకి వచ్చే ప్రతి ఫిర్యాదుని పరిగణనలోకి తీసుకొని విచారించి పరిష్కరిస్తామన్నారు.

**విశాఖలో ఏపీఈఆర్సీ బహిరంగ విచారణ**

విద్యుత్ సంబంధిత అంశాలపై ఏపీఈఆర్సీ విచారణ కార్యక్రమం శనివారం విశాఖలో జరిగింది. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రాంసింగ్, పీవీఆర్ రెడ్డి ఆధ్వర్యంలో విశాఖలోని ఏపీఈఆర్సీ క్యాంప్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. లాయర్లు, ప్రతినిధులు తమ వాదనలను వినిపించేందుకు రాష్ట్రంలోని 3 విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులతో పాటు ఢిల్లీ, హైదరాబాద్ నుంచి వినియోగదారులు పాల్గొన్నారు. ఇందులో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం విలువరిస్తామని జస్టిస్ నాగార్జునరెడ్డి చెప్పారు.

## క్లుప్తంగా...

### నేటి నుంచి నర్సింగ్ ఫైనల్ కౌన్సెలింగ్

సాక్షి, అమరావతి: పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల చివరి కౌన్సెలింగ్‌కు వెబ్ ఆప్షన్స్ ఇచ్చేందుకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య యూనివర్సిటీ అవకాశం కల్పించింది. ఇప్పటికే ఫైనల్ మెరిట్ లిస్ట్‌లో ఉండి ధ్రువపత్రాలు పరిశీలన పూర్తయినవారు వెబ్ ఆప్షన్ ఇవ్వాలని పేర్కొంది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 8వ తేదీ రాత్రి 10 గంటల వరకు https://ugpostbasic.ysruhs.com వెబ్‌సైట్‌లో కాలేజీ ఎంపిక చేసుకోవచ్చని వర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి తెలిపారు. రెండో దఫా కౌన్సెలింగ్‌లో తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాల్లో కొత్తగా మూడు నర్సింగ్ కాలేజీలను చేర్చినట్టు పేర్కొన్నారు.

### ఇంజినీరింగ్‌లో ప్రత్యేక దశ ప్రవేశాలు

సాక్షి, అమరావతి : ఇంజినీరింగ్‌లో ప్రత్యేక ప్రవేశాలు కల్పిస్తున్నట్టు ఏపీ ఈఏపీసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శనివారం తెలిపారు. నవంబర్ 6వ తేదీ నుంచి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యామండలి జారీ చేసిన జీవో నంబర్ 179ను అనుసరించి ఈఏపీసెట్-2023లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రత్యేక ప్రవేశాలు ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే తుది దశతో పాటు స్పాట్ అడ్మిషన్లు ముగిశాయన్నారు. వీటిల్లో సీట్లు పొందలేని వారి కోసం.. కేవలం ఈ సంవత్సరానికి మాత్రమే వర్తించేలా ప్రత్యేక కౌన్సెలింగ్‌ను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇందులో ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉంటుందని, కొత్తగా రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదన్నారు. ప్రత్యేక దశలో చేసిన ప్రవేశాలకు కూడా కన్వీనర్ కోటాతో సమానంగా ఫీజురీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల్లోని బీఈ/బీటెక్ కోర్సుల్లో ఖాళీలను అనుసరించి, నిబంధనల మేరకు ప్రవేశాలు చేపడతామన్నారు. నవంబర్ 6, 7 తేదీల్లో ఆప్షన్ల నమోదు, 8వ తేదీ ఆప్షన్ల మార్పు, 10న సీట్లు కేటాయిస్తామని వివరించారు. సీట్లు పొందిన అభ్యర్థులు 11వ తేదీ నుంచి 13లోగా కళాశాలల్లో రిపోర్టు చేయాలని నాగరాణి సూచించారు.

### జీడిమామిడి పరిశోధనల కమిటీ చైర్మన్‌గా జానకీరామ్

సాక్షి, అమరావతి/తాడేపల్లిగూడెం: భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) ఆదేశాల మేరకు జీడిమామిడి పరిశోధనల సమీక్షా కమిటీ చైర్మన్‌గా డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ తోలేటి జానకీరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఐసీఏఆర్ ఉత్తర్వులు జారీ చేసింది. జీడిమామిడి పంటలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న 14 అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకాల ఫలితాలను సమీక్షించి వచ్చే ఐదేళ్లలో లక్ష్యాలను నిర్దేశించేందుకు అత్యున్నత కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన రాష్ట్రంలో జీడిమామిడి పరిశోధనల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో పంచవర్ష జీడిమామిడి పరిశోధనా కార్యక్రమాల సమీక్షా కమిటీ చైర్మన్‌గా వీసీ జానకీరామ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, డీన్ ఆఫ్ హార్టికల్చర్ ఏఎస్ పద్మావతమ్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.వెంకటస్వామి తదితరులు అభినందనలు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష

**జగనన్న ఆరోగ్య సురక్ష** — 27వ రోజు

| | |
|---|---|
| నిర్వహించిన మొత్తం శిబిరాలు | 11,961 |
| నమోదైన ఓపీలు | 57,44,312 |
| నిర్వహించిన వైద్య పరీక్షలు | 6,41,84,875 |
| మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు రెఫర్ చేసినవారి సంఖ్య | 85,135 |


ఏలూరు జిల్లా పెదవేగి మండలం పినకడిమిలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


గ్రేటర్ విశాఖలోని అక్కిరెడ్డిపాలెం రాంనగర్‌లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది


కర్నూలులో మందులు తీసుకునేందుకు వెళ్తున్న స్థానికులు


పార్వతీపురం మన్యం జిల్లా టిటుకుపాయిలో వైద్యసేవల కోసం హాజరైన ప్రజలు


తూర్పుగోదావరి జిల్లా కడియపుసావరంలో వైద్య సిబ్బంది సేవలు


గుంటూరు జిల్లా తెనాలి బాలాజీరావుపేటలో వైద్యపరీక్షలకు వచ్చిన ప్రజలు


చిత్తూరు జిల్లా శాతంబాకంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది


ఎన్టీఆర్ జిల్లా విజయవాడ చిట్టినగర్‌లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# జేఈఈ మెయిన్ సిలబస్ తగ్గింపు

**13 భాషల్లో పరీక్షల నిర్వహణకు ఎన్టీఏ ఏర్పాట్లు ● ఇప్పటికే ప్రారంభమైన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ**

సాక్షి, అమరావతి : దేశవ్యాప్తంగా ఐఐటీ, ఎన్ఐటీ తదితర జాతీయ విద్యాసంస్థల్లో ప్రవేశానికి సంబంధించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్-2024 సిలబస్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రకటించింది. గతేడాదిలో పోలిస్తే సిలబస్ భారాన్ని కొంత తగ్గించింది. ఇంటర్మీడియెట్ (ప్లస్-1, ప్లస్-2) విద్యార్థుల కోసం ఎన్సీఈఆర్టీ పాఠ్యాంశాలకు అనుగుణంగా కొన్ని అధ్యాయాలను సిలబస్‌ను నుంచి తొలగించింది. కెమిస్ట్రీలో అత్యధికంగా 10 చాప్టర్స్‌ను తీసివేసింది. ఇంగ్లిషు, హిందీతో పాటు స్థానిక భాషలైన అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో ఎన్టీఏ ఈ పరీక్షలను నిర్వహించనుంది. జేఈఈ మెయిన్స్‌లో బీఈ, బీటెక్ ప్రవేశాలకు పేపర్-1ను, బీఆర్క్ ప్రవేశాలకు పేపర్-2ఏను, బీ.ప్లానింగ్‌కు పేపర్-2బీని నిర్వహిస్తారు. పేపర్-1లో మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలుగా మూడు సెక్షన్లలో ప్రశ్నలుంటాయి. కంప్యూటరాధారితంగా ఈ పరీక్షలు జరుగుతాయి. సరైన సమాధానానికి 4 మార్కులు, తప్పు జవాబుకు 1 మైనస్ మార్కు విధానం అమలవుతుంది.

**దరఖాస్తు సమయంలోనే భాష ఎంపిక..**

ఇక పేపర్-1 కంప్యూటర్ బేస్డ్ టెస్టుగా జరుగుతుంది. పేపర్-2ఏలో పార్టు-1, పార్టు-2లు సీబీటీ మోడ్‌లో, పార్టు-3 డ్రాయింగ్ ఆఫ్‌లైన్ మోడ్‌లో జరుగుతుంది. ఇక పేపర్-2బీ పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ టెస్టుగా జరుగుతుంది. ఎన్టీఏ నిర్ణయించిన 13 భాషల్లో విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న భాషలో ప్రశ్నలు వస్తాయి. అయితే, తాము ఏ భాషలో ప్రశ్నలు కావాలనుకుంటారో దరఖాస్తులో ఆప్షన్‌ను నమోదు చేయాల్సి ఉంటుంది. పేపర్-1లో మూడు సెక్షన్లలో 300 మార్కులకు 90 బహుళైచ్ఛిక ప్రశ్నలుంటాయి. పేపర్-2ఏలో 400 మార్కులకు 82 ప్రశ్నలుంటాయి. పేపర్-2బీలో 400 మార్కులకు 105 ప్రశ్నలుంటాయి. ఇదిలా ఉంటే.. కరోనా అనంతరం జేఈఈ మెయిన్ పరీక్షలను జనవరి, ఏప్రిల్‌లలో రెండు సెషన్లుగా ఎన్టీఏ నిర్వహిస్తోంది. ఈసారి తొలి సెషన్ జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ వరకు.. రెండో సెషన్ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహిస్తామని ప్రకటించింది. ప్రవేశాలకు ఇంటర్మీడియట్‌లో 75శాతం మార్కుల నిబంధన కొనసాగిస్తోంది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

**సిలబస్ ఇలా..**

ఇక ఎన్టీఏ విడుదల చేసిన సిలబస్ ప్రకారం మేథమెటిక్స్‌లో 14 టాపిక్‌లు, ఫిజిక్స్ సెక్షన్-ఏలో 19, సెక్షన్-బిలో ప్రయోగ నైపుణ్యాలపై ప్రశ్నలు ఉంటాయి. కెమిస్ట్రీ విషయానికొస్తే.. ఫిజికల్ కెమిస్ట్రీలో 8, ఆర్గానిక్ కెమిస్ట్రీలో 7 టాపిక్స్‌లో, ప్రాక్టికల్ కెమిస్ట్రీపై ప్రశ్నలుంటాయి.

■ **మేథమెటిక్స్‌లో..** సెట్స్, రిలేషన్స్, ఫంక్షన్స్, కాంప్లెక్సు నంబర్స్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, మాట్రిక్స్, డిటర్మినెంట్సు, పెర్ముటేషన్స్-కాంబినేషన్స్, బైనామియల్ థర్మో సింపిల్ అప్లికేషన్స్, సీక్వెన్స్, సిరీస్, లిమిట్, కంటిన్యుటీ, డిఫరెంటుబులిటీ, ఇంటిగ్రల్ కాలక్యులస్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, కో ఆర్డినేట్ జామెట్రీ, త్రీ డైమన్షనల్ జామిట్రీ, వెక్టర్ ఆల్జీబ్రా, స్టాటిస్టిక్స్ అండ్ ప్రాబబులిటీ, ట్రిగ్నోమెట్రీ అంశాల్లో ప్రశ్నలుంటాయని ఎన్టీఏ వెల్లడించింది. ఇక తొలగించిన వాటిల్లో మేథమెటికల్ ఇండక్షన్స్, మేథమెటికల్ రీజనింగ్ టాపిక్స్‌తో పాటు త్రీ డైమన్షనల్ జామిట్రీలో కొన్ని అంశాలున్నాయి.

■ **ఫిజిక్స్‌లో..** ఫిజిక్స్ అండ్ మెజర్‌మెంట్సు, కైమేటిక్స్, లాస్ ఆఫ్ మోషన్, వర్కింగ్ ఎనర్జీ అండ్ పవర్, రొటేషనల్ మోషన్, గ్రావిటేషన్, ప్రాపర్టీస్ ఆఫ్ సాలిడ్స్ అండ్ లిక్విడ్స్, థర్మో డైనమిక్స్, కైనెటిక్ థియరీ గ్యాసెస్, ఆస్కిలేషన్స్ అండ్ వేవ్స్, ఎలక్ట్రోస్టాటిక్స్, కరెంటు ఎలక్ట్రిసిటీ, మేగ్నటిక్ ఎఫెక్ట్స్ ఆఫ్ కరెంటు అండ్ మేగ్నటిజం, ఎలక్ట్రో మేగ్నటిక్ ఇండక్షన్ అండ్ ఆల్టర్నేటింగ్ కరెంట్సు, ఎలక్ట్రో మేగ్నటిక్ వేవ్స్, ఆప్టిక్స్, డ్యూయెల్ నేచర్ ఆఫ్ మేటర్ అండ్ రేడియేషన్, ఆటమస్ అండ్ న్యూక్లీ, ఎలక్ట్రానిక్ డివైసెస్, ఎక్స్‌పెరిమెంటల్ స్కిల్స్‌ను సిలబస్‌లో పెట్టింది. కమ్యూనికేషన్ సిస్టమ్స్ టాపిక్‌ను పూర్తిగా, ఎక్స్‌పెరిమెంటల్ స్కిల్స్‌లో కొన్ని టాపిక్స్‌ను మాత్రమే తొలగించింది.

■ **కెమిస్ట్రీలో..** ఫిజికల్ కెమిస్ట్రీ విభాగంలో బేసిక్ కాన్సెప్టులు, ఆటమిక్ స్ట్రక్చర్, కెమికల్ బాండింగ్ అండ్ మాలిక్యులర్ స్ట్రక్చర్, కెమికల్ థర్మో డైనమిక్స్, సొల్యూషన్స్, ఈక్విలిబ్రియం, రిడాక్స్ రియాక్షన్స్ అండ్ ఎలక్ట్రో కెమిస్ట్రీ, కెమికల్ కైనెటిక్స్‌తో పాటు ఇనార్గానిక్ కెమిస్ట్రీలో క్లాసిఫికేషన్ ఆఫ్ ఎలిమెంట్స్ అండ్ పీరియాడికల్లీ ప్రాపర్టీస్, పి-బ్లాక్ ఎలిమెంట్స్ (గ్రూప్13-18), డి అండ్ ఎఫ్ ఎలిమెంట్స్, కోఆర్డినేషన్ కాంపౌండ్స్, మరోవైపు.. ఆర్గానిక్ కెమిస్ట్రీలో ప్యూరిఫికేషన్, క్యారెక్టరైజేషన్ ఆర్గానిక్ కాంపౌండ్స్, బేసిక్ ప్రిన్సిపల్స్ ఆఫ్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, హైడ్రోకార్బన్, ఆర్గానిక్ కాంపౌండ్ కంటైనింగ్ హాలోజెన్స్, ఆర్గానిక్ కాంపౌండ్ కంటైనింగ్ ఆక్సిజన్, బయోమాలిక్యుల్స్, ప్రాక్టికల్ కెమెస్ట్రీ ప్రిన్సిపుల్స్ తదితర అంశాలు సిలబస్‌లో ఉన్నాయి. ఇక తొలగించిన టాపిక్స్‌లో.. స్టేట్స్ ఆఫ్ మేటర్, సర్ఫేస్ కెమిస్ట్రీ, ఎస్-బ్లాక్ ఎలిమెంట్స్, హైడ్రోజన్, ఎన్విరాన్మెంటల్ కెమిస్ట్రీ, పాలిమర్స్, కెమిస్ట్రీ ఇన్ ఎవ్రీడే, జనరల్ ప్రిన్సిపుల్స్, ప్రాసెస్ ఆఫ్ ఐసోలేషన్ ఆఫ్ మెటల్స్, థామస్ అండ్ రూథర్‌ఫర్డ్ అటామిక్ మోడల్స్ అండ్ లిమిటేషన్స్, ఫిజికల్ క్వాంటిటీస్ అండ్ మెజర్‌మెంట్స్ ఇన్ కెమిస్ట్రీ, ప్రెసిషన్ అండ్ ఆక్యురసీ, సిగ్నిఫికెంట్ ఫిగర్స్ ఉన్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వ బాటలో కేంద్రం

**అర్హులకు సంతృప్త స్థాయిలో కేంద్ర పథకాల చేరవేతకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారం**

- రాష్ట్రంలో అర్హులు మిగిలిపోతే వారికి ఏడాదిలో రెండుసార్లు అవకాశం
- ఇదే బాటలో కేంద్రం.. 15 నుంచి గిరిజన జిల్లాల్లో యాత్రలను ప్రారంభించనున్న ప్రధాని
- రాష్ట్రంలో 'యాత్ర' అమలుకు సీఎస్ ఆధ్వర్యంలో చర్యలు

సాక్షి, అమరావతి : అర్హులందరికీ నవరత్న పథకాలను సంతృప్త స్థాయిలో అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ బాటలోనే కేంద్రం పయనిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకాన్నీ అర్హతే ప్రామాణికంగా, వివక్షకు తావు లేకుండా సంతృప్త స్థాయిలో అందిస్తోంది. ఒక వేళ పొరపాటున అర్హులైన వారికి ఏ పథకం అయినా అందకపోయినా ఏడాదిలో రెండు సార్లు అలాంటి వారి కోసం అవకాశం కల్పిస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హులైన మిగిలిన వారు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలన చేసి ఏడాదిలో రెండు సార్లు పథకాల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలనూ దేశవ్యాప్తంగా అర్హులందరికీ సంతృప్త స్థాయిలో అందించేందుకు దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 15న తొలుత దేశ వ్యాప్తంగా 110 గిరిజన జిల్లాల్లో ప్రారంభిస్తారు. మిగతా జిల్లాల్లో నవంబర్ మూడో వారం నుంచి ప్రారంభించనున్నారు. ఇటీవలే కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సీఎస్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు.

## తగిన చర్యలు తీసుకోండి : సీఎస్ జవహర్‌రెడ్డి



ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్ జవహర్‌రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారానికి రాష్ట్రంలో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. యాత్ర సమన్వయం కోసం రాష్ట్ర స్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక సీఎస్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, అలాగే సీఎస్ అధ్యక్షతన గ్రామ, వార్డు సచివాలయాల శాఖ, మున్సిపల్, పంచాయతీరాజ్, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా స్థాయిలో సీనియర్ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ, పంచాయతీలు, గ్రామ, వార్డు సచివాలయాల కేంద్రంగా వికసిత్ యాత్ర ప్రచార కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. వారంలో 14 గ్రామ పంచాయతీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ యాత్ర కొనసాగేలాగ ప్రణాళికను రూపొందించడంతో పాటు ఆ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వ ఐటీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వమే ఆడియో, వీడియోతో కూడిన ఎల్ఈడీ స్క్రీన్ మొబైల్ వాహనాలతో పాటు ప్రచార సామగ్రి సరఫరా చేస్తుందని, వీటిని క్షేత్రస్థాయిలో చేరవేసేందుకు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్లను వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు.



# బెజవాడలో ఉదయగిరి యుద్ధవీరులు!

**ప్రాచీన కళకు కొత్త ఊపిరి**

- ప్రసిద్ధ యుద్ధ విద్యను సజీవంగా ఉంచేందుకు ప్రయత్నం
- కర్ర, కత్తి, బరిసె, ఈటె, బాకు, జింక కొమ్ములతో విన్యాసాలు
- ఔత్సాహికులకు శిక్షణ
- ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, యువకులు



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): తుపాకీలు, మిషన్ గన్స్, మిసైల్స్ వంటి యుద్ధ సామగ్రి లేని రోజుల్లో అలనాటి రాజులు కర్రలు, కత్తులు, బరిసెలు, గండ్రగొడ్డళ్లు, ఈటెలు, బాకులు, డాలు వంటి ఆయుధాలతోనే యుద్ధాలు చేసేవారు. అలా విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకులు హరిహరరాయులు, బుక్కరాయలు ఉదయగిరి కోటలో ప్రవేశపెట్టిందే ఈ ఉదయగిరి యుద్ధ కళ. ఎంతో విశిష్టత ఉన్న ఈ యుద్ధ విద్య మారుతున్న కాలానుగుణంగా కాలగర్భంలో కలిసిపోతూ వచ్చింది. అయితే దీనికి మళ్లీ ఊపిరిపోసేందుకు మన విజయవాడ నగరానికి చెందిన ఉదయగిరి యుద్ధ గురువు లంకా వెంకటేశ్వర్లు కుమారుడైన లంకా సాంబశివరావు, ఆయన శిష్యుడైన కాళిదాసు విజయ్‌కుమార్ నిత్య పోరాటం చేస్తున్నారు.

**వారసత్వంగా అందిపుచ్చుకొని..**

ఈ యుద్ధ కళలో ప్రావీణ్యం పొందిన బ్రహ్మశ్రీ రాచబంటి పాపయ్య నుంచి నగరానికి చెందిన లంకా వెంకటేశ్వర్లు ఈ విద్యను అభ్యసించారు. ఆ తర్వాత ఆయన ఈ యుద్ధ విద్యల కోసం శిక్షణాలయాన్ని స్థాపించి నాటి ఎంతో మంది యువతకు దీనిలో శిక్షణను ఇచ్చారు. కేవలం మన రాష్ట్రమే కాకుండా నాడు అనేక రాష్ట్రాల్లో ప్రదర్శనలు, శిక్షణలను అందించారు. వీటితో పాటుగా తెలుగు, హిందీ, తమిళం, మళయాళం వంటి సినిమాల్లో ఉదయగిరి యుద్ధ విద్యను ప్రవేశపెట్టి దీనికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. లంకా వెంకటేశ్వర్లు, ఆయన తనయుడు లంకా సాంబశివరావు అనేక సినిమాల్లో స్టంట్ మాస్టర్‌లుగా కూడా పనిచేశారు. అలాగే లంకా వెంకటేశ్వర్లుకు శిష్యుడిగా పేరొందిన కాళిదాసు విజయ్‌కుమార్ కూడా తన తండ్రి పోచయ్యను చూసి యుద్ధ విద్యపై అధికాసక్తిని కనబర్చి దీనిపై పట్టుసాధించారు. వాంబేకాలనీలో నివసిస్తున్న వెంకటేశ్వర్లుఊ, విజయ్‌కుమార్ ఈ యుద్ధ విద్యను వారసత్వంగా అందిపుచ్చుకొని వాంబే కాలనీ, ఘంటసాల సంగీత కళాశాలలో వీరు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు.

**ఆత్మవిశ్వాసం.. ఏకాగ్రత..**

ఉదయగిరి యుద్ధకళలో భాగమైన కర్రసాము, కత్తిసాము, బరిసె, ఈటె, బాకు, జింక కొమ్ములతో చేసే విన్యాసాల వల్ల ఈ విద్యను అభ్యసించే వారికి ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుంది. చేసే పనిపై ఏకాగ్రత పెరగడంతో పాటుగా ఉత్సాహవంతమైన జీవితాన్ని గడిపేందుకు ఇది దోహదపడుతుంది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లు, ఆన్‌లైన్‌గేమ్‌లకు మాత్రమే పరిమితమవుతున్న నేటితరం చిన్నారులు, యువతకు ఈ యుద్ధ విద్య ఆరోగ్యవంతమైన జీవితం వైపు నడిపిస్తుంది. ప్రధానంగా అమ్మాయిలకు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది.



**ఏటా ప్రదర్శనలు.. అవార్డులు..**

గతేడాది కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన గురు శిష్య పరంపర కార్యక్రమానికి మన రాష్ట్రం నుంచి ఎంపికైన విజయ్‌కుమార్ దేశ రాజధాని ఢిల్లీలో ప్రదర్శనలు చేశారు. దీనికి గానూ ఆయనకు ఆరు నెలల పాటు కేంద్ర ప్రభుత్వం నగదు పారితోషకాన్ని, గురుశ్రీ అవార్డును ప్రకటించింది. ఏటా ప్రభుత్వం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఉగాది పురస్కారాలు వంటి వాటితో పాటు శ్రీకృష్ణదేవరాయల పంచశతాబ్ది ఉత్సవాలతో సహా అనేక రాష్ట్రాలలో కొన్ని వందల ప్రదర్శనలను విజయ్‌కుమార్ చేసి అనేక అవార్డులను సైతం అందుకున్నారు.

**ఏకైక లక్ష్యం అదే..**

ఎంతో ప్రాచీనమైన ఉదయగిరి యుద్ధ కళ అంతరించిపోకుండా బతికించాలనే ఏకైక లక్ష్యంతో పోరాడుతున్నాం. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం బాషల్లోనే కొన్ని వందల సినిమాలకు స్టంట్ మాస్టర్‌గా పనిచేశా. ఈ యుద్ధ విద్యను రేపటి తరాలకు అందించేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నాం. మన ప్రభుత్వం నుంచి మరింత సహకారం కావాలి.

– లంకా సాంబశివరావు, గురువు

**ఆసక్తితో నేర్చుకుంటున్నా..**

చిన్నప్పటి నుంచి కర్రసాము అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడకు వచ్చిన తర్వాత దానితో పాటు ఉదయగిరి యుద్ధ విద్యపై కూడా మక్కువ పెంచుకొని దాన్ని కూడా అభ్యసిస్తున్నా. చాలా ఆనందంగా ఉంది.

– రవికిరణ్, వాంబేకాలనీ

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943 

# ఉపాధి హామీ..భరోసా లేదేమీ?

- జిల్లాలో ఐదు లక్షల మంది దాకా కూలీ కార్మికులు
- జిల్లాలో 1.24 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు


ఉపాధి హామీ పనులతో తాలూకాలో నిర్మించిన చెక్‌డ్యాం(ఫైల్)


చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

సాక్షి,బళ్లారి: ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో వర్షాధారిత భూముల్లో సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడంతో పాటు తుంగభద్ర ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు కూడా వరి మినహా మిగిలిన పంటలు చేతికందుతాయా? లేదా? అన్న అనుమానం తలెత్తింది. ఈ నేపథ్యంలో వ్యవసాయంపై ఆధారపడి ఉపాధి పొందే వ్యవసాయ కూలీలతో పాటు చిన్న, సన్నకారు రైతులు కూడా ఉపాధి కోసం వెదుకులాడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఖరీఫ్ పూర్తిగా దెబ్బతినడంతో రబీలో తుంగభద్ర ఆయకట్టు కింద ఇప్పటికే క్రాప్ హాలిడే ప్రకటించిన తరుణంలో ఇక వ్యవసాయ పనులు దాదాపుగా లేనట్లే. వ్యవసాయ కూలీలతో పాటు పలువురు రైతు కుటుంబాలకు కూడా ఉపాధి హామీ పనులే ప్రధాన ఉపాధిగా మారనుంది.

**ఉపాధి పనుల్లో జిల్లా ఫస్ట్**

రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల్లో లక్ష్యానికి తగినట్లు పనులు చేసిన జిల్లాల్లో బళ్లారి కూడా ఒకటి. ప్రతి ఏటా ఒక్కొక్కరికి ఒక్కో జాబ్‌కార్డుదారులకు 100 రోజులు పని(ఉపాధి) కల్పించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అధికారులు, పాలకుల ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో జాబ్ కార్డు దారులు తమకు కేటాయించిన పని దినాలను పూర్తి చేసి ఉపాధి పొందారు. సాధారణంగా అయితే ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు జోరుగా సాగితే ఉపాధి హామీ పనుల కోసం అంతగా ఎదురు చూడరు. వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పనులే దిక్కుగా మారింది. జిల్లా వ్యాప్తంగా బళ్లారి, సిరుగుప్ప, సండూరు, కంప్లి తాలూకాల్లో ఐదు లక్షల మంది వరకు వ్యవసాయ కూలీ కార్మికులు ఉండగా, 1.24 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులు అందజేసినందున ప్రస్తుతం కరువు విలయతాండం చేస్తున్న నేపథ్యంలో జాబ్ కార్డుల సంఖ్య కూడా పెంచాలని కూలీలు కోరుతున్నారు.

**పనుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు**

ఉపాధి హామీ పని రోజులు కూడా పూర్తి కావడంతో కొత్తగా అమలు చేసే పనుల కోసం వ్యవసాయ కూలీలతో పాటు రైతాంగం కూడా ఎదురు చూస్తోంది. జిల్లాలో 1.80 లక్షల జాబ్ కార్డుల్లో దాదాపు ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పని దినాలు పూర్తి చేసి కొత్తగా అమలు చేసే ఉపాధి హామీ పని రోజుల కోసం ఎదురు చూస్తున్నారు. ఉపాధి హామీ పనులు దాదాపు పూర్తి కావడంతో ఆయా గ్రామాల్లో అధికారుల చుట్టూ, సంబంధిత ఉపాధి హామీ ఇన్‌చార్జ్‌లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టు కూలీలు తిరుగుతూ తమకు పని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారంటే కరువు తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో 100 గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనుల ద్వారా ఉపాధి పొందుతున్నారు.

**పని రోజులు 150కి పెంచాలని వేడుకోలు**

వ్యవసాయ పనులు కూడా తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ఒక్కటే మార్గమని సంగనకల్లుకు చెందిన పలువురు వ్యవసాయ కూలీలు అంటున్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు వ్యవసాయ పనులు కూడా జరుగుతాయని, రైతులు పొలాల్లో కూడా పనులు చేసేందుకు ఎంతో దోహద పడతాయని తక్షణం అమలు చేసి ఉపాధి కల్పించాలని జాబ్ కార్డుదారులు విన్నవిస్తున్నారు. కాగా, ఉపాధి హామీ పనుల ద్వారా ఒక్కో జాబ్‌కార్డు దారుకు 100 రోజులు పని దినాలు కేటాయించిన తరుణంలో కరువు పరిస్థితుల దృష్ట్యా 150 రోజుల పనులు కల్పిస్తే కరువులో కడుపు నింపుకునేందుకు వీలవుతుందని కూలీలు కోరుతుండగా, అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## క్లుప్తంగా

### ప్రజల ఇళ్ల ముంగిటకే కుల ధ్రువీకరణ పత్రాలు


కుల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్, అధికారులు

కంప్లి: ప్రజల ఇళ్ల ముంగిటకే రెవెన్యూ శాఖ సహకారంతో కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాలు పంపిణీ చేయనున్నట్లు హగరిబొమ్మనహళ్లి ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్ తెలిపారు. సాంకేతికంగా తాలూకాలోని తంబ్రహళ్లి గ్రామానికి వెళ్లి ప్రజలకు కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాలు అందించి మాట్లాడుతూ ప్రజల ఇళ్ల ముంగిటకే అందించడంతో ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఇది స్ఫూర్తి అవుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు కుల ధ్రువీకరణ ప్రమాణ పత్రాల కోసం తాలూకా కార్యాలయాల చుట్టు తిరిగేవారని, అయితే దరఖాస్తులు అందించిన వెంటనే వాటిని మంజూరు చేయించి వారి ఇళ్లకు అందించామన్నారు.

### కారు, ఆటో ఢీకొని ఒకరు మృతి

కంప్లి: కొట్టూరు తాలూకాలోని కోణనహళ్లి గ్రామం వద్ద కారు, ఆటో పరస్పరం ఢీకొనడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. చిన్నహళ్లి గ్రామానికి చెందిన గీతమ్మ(40) మృతి చెందగా, ఆమె వెంట ఉన్న మరో మహిళ పరిస్థితి గంభీరంగా ఉండగా మిగిలిన 5 మంది ప్రయాణికులు గాయాలు కాగా వెంటనే వారిని పట్టణ సముదాయ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి దావణగెరె ఆస్పత్రికి పంపించినట్లు ఎస్‌ఐ గీతాంజలి షిండె తెలిపారు.

### కర్మాగారం పున:ప్రారంభించరూ..


శిరస్తేదార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న కార్మికులు

కంప్లి: సండూరు తాలూకాలోని రంజిత్‌పురలో స్థాపించిన రంజిత్‌పుర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం తాత్కాలిక నిలిపివేత ఆదేశాలను రద్దు చేసి కర్మాగారం పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి చేస్తూ రణజిత్‌పుర, నరసింగపుర, ఆశానగర్, విఠలాపుర క్యాంప్‌నకు చెందిన వందలాది కార్మికులు తాలూకా కార్యాలయంలో శిరస్తేదార్ కేఎం శివకుమార్‌కు, టీపీ ఈఓ హెచ్ షడాక్షరయ్యకు వినతిపత్రాలు అందించారు. కర్మాగారం మూతబడడంతో వందలాది కార్మికుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని, వెంటనే కర్మాగారం తెరిపించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

### సంస్కృతి దత్తి అవార్డు ప్రదానం


అవార్డును అందుకున్న శివరాజ్ పాటిల్

రాయచూరు రూరల్: బెంగళూరులో కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శివరాజ్ పాటిల్ సంస్కృతి దత్తి అవార్డును అందుకున్నారు. శివరాజ్ పాటిల్ ట్రస్ట్ చేసిన, చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. కెంగల్ హనుమంతయ్య పేరు మీద ఇస్తున్న అవార్డును భారతరత్న డాక్టర్ సీఎన్ఆర్ రావ్, కసాప రాష్ట్రాధ్యక్షుడు మహేష్ జోషి చేతుల మీదుగా అందుకున్నారు.

### రామఘడలో తాగునీటికి తిప్పలు


ట్యాంకర్ వద్ద బిందెల్లోకి నీటిని పట్టుకుంటున్న మహిళలు

కంప్లి: కొన్ని రోజులుగా సండూరు తాలూకాలో తాగునీటికి ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. సండూరు కొండపై ఓకుగ్రామం రామఘడలో సుమారు 50 నుంచి 60 కుటుంబాలు నివాసముంటున్నారు. ఇక్కడి నీటి కేంద్రం ఏడాదిన్నర మూలనపడింది. గనుల తవ్వకాల పరంగా రాష్ట్రానికి కోట్లాది రూపాయల ఆదాయం అందించే రామఘడలో జనం తాగునీటికి రోజుకు ఒకసారి వచ్చి వెళ్లే నీళ్ల ట్యాంకర్ కోసం ఎదురు చూసే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. నిర్దీత సమయానికి గ్రామానికి ఒకే ఒక నీళ్ల ట్యాంకర్ వస్తుంది. ఆ ట్యాంకర్ వద్ద గ్రామస్తులు పడిగాపులు పడి వేచి చూడటం, ట్యాంకర్ రాగానే తాగునీటిని కడవల్లో నింపుకెళుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రామఘడలో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాల్సిన అవసరం ఉంది.

## నదాఫ్ పింజార్ సమాజాభివృద్ధికి కృషి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీ, మంత్రి తంగడిగి, ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి తదితరులు

గంగావతి: నదాఫ్ పింజార్ సమాజంపై అధ్యయనం చేయాలని కొప్పళ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శివరాజ్ తంగడిగి పేర్కొన్నారు. ఆయన శనివారం నగరంలోని జూనియర్ కాలేజీ మైదానంలో నదాఫ్ పింజార్ సమాజ రాష్ట్ర సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇంతవరకు ఈ సమాజం గురించి అధ్యయనం జరగక పోవడం వల్లే వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేక పోయిందన్నారు. ఇది తన శాఖకు సంబంధించినది కావడంతో 3 నెలల్లోగా అధ్యయన కమిటీని వేసి ప్రతి జిల్లా, తాలూకాలో ఈ సమాజం వారి జనాభా, ఇతర అంశాలపై అధ్యయనం చేస్తారని తెలిపారు. ఈ సమాజానికి ప్రత్యేక మండలిని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో, సంబంధిత శాఖ మంత్రితో త్వరలో చర్చిస్తామన్నారు. ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ పింజార్ నదాఫ్ సమాజ ప్రజలకు తన సొంత కాళ్లపై నిలబడేందుకు ప్రభుత్వం ద్వారా గాని, తన సొంతంగానైనా సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి ఇక్బాల్ అన్సారి మాట్లాడుతూ ఈ సమాజానికి మండలి ఏర్పాటు కోసం వచ్చే ఏడాది బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు ముఖ్యమంత్రితో చర్చించి కృషి చేస్తానన్నారు. నదాఫ్ పింజార్ కొప్పళ జిల్లాధ్యక్షులు ఖాశింవలీ ముద్దాబళి, మాజీ ఎమ్మెల్సీ హెచ్ఆర్ శ్రీనాథ్, కుష్టిగి మాజీ ఎమ్మెల్యే అమరేగౌడ బయ్యాపుర, కనకగిరి మాజీ ఎమ్మెల్యే బసవరాజ్ దఢేసూగూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ సాధకులను సన్మానించారు.

## నేడు ఆర్యవైశ్య విద్యానిధి అమృతోత్సవం


మాట్లాడుతున్న పత్తి గోపాలకృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు

బళ్లారిఅర్బన్: వృత్తి విద్యా కోర్సులను అభ్యసిస్తున్న ఆర్యవైశ్య విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు అందించేందుకు ఆదివారం ఎంజీ సమీపంలోని ఉమామహేశ్వర కళ్యాణ మంటపంలో విద్యానిధి అమృతోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య ఎడ్యుకేషన్ ఫండ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పత్తి గోపాలకృష్ణ తెలిపారు. ఆయన శనివారం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1948లో నగరంలో ప్రముఖ పారిశ్రామికవేత్త డీఎల్ శెట్టి, వారి సోదరుడు గంగాధర్ శెట్టి దీన్ని స్థాపించారన్నారు. రూ.14 కోట్ల నిధులతో వచ్చిన ఆదాయంతో సముదాయ విద్యార్థులకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. పొందిన రుణాన్ని జీవితంలో స్థిరపడిన తర్వాత తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. పారా మెడికల్, ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల నుంచి అర్జీలను స్వీకరించి పరిశీలించి రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఆర్యవైశ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ప్రసాద్, రమేష్ గోపాల్, మాజీ బుడా అధ్యక్షులు మారుతీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నామా కార్తీక్, బాదామి నాగార్జున్, సముదాయ ప్రముఖుడు సొంతా గిరిధర్ పాల్గొన్నారు.

### ఆసుపత్రి ప్రారంభం


జ్యోతి వెలిగించి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం

బళ్లారిరూరల్: తోరణగల్లులో స్థానికుల కోసమే జననీ కొత్త ఆసుపత్రిని ప్రారంభించినట్లు డాక్టర్ సుమన్ కళ్యాణ్ తెలిపారు. శనివారం తోరణగల్లు గ్రామంలో జననీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సండూరు తాలూకాలోని అనేక గ్రామాల ప్రజలు అత్యవసర చికిత్సలకు బళ్లారికి వెళ్లాల్సి ఉంటుంది. ఆర్థోపెడిక్, ఓబీజీ, పీడియాట్రిక్, డెర్మటాలజీ, జనరల్ సర్జన్, ల్యాబ్ సౌకర్యం లేనందున పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవడానికే తాను తోరణగల్లు గ్రామంలో ఆసుపత్రిని ప్రారంభించానన్నారు. జననీ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఎల్లవేళలా వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవంలో జిందాల్ ఉన్నతాధికారి రాజశేఖర్ పట్టణశెట్టి, ప్రముఖ వ్యాపారవేత్త చౌదరి పాల్గొన్నారు.

## ప్రసాద్‌ది రాజకీయ ప్రేరిత హత్య


మాట్లాడుతున్న అంబణ్ణ

రాయచూరు రూరల్: జిల్లాలోని మాన్వి తాలూకా మద్లాపూర్‌లో జరిగిన ప్రసాద్ అనే దళిత నేత హత్య కేసు రాజకీయ ప్రేరేపితం అని ప్రగతిశీల ఒక్కూట అధ్యక్షుడు అంబణ్ణ ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాల కట్టడికి పోరాడుతున్న ప్రసాద్ హత్యకు అన్ని పార్టీల నేతలు, రాజకీయ నాయకులే కారకులన్నారు. ప్రసాద్ హత్యకు మద్దతు తెలిపిన నేతలను విచారించడంలో పోలీస్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. హత్యను ఖండిస్తూ ఈనెల 16న మాన్విలో బహిరంగ సభను ఏర్పాటు చేసి దోషులకు శిక్ష పడేలా పోరాటం చేస్తామన్నారు. ప్రతి రోజు దళితులపై దాడులు, హత్యలు పెచ్చుమీరాయన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు రక్షణ, పరిహారం అందించాలని, హంతకులను కఠినంగా శిక్షించాలన్నారు.

**హంతకులను కఠినంగా శిక్షించండి**

జిల్లాలోని మాన్వి తాలూకా మద్లాపూర్‌లో ప్రసాద్ అనే దళిత నేతను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘర్ష సమితి డిమాండ్ చేసింది. శనివారం జిల్లాధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళననుద్దేశించి అధ్యక్షుడు గురునాథ్ మాట్లాడారు. మద్లాపూర్ ఘటనలో బాధిత కుటుంబానికి భద్రత కల్పించాలని, ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని, హత్య చేసిన నిందితులకు కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానికాధికారికి వినతిపత్రం సమర్పించారు.

## యువకుడి ఆత్మహత్య.. 8 మంది పోలీసులపై కేసు

హుబ్లీ: భార్యాభర్తలను పోలీసులు రాజీ చేసే క్రమంలో నగరంలోని కోటిలింగనగర నివాసి నిఖిల్ కుందగోళ(28) అనే యువకుడి ఆత్మహత్య కేసులో కేశ్వాపుర పోలీస్ స్టేషన్ సీఐ, ఏఎస్ఐతో పాటు 8 మందిపై పాత హుబ్లీ పోలీసులు శనివారం ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పూర్వాపరాలు..తమ కుమారుడి ఆత్మహత్యకు పోలీసులే కారణమని, గురువారం అర్ధరాత్రి తమ కుమారుడికి నోటీసులు ఇచ్చి దౌర్జన్యం చేయడంతో మనోవేదనకు గురై తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని నిఖిల్ తల్లి గీతా కుందగోళ కేశ్వాపుర పోలీస్ స్టేషన్ సీఐ యూహెచ్ సాతేనహళ్లి, ఏఎస్ఐ జయశ్రీ చలవాది, మృతుడి భార్య ప్రీతి, ధనరాజ్, మంజుల, ఆనందప్ప, వారి కుటుంబ సభ్యులపై ఫిర్యాదులో వివరించారు. కుటుంబ సభ్యుల సమ్మతితో 2022 డిసెంబర్‌లో నిఖిల్, ప్రీతిల పెళ్లి జరిగిందని తెలిపారు. కొంత కాలం తర్వాత ప్రీతికి వివాహేతర సంబంధం ఉందని భర్త నిఖిల్‌తో పాటు అత్తింటి వారు ఆరోపించడంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో గురువారం నిఖిల్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పెళ్లి వేళ ఇచ్చిన రూ.2 లక్షల నగదు, ఇతర వస్తువులను, బంగారు ఆభరణాలను వాపసు ఇవ్వాలని, లేకుంటే వరకట్నం కేసు నమోదు చేస్తామని బెదిరించడంతో నిఖిల్ మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో తెలిపారు. కాగా ఈ కేసుపై జంట నగరాల పోలీస్ కమిషనర్ రేణుకా సుకుమార్ స్పందిస్తూ పాత హుబ్లీ స్టేషన్‌లో తమ పోలీసు సిబ్బంది 8 మందిపై కేసు దాఖలైందన్నారు. పోలీసులు ఇచ్చిన నోటీసులు, వేధింపులే కారణమని మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్న మేరకు కేసు దర్యాప్తులో ఉందని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతామన్నారు. ఈ కేసులో తమ సిబ్బందిది తప్పు అని తేలితే చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## దోమల నివారణపై ఇంటింటా ప్రచారం


ప్రచారం చేస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: నగరంలో దోమల బెడద నివారణపై శనివారం జిల్లా ఆరోగ్యాధికారి కార్యాలయం, మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. స్వామి వివేకానంద కాలనీ, జ్యోతి కాలనీ, ఐబీ కాలనీల్లో దోమల నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యాధికారి కార్యాలయ అధికారిణి సంధ్య, మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుడు రాజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై స్పందన ఏదీ?


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు ప్రజా సమస్యలపై స్పందించాలని కర్ణాటక రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. శనివారం జిల్లాధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళననుద్దేశించి అధ్యక్షుడు నిరుపాది మాట్లాడారు. వివిధ శాఖల్లో బయోమెట్రిక్ పద్ధతిని అమర్చినా విధినిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించడం తగదన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సత్వరం స్పందించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లాధికారి చంద్రశేఖర్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.

### దీపావళికి కేఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హుబ్లీ: దీపాల పండుగ దీపావళికి కేఎస్ఆర్టీసీ పలు మార్గాల్లో ఇతర రాష్ట్రాలను కలుపుకొని ప్రత్యేకంగా 500 బస్సుల సౌకర్యాన్ని కల్పించింది. ఆ మేరకు ఈ నెల 11 నుంచి 14 వరకు ఈ బస్సుల సౌకర్యం అందుబాటులో ఉంటుంది. 12న నరక చతుర్దశి, 13న అమావాస్య, లక్ష్మీపూజ, 14న బలి పాడ్యమిలను పురస్కరించుకొని ఈ బస్సులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఈ నెల 10న, 11న బెంగళూరు నుంచి మంగళూరు, గోవా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల మధ్య ఈ ప్రత్యేక బస్సులు రాకపోకలు సాగించనున్నాయి. అవసరమైన వారు ఈ ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకుని అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని సదరు అధికారులు తెలిపారు. అంతేగాక ఒకేసారి నాలుగు లేదా ఐదు టికెట్లను రిజర్వు చేసుకుంటే 5 శాతం రాయితీ కల్పిస్తామని, అలాగే రిటర్న్ టికెట్ కూడా బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు.

## మహిళలు ముందడుగు వేయాలి


మహిళలను సన్మానించిన దృశ్యం

హొసపేటె: మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అసిస్టెంట్ కమిషనర్ నొంగ్‌జాయ్ మహమ్మద్ అలీ అక్రమ్ షా పిలుపునిచ్చారు. ఆయన శనివారం జిల్లా స్టేడియంలోని ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. అట్టడుగు వర్గాల యువత ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పోటీ పరీక్షలకు అండగా ఉంటామన్నారు. అనంతరం సఖి ట్రస్ట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ ఏడాది 350 మంది పేద విద్యార్థులను ఆదుకుంటామన్నారు. అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ మేనేజర్ వైష్ణవి, బాలికల ఎస్‌పీపీ కళాశాల లెక్చరర్ పార్వతి, యూత్ యూనియన్ నాయకురాళ్లు రేవతి, అంబిక పాల్గొన్నారు. మిషన్ విజయ వనిత, విజయనగర జిల్లా దేవదాసీ హెల్ప్‌డెస్క్ బృందాన్ని సన్మానించారు.

### విద్య, ఆరోగ్యానికి పెద్ద పీట


బన్నిహట్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తుకారాం

బళ్లారి రూరల్: సండూరు తాలూకాలో ప్రతి గ్రామంలో విద్య, ఆరోగ్యం, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ వృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సండూరు ఎమ్మెల్యే తుకారాం తెలిపారు. శనివారం బన్నిహట్టిలో ఎమ్మెల్యే పల్లెబాట కార్యక్రమంలో మాట్లాడారు. తాలూకాలో ప్రతి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. బన్నిహట్టిలో మొరార్జీ దేశాయి రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి ఆర్వో ప్లాంట్, మోడ్రన్ వంటశాల, విద్యార్థులకు జిమ్, అత్యాధునిక క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకొంటానన్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వాటిని పరిష్కరించాలని టీపీ ఈఓ, తాలూకా అధికారులకు సూచించారు. టోల్‌గేట్ నుంచి బన్నిహట్టి వరకు రూ.42 కోట్లతో బైపాస్ రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. బన్నిహట్టి గ్రామం నుంచి రాంపురం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నాగలాపురలో రూ.1 కోటితో నిర్మించిన ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట అధికారులు షడాక్షరయ్య, సీఐ మహేష్‌గౌడ, కాంగ్రెస్ ప్రముఖుడు ఏకాంబరప్ప తదితరులున్నారు.

## అవినీతిని రూపుమాపుదాం


పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్పీ హరిబాబు, ఇతర అధికారులు

హొసపేటె: అవినీతి దేశాభివృద్ధికి ఆటంకం, అధికారులు దాని నిర్మూలనకు కట్టుబడి ఉండాలని విజయనగర జిల్లాధికారి దివాకర్ అన్నారు. ఆయన శనివారం తన కార్యాలయ హాలులో ఏర్పాటు చేసిన అవినీతి నిర్మూలనపై జాగృతి వారోత్సవానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా అవినీతి నిర్మూలనపై అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దిశలో లోకాయుక్త, పోలీసు శాఖలు అవినీతి నిర్మూలనకు నిజాయతీగా పని చేయాలన్నారు. అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ హరిబాబు అన్నారు. లోకాయుక్త ఎస్పీ ఎంఎస్ శశిధర్ మాట్లాడుతూ అందరూ నిజాయితీగా పని చేస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.

### కాలువ పనులను కొనసాగించండి


అధికారులతో మాట్లాడుతున్న రైతులు

కంప్లి: విజయనగర కాలువపై 0 కిమీ నుంచి 8.60 కిమీ వరకు మిగిలిన అభివృద్ధి పనులను కొనసాగించాలని రైతాంగం డిమాండ్ చేశారు. కంప్లి కోట ప్రాంతంలోని పంపాపతి దేవస్థాన ఆవరణలో పనుల కొనసాగింపుపై నీరావరి శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పనులు చేపట్టే గడువును పొడిగించాలని రైతులు ఒత్తిడి చేశారు.

### విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గవియప్ప

హొసపేటె: తాలూకాలోని బయలువద్దిగేరి గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే హెచ్ఆర్ గవియప్ప భూమిపూజను నెరవేర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రజలు, రైతులకు విద్యుత్ సరఫరా సమస్య అరికట్టేందుకు బయలువద్దిగేరిలో 110/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జెస్కాం అధికారులు, జీపీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాడితో రైతులకు అదనపు ఆదాయం


రైతులకు క్యాన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: నగర, గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువులతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బసవరాజ్ పాటిల్ పేర్కొన్నారు. ఆయన శనివారం నగరంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో ఇన్‌క్లుషన్ కంపెనీ, సంజీవిని కర్ణాటక మైరాడ పథకం కింద పాడి రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. రైతులకు మూడు లీటర్ల సామర్థ్యం కలిగిన లిక్విడ్ నైట్రోజన్ టెంపరేచర్ పరికరాలను, పాల క్యాన్లను పంపిణీ చేశారు. పాడితో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. సమావేశంలో దురుగప్ప, రవి, ఆంజనేయ, విజయ్, మైత్రి తదితరులు పాల్గొన్నారు.

### జొన్న చిగురు తిని 12 గొర్రెల మృతి

కంప్లి: పొలంలోని జొన్న పంట చిగురు తిని 12 గొర్రెలు మృతి చెందిన ఘటన శనివారం తోరణగల్లు సమీపంలోని తిమ్మలాపుర హెచ్ఎల్‌సీ కాలువ వద్ద జరిగింది. చిగురు తిన్న గొర్రెల్లో తిమ్మలాపుర గొర్రెలకాపర్లు ప్రకాష్, నింగప్ప, మల్లికి చెందిన తలా నాలుగు చొప్పున 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ సారి వర్షాలు లేక పశువులకు మేతకరువు కాగా మేపడానికి సమీపంలోని కొండ వద్దకు తోలుకెళ్లినట్లు బాధిత గొర్రెలకాపరి ప్రకాష్ తెలిపారు.

### రోజు విడిచి రోజు నీరందించండి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి

రాయచూరు రూరల్: నగరవాసులకు రోజు విడిచి రోజు నీరందించాలని మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో తుంగభద్ర, కృష్ణా నదుల్లో నీరున్నా నగరానికి నీరు అందించకుండా మూడు రోజులకు ఒకసారి నీరందిస్తామన్న ఆదేశాలను ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో తాను నగరసభ అధ్యక్షుడిగా పని చేసినప్పుడు రోజు నీటిని పంపింగ్ చేసి ప్రజలకు నీరందించేవారమన్నారు. అలాంటిది నేడు నగరసభ అధికారులు నగరానికి మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేపట్టడాన్ని ఖండించారు.

### ఫేస్‌బుక్‌లో అనుచిత పోస్ట్‌పై నిరసన


అధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

హొసపేటె: హంపీ సమీపంలోని కన్నడ విశ్వవిద్యాలయంపై ఫేస్‌బుక్‌లో అనుచిత పోస్ట్ పెట్టిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని పరిశోధన విద్యార్థులు శనివారం విశ్వవిద్యాలయం ఉపకులపతి ద్వారా జిల్లాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వర్సిటీపై అనుచిత పోస్ట్ పెట్టిన మురళీకృష్ణ మద్దికెరపై ప్రభుత్వం వెంటనే సుమోటో కేసు పెట్టి అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశోధక విద్యార్థులు డాక్టర్ సందీప్, విరుపాక్షి, బసవరాజ్, మణికంఠ, హనుమంతరాయ, గిరీష్‌కుమార్ గౌడ్, రాహుల్, లక్ష్మణ, ఆశా, జీబీ సావిత్రి, ఉమా, వివిధ విభాగాల పరిశోధకులు పాల్గొన్నారు.